RNI.No.TELTEL/2000/00272
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
News from the Unreached
AMS NEWS
www.ashishmediaservices.blogspot.com
Contant No. : 7075458621

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 25 | సంచిక :91 | హైదరాబాద్ | ఆదివారం, మే 05, 2024 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

# యువత ఎటు వైపు?

- ఎన్నికలలో ప్రధానంగా యువకులు నిర్ణయాత్మక శక్తిగా ఎదగడం విశేషం
- ఈ యువ ఓటర్ల చేతిలో కీలక నేతల భవిష్యత్
- గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై యువతలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది.
- రాష్ట్రంలో మొత్తం 3 కోట్ల 30 లక్షల ఓటర్లు ఉంటే.. వారిలో 8 లక్షల కొత్తగా నమోదయిన యువ ఓటర్లు
- 2022లో టీఎస్పీఎస్సీ గ్రూప్-1, ఇతర నియామక పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ కావడం, పరీక్షల రద్దు బీఆర్ఎస్ పై ఆగ్రహానికి మరింత ఆజ్యం పోశాయి.
- జాబ్ క్యాలెండర్, ఇతర నిరుద్యోగ సమస్యలపై ఫోకస్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయి
- కానీ బీఆర్ఎస్, బీజేపీలు పదేళ్ల కాలంలో నిరుద్యోగులను మోసం చేశాయనే భావనలో యువ ఓటర్లు.

పార్లమెంట్ ఎన్నికలలో ప్రచారం హోరెత్తుతోంది. మరో వారం రోజుల్లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది. గెలుపు ధీమాతో ఉన్న పార్టీలు ఓటర్లను ఆకర్షించే ప్రయత్నా లు ముమ్మరం చేస్తున్నారు. అయితే తెలంగాణ ఎన్నికలలో ప్రధానంగా యువకులు నిర్ణయాత్మక శక్తిగా ఎదగడం విశేషం. ఈ యువ ఓటర్ల చేతిలో కీలక నేతల భవిష్యత్ తేలనుంది.




**FormatC-1**

*(for candidate to publish in News papers, TV)*

Declaration about criminal cases

*(As per the judgment dated 25[1]h September, 2018,of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (PublicInterest Foundation & Ors. Vs. Union of India & Anr.)*

Name and address of candidate: **BUYYAKHARI RAVINDER, H. NO: 8-121/4 VENKATESWARA COLONY, KESHAMPET, FAROOQNAGAR Mdl, RANGAREDDY DIST, TELANGANA - 509408**

Nameof political party: **SOCIAL JUSTICE PARTY OF INDIA**
*(Independent candidates should write "Independent" here)*

Name of Election: **HOUSE OF PEOPLE - 2024**

*Name of Constituency: **11- MAHABUBNAGAR**

**BUYYAKHARI RAVINDER** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

| (A)Pending criminalcases | | | | |
|---|---|---|---|---|
| SI.No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s)of/1.ctsconcerned and brief description of offence(s) |
| 1 | RANGAREDDY | 8145/2022 1/2/2021 | pending | Ipc 376, 420, 493, 3(1)(w) (ii), 3 (2)(v) sc st POA 2015 |
| | | | | |
| | | | | |

| (B)Detailsaboutcasesofconvictionforcriminaloffences | | | |
|---|---|---|---|
| SI.no. | NameofCourt& date(s) of order(s) | Descriptionof.offence(s)& punishment imposed | **Maximum Punishment Imposed** |
| N A | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| | | | |
| | | | |

*In thecaseof election toCouncil ofStatesorelection to Legislative Councilby MLAs,mention the election concernedin place of name of constituency.

**FormatC-2**

*(For political party to publish inwebsite, news papers, TV)*

Declaration about criminal antecedents of candidates setup by the party

*(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)*

Name of Political Party: **SOCIAL JUSTICE PARTY OF INDIA**

*Name of Election: **HOUSE OF PEOPLE - 2024**

Name of State/UT: **TELANGANA**

| 1. | 2 | 3 | 4 | | 5. | | |
|---|---|---|---|---|---|---|---|
| SI. No. | Name of constituency | Nameof candidate | (A)Pending criminal cases | | (8) Details about cases of conviction for criminal offences | | |
| | | | Name Of Court, case No.& status Of the case(s) | Sections The Acts concerned Brief Description of offence(s) | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | **Maximum Punishment Imposed.** |
| 1 | **11-MAHABUBNAGAR** | **BUYYAKHARI RAVINDER** | RANGAREDDY 8145/2022 1/2/2021 | Ipc 376, 420, 493, 3(1)(w) (ii), 3 (2)(v) sc st POA 2015 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 2 | 14-BHONGIR | TARIGOPPULA MAHENDER | RANGAREDDY FIR 42/2024 | Family case | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

*In thecaseof election toCouncil of Statesorelection to Legislative Council by MLAs,mention the election concerned in place of name of constituency.



# కేంద్రంలో కాంగ్రెస్‌దే అధికారం

- ఈనెల తొమ్మిదో తేదీలోపు రైతుభరోసా డబ్బులు జమ చేస్తాం
- అలాగే, ఆగస్ట్ 15వ తేదీలోపు రుణమాఫీ కూడా చేస్తాం
- రైతు భరోసా ఏడు లక్షల 60 వేల మందికి ఇప్పటికే వేశాం
- మిగిలిన నాలుగు లక్షల మందికి వేస్తాం
- కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుంది.. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కాబోతున్నారు
- అందుకే ఖమ్మం జిల్లా రాజకీయాల్లో ఎక్కువ తలదూర్చను: రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్య
- ఖమ్మం జిల్లా పోరాటం, చైతన్యం, పట్టుదల కలిగినదని ప్రశంస
- ఉపముఖ్యమంత్రిపై ప్రశంసలు కురిపించిన సీఎం

**ఖమ్మం**

తెలంగాణలో ఎన్నికల వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతులకు శుభవార్త చెప్పారు. ఈనెల తొమ్మిదో తేదీలోపు రైతుభరోసా నిధులు జమ చేస్తామని రేవంత్ చెప్పారు. కాగా, ఖమ్మం జిల్లాలో ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ..'ఎన్నికల వేళ సీఎం రేవంత్ కీలక ప్రకటన చేశారు. రైతులకు శుభవార్త అందించారు. ఈనెల తొమ్మిదో తేదీలోపు రైతుభరోసా డబ్బులు జమ చేస్తామన్నారు. అలాగే, ఆగస్ట్ 15వ తేదీలోపు రుణమాఫీ కూడా చేస్తామని ప్రకటించారు. రైతు భరోసా ఏడు లక్షల 60 వేల మందికి ఇప్పటికే వేశాం. మిగిలిన నాలుగు లక్షల మందికి వేస్తాం' అని కామెంట్స్ చేశారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్..'ఖమ్మం జిల్లా దేశ రాజకీయాలకు దిక్సూచి. కేసీఆర్ నామా నాగేశ్వరరావును బకరాను చేస్తున్నారు. ఏ సంకీర్ణంలో చేరుతావు. ఆ ఇంటి మీది కాకి ఈ ఇంటి మీద వాలితే కాల్చేస్తారు. నామాకు సూచన చేస్తున్నాను. కేసీఆర్ మాటలు వినకు. గత డిసెంబర్ మూడో తేదీన ఫలితాలు సెమీ ఫైనల్స్. ఇప్పుడు జరిగే ఎన్నికల్లో ఫైనల్ తీర్పు రాబోతుంది. గుజరాత్ టీమ్‌ను ఇంటికి పంపించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుంది. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కాబోతున్నారు' అంటూ ఆసక్తికర కామెంట్స్ చేశారు. అయితే, రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో సీఎం

## రాష్ట్రం పరువు తీసేలా సీఎం రేవంత్ భాష

- కాంగ్రెస్, బీజేపీ అబద్ధపు హామీలతో ప్రజల గుండెలు మండుతున్నయ్: హరీశ్ రావు
- సీఆర్ పాలనలో ఉన్నప్పుడు ఒక్క మోటర్ కూడా కాలలేదు
- కాంగ్రెస్ వచ్చాక మోటర్లు కాలిపోతున్నాయి
- ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలపై కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతున్నది.




**హైదరాబాద్**

కాంగ్రెస్ చెప్పినట్టు రాష్ట్రంలో మార్పు మొదలైందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ వచ్చాక మళ్లీ తాగునీటి కొరత వచ్చిందని, ప్రజలకు నీళ్ల కష్టాలు మొదలయ్యాయని, విద్యుత్ సరఫరాలో మార్పు మొదలైందన్నారు. కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని, కాంగ్రెస్ 15 గంటల విద్యుత్ కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో ఉన్నప్పుడు ఒక్క మోటర్ కూడా కాలలేదన్నారు. కాంగ్రెస్ వచ్చాక మోటర్లు



## అంతరిక్షంలో సూర్యాస్తమయం

- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి తీసిన ఫొటోను విడుదల చేసిన నాసా
- అధికారిక ఇన్ స్టా అకౌంట్లో పోస్టు
- భూమి, ఆకాశం నల్లగా.. వాతావరణం మాత్రం మెరిసిపోతూ ఆకట్టుకుంటున్న చిత్రం

# సంపాదకీయం

## యుద్ధాలు విధ్వంసానికి ప్రతిరూపాలు

మధ్యప్రాచ్యంలో జరుగుతున్న సంఘటనలు మారణహోమానికి దారితీస్తున్నాయి. ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్య గాజా విషయంలో సాగుతున్న సుదీర్ఘ పోరాటం, సిరియా సంక్షోభం, అంతర్యుద్ధం, ఇజ్రాయెల్ ఇరాన్‌ల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం శాంతి కాముకులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది. మిడిల్ ఈస్ట్ దేశాల్లో ఇరాన్, ఇరాక్, ఇజ్రాయిల్, జోర్డాన్, సౌదీ అరేబియా, ఖతార్, కువైట్, లెబనాన్, సైప్రస్ తదితర దేశాలున్నాయి గాజా స్ట్రిప్, వెస్ట్‌బ్యాంక్‌లు ఇజ్రాయెల్ ఆక్రమిత పాలస్తీనా భూభాగాలు. వీటిపై యాసర్ అరాఫత్ వంటి యోధులు ఇజ్రాయెల్‌పై పోరాడి విఫలమైన సంగతి తెలిసిందే. అప్పట్లో భారత దేశం పాలస్తీనాకు వెన్నుదన్నుగా నిలిచింది. మారిన పరిస్థితుల నేపథ్యంలో భారత్ ప్రస్తుతం ఇజ్రాయెల్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నది. మధ్య ప్రాచ్యంలో సుమారు 371 మిలియన్ల జనాభా ఉంది. ఇందులో సుమారు 95% పైగా ముస్లిం జనాభా ఉంది. మధ్యప్రాచ్యంలో దాదాపు 90% ఇస్లాం మతాధిక్యత గల ప్రజలున్నారు. ఇన్ని దేశాల మధ్యలో గల ఇజ్రాయెల్ ఒక చిన్నదేశం. ఇది యూదుల దేశం. అయినా ఆయుధ సంపత్తిలోను, ఆర్థిక సంపత్తిలోను, సాంకేతికంగాను ఇజ్రాయెల్ అత్యంత శక్తివంతమైన దేశం. మధ్యప్రాచ్య దేశాలు చము రు సంపదలతో తులతూగుతున్నాయి. ముస్లిం దేశాలకు అమెరికాకు బద్ధవైరం కొనసాగుతున్న నేపథ్యంలో ముస్లిం వ్యతిరేక ఇజ్రాయెల్‌ను అడ్డం పెట్టుకుని లబ్ధి పొందాలనే అమెరికా ఆశ అక్కడ అప్పుడప్పుడూ ఉద్రిక్తతలకు దారితీస్తున్నది. అమెరికా అన్ని విషయాల్లోను ఇజ్రాయెల్‌కు అండగా నిలుస్తున్నది. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి తర్వాత జరిగిందిదే. ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య ప్రస్తుతం తీవ్రమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. పెద్దన్నలా వ్యవహరించవలసిన అమెరికా ఇరుదేశాల మధ్య రగులుతున్న సమస్యకు ఆజ్యం పోస్తున్నది. హమాస్ దాడికి ప్రతీకారంగా ఇప్పటికే గాజాలో జరిగిన మారణహోమంలో పలువురు పాలస్తీనీయులు మరణించిన విషయం విదితమే. ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులకు తెగబడిన నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నది. ఇరాన్ ఇజ్రాయెల్‌పై డ్రోన్లతో దాడి చేసిందని, అందుకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ ఇరాన్ పై క్షిపణి దాడులు జరిపిందని వార్తలు వెలువడుతున్నాయి. ఇప్పటికే రష్యా ఉక్రెయిన్‌ల మధ్య గత రెండు సంవత్సరాలకు పైగా కొనసాగుతున్న యుద్ధం అమెరికా దన్నుతో రావణకాష్ఠంలా కొనసాగుతూనే ఉంది. అయితే ఆ ఇరుదేశాలు అణ్వాయుధాలను ప్రయోగించకపోవడం ప్రపంచానికి కొంత ఉపశమనంగానే భావించాలి. అయితే రష్యాఉక్రెయిన్ల మధ్య యుద్ధం వలన ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు ఆర్థికంగా చితికిపోయాయి. పాక్ అన్నమో రామచంద్రా అని అలమటిస్తున్నది. టూరిజంపై ఆధారపడిన శ్రీలంక నాటి పాలకుల చర్యలతో అంతకు ముందే ఆర్థికంగా ఛిన్నాభిన్నమైపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఇజ్రాయెల్‌ఇరాన్‌ల మధ్య రగిలిన కార్చిచ్చు వల్ల ఎన్ని దేశాలు ఆర్థికంగా కుంగిపోతాయో ఇప్పుడే ఊహించలేము. అయితే ఈ దేశాల మధ్య సంధి కుదిరే మార్గాన్ని అన్వేషించడంలో ఐక్యరాజ్య సమితి విఫలం కావడం విడ్డూరం. భారత్ లాంటి విదేశాంగ విధానాన్ని అనుసరించడమే అన్ని దేశాలకు శరణ్యమని వర్తమాన ప్రపంచ చరిత్ర నిరూపిస్తున్నది. భారత్ కూడా ఇతర దేశాల వలన, పొరుగు దేశాల వలన సుదీర్ఘ కాలం నుండి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. అయితే మన దేశం అనుసరిస్తున్న విదేశాంగ విధానం మన సార్వభౌమత్వాన్ని కాపాడుతున్నదనే చెప్పాలి. భారత దేశానికి, ఇతర దేశాలకు విదేశాంగ విధానాల్లో చాలా వ్యత్యాసముంది. అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడి ఉండడం కూడా భారత్‌కు ప్రపంచంలో విశ్వసనీయత సంపాదించి పెట్టింది. అదే సందర్భంలో భారత దేశ శాంతి వచనాలు పరాయి పాలకులు అసమర్థతగా భావించారు. అయితే క్రమేపీ భారత్ కూడా ఈ వాస్తవాన్ని గ్రహించి దూకుడుగా ముందుకు సాగుతున్నది. చైనాపై దలైలామా పోరాటం చేయడం, విఫలం కావడం శరణార్థిగా దలైలామా భారత్‌కు రావడం చైనాకు నచ్చడం లేదు. టిబెట్‌తో పాటు అరుణాచల్‌ప్రదేశ్ కూడా తమదేనంటూ చైనా ఆరోపించడాన్ని భారత్ ఎప్పటికప్పుడు తిప్పికొడుతూనే ఉంది.

ఒకప్పుడు టిబెట్ స్వతంత్ర రాజ్యం. తర్వాత చైనా ఆధ్వర్యంలోని స్వయం ప్రతిపత్తిగల ప్రాంతంగా మారింది. అఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్ల మాదిరిగా చైనా కూడా బౌద్ధరామాలను ధ్వంసం చేసింది. భారత దేశానికి ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఇతర దేశాల వల్ల పీడించబడ్డ వారికి ఆశ్రయం కల్పించిన నేపథ్యం ఉంది. బంగ్లాదేశ్ విమోచనలో కీలక భూమిక పోషించడంలోను, టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాకు ఆశ్రయం కల్పించడంలోను, అప్పటి పాలస్తీనా నాయకుడు దివంగత యాసర్ అరాఫత్‌కు మద్దతు ఇవ్వడంలోను, ఎల్‌టిటిఇ దాడుల నుండి శ్రీలంకను కాపాడంలోను భారత దేశం పోషించిన పాత్ర శ్లాఘనీయం. మన దేశ ప్రయోజనాలను సైతం ప్రక్కనబెట్టి బలహీన దేశాల పట్ల భారత దేశం చూపించిన ఔదార్యం చరిత్రకు అందని త్యాగాల సమాహారం. భారత దేశం అణ్వస్త్ర దేశమైనప్పటికీ మొదటగా తాను ఏ దేశంపైనా అణ్వస్త్రాలను ప్రయోగించబోనని భారత్ స్వీయ నియంత్రణ విధించుకుంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ అడుగడుగునా భారత్ భద్రత కు ముప్పుగా మారిన పాకిస్తాన్‌తో ఎన్నో శాంతి ఒప్పందాలు కుదుర్చుకుంది. పాక్ పాలకులు అన్ని ఒప్పందాలను కాలరాస్తూ భారత్‌ను ఇబ్బందులకు గురి చేశారు. పంజాబ్, కశ్మీర్‌లలో పాక్ దురాగతాలను చరిత్ర మరవదు. కశ్మీర్ యువతను రెచ్చగొట్టి భారత్‌పై విద్వేషాలను రగిలించడం, జిహాద్ పేరుతో ఉగ్రవాదులను తయారు చేసి ప్రజల ధన, మాన, ప్రాణాలతో చెలగాటమాడిన పాక్‌కు భారత ప్రభుత్వం సరైన గుణపాఠాలే నేర్పింది. ఉగ్రవాదుల కారణంగా జమ్మూకశ్మీర్ ఇప్పటికీ అభివృద్ధికి దూరంగా నెట్టబడింది. ఈ పరిస్థితుల దృష్ట్యా క్లిష్టతరమైనా కశ్మీర్ ప్రజలను ఇతర భారత ప్రజలతో సమానంగా జనజీవన స్రవంతిలో కలపాలనే ఆకాంక్షతో, అభివృద్ధి పథంలోకి కశ్మీర్ యువతను మళ్ళించాలనే ధ్యేయంతో కేంద్ర ప్రభుత్వం పని చేస్తున్నది. మన భూభాగాలను మనం కాపాడుకోవడానికి, ఉగ్రవాద పీడిత ప్రాంతాల ప్రజలకు శాంతి సుస్థిరతలతో కూడిన అభివృద్ధిని అందించడానికి జమ్మూకశ్మీర్ విషయంలో కేంద్రం అనుసరించిన విధానం సరియైనదే.

ఏదిఏమైనప్పటికీ భారత్‌తో పాక్ శత్రుత్వం కొనసాగించడం, చైనాతో దాయాది దేశం గాఢమైన స్నేహం పాము పడగ నీడలో సేదతీరడం లాంటిది. భారత్ తో శత్రుత్వం పెట్టుకుని దశాబ్దాల తరబడి భారత్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తూ చైనాతో అంటకాగడం వలన పాక్‌కు ఒనగూడిన ప్రయోజనం శూన్యం. తన దేశ ప్రజల కనీస అవసరాలు కూడా తీర్చలేని దుస్థితిలో పాకిస్తాన్ ఆర్థిక సాయం కోసం ప్రపంచం ముందు సాగిలపడింది. భారత్ కు సరిహద్దునున్న పాక్, చైనాలు అణ్వస్త్ర సామర్థ్యం కలిగి ఉన్నాయి. పాక్ తాను నాశనమైనప్పటికీ భారత్‌ను నాశనం చేయడానికి చైనాతో చేతులు కలిపింది. పాక్, చైనాకు ఒక సామంత రాజ్యంగా మారింది. కాగల కార్యం గంధర్వులే తీర్చినట్టుగా ఇండియా,- పాక్ విభేదాలతో పిట్టపోరు పిట్టపోరు పిల్లి తీర్చినట్టుగా చైనా ఉచ్చులో పాక్ చిక్కుకుపోయింది. భారత దేశానికి పొరుగునున్న శ్రీలంకలోకి అడుగుపెట్టాలని కూడా చైనా ప్రయత్నించిన మాట వాస్తవం. గతంలో ఎల్‌టిటిఇని అదుపు చేయాలనే నెపంతో శ్రీలంకలోకి అడుగుపెట్టడానికి ప్రయత్నించిన చైనాకు అప్పటి రాజీవ్ గాంధీ ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. చైనాను నిలువరించి భారత దేశ ప్రాదేశిక సమగ్రతను కాపాడుకోవాలనే లక్ష్యంతోనే అప్పటి రాజీవ్ ప్రభుత్వం తన శాంతి సైన్యాన్ని శ్రీలంకకు పంపడం జరిగింది. భారత దేశం ఇరుగు పొరుగు దేశాలతో సత్సంబంధాలనే కోరుకుం టున్నది. అయినప్పటికీ పొరుగు దేశాలు ఈర్ష్యాద్వేషాలతో భారత్ సమగ్రతకు చేటుగా పరిణమించడం శోచనీయం. కొట్లాటల వలన, యుద్ధాల వలన ఎవరికీ ఒనగూడే ప్రయోజనం ఉండదు. ప్రజలే పరాజితులుగా మిగులుతారు. గతంలో జరిగిన రెండు ప్రపంచ యుద్ధాల పరిణామాలు ఈ విషయాన్నే నిరూపించాయి. ప్రాచీన కాలం లో యుద్ధాలన్నీ సంప్రదాయమైన ఆయుధాలతో జరిగేవి. ప్రస్తుతం అలాంటి పరిస్థితులులేవు. మరో ప్రపంచ యుద్ధం కనుక సంభవిస్తే అది మహాప్రళయానికే దారితీస్తుంది. ఇప్పటికే ప్రపంచంలో అనేక యుద్ధాలు జరిగాయి. రెండు మహా ప్రపంచ సంగ్రామాల పరిణామాలను ప్రపంచం చవిచూసింది.

# నవ్వటం ఒక ఆరోగ్య యోగం..!



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

నేటి ఆధునిక యాంత్రిక వేగవంతమైన జీవన విధానంలో సంతృప్తిగా నవ్వగలిగే సందర్భాలు చాలా అరుదుగా కనిపిస్తున్నాయి. మనస్ఫూర్తిగా నవ్వటంతో పలు శారీరక మానసిక అస్వస్థతలకు ఉపశమనం సిద్ధిస్తుందని నమ్మిన పలు జనసమూహాలు నవ్వుల క్లబ్‌లను నెలకొల్పి 'లాఫింగ్ యోగా' సాధన, 'లాఫ్టర్ థెరపీ' చేస్తున్నారు. మనస్ఫూర్తిగా నవ్వగలగడం ఓ మంచి అమూల్య వరం. మానవాళి సమగ్ర శ్రేయస్సుకు, క్షేమానికి నవ్వులు ఉచిత దివ్య ఔషధాలుగా పని చేస్తాయి. ప్రపంచవ్యాప్తంగా నవ్వుల ప్రాధాన్యతను గుర్తించిన సమాజం ప్రతి ఏటా మే మాసపు తొలి ఆదివారం, అనగా 05 మే 2024న 'ప్రపంచ నవ్వుల దినం' నిర్వహిస్తున్నారు.

నవ్వుల యోగా ఉద్యమం:

10 జనవరి 1998 రోజున ముంబాయి పట్టణంలో డా: మదన్ కటారియా చొరవతో 'నవ్వుల యోగా ఉద్యమం' ప్రారంభించారు. దైనందిన జీవితంలో నవ్వడానికి కారణాలను వెదకాలే కాని బాధలను వెతికి వెతికి మోయడం సరి కాదు. ప్రతికూల సమస్యల సాధన సమయంలో నవ్వులను ఆశ్రయించడం ఉత్తమంగా పాటించాలి. మానసిక ఒత్తిడిని మాయం చేయగల మహత్తర శక్తి నవ్వులకు ఉంటుంది. పట్టణాల్లోని పార్కుల్లో ప్రతి రోజు ఉదయం వ్యాయామ సమయంలో 'లాఫింగ్ క్లబ్'ల ద్వారా జోక్స్ చెప్పుకుంటూ మనసారా నవ్వుకోవడం జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఐదు ఖండాల్లో 6000లకు పైగా లాఫింగ్ క్లబ్బులు విస్తరించబడి ఉన్నాయి. నవ్వడం వల్ల అనేక అనారోగ్యాలు మాయమవుతాయనే ప్రచారంతో 'లాఫ్టర్ థెరపీ' కూడా బహుళ ప్రచారం పొందింది. 'వరల్డ్ లాఫ్టర్ డే' సందర్భంగా నవ్వుల ప్రాధాన్యతలను తెలిపే ప్రసంగాలు, జోక్స్ చెప్పి నవ్వించడం, శాంతి ర్యాలీలు, రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, పలు ఆసక్తికర హాస్య కార్యక్రమాలు నిర్వహిస్తారు.

నవ్వు ఓ దివ్య ఔషధం:

నవ్వు ఓ అద్భుత ఉచిత దివ్య ఔషధం. నవ్వుల సుగుణాలతో మానవ సంబంధాలు, ప్రపంచ శాంతి, సోదరభావం, స్నేహబంధాలు లాంటి ప్రయోజనాలు ఉన్నాయి. దినచర్యలో సదా నవ్వగలిగిన వారు చాలా అదృష్టవంతులుగా, ఆరోగ్యవంతులుగా అందరినీ దృష్టిని ఆకర్షిస్తారు. నవ్వడం, నవ్వులను పంచడమే జీవిత పరమార్థంగా బ్రతకడం అలవర్చుకోవాలి. నవ్వడంతో శారీరక వ్యాయామం జరిగి జీవ వ్యవస్థ సర్దుకుంటుంది. ఆశావహ దృక్పథం కలిగిన వ్యక్తులు ఎల్లవేళల నవ్వు ముఖంతో అందంగా ఉంటారు. నవ్వుల వల్ల వ్యాధి నిరోధకశక్తిని పెంచే టి-కణాలు ఉత్తేజితం అవుతాయి. నవ్వడం వల్ల రక్త ప్రసరణ సక్రమంగా జరిగి గుండె, ఊపిరితిత్తులకు ఆరోగ్యం సిద్ధిస్తుంది. నవ్వడం వల్ల కండరాలకు వ్యాయామం కలుగుతుంది. శరీరంలోని స్ట్రెస్ హార్మోన్స్ మోతాదు తగ్గుతుంది. అధిక రక్తపోటును తగ్గించడానికి నవ్వడమనే ఔషధాన్ని వాడాలి. నవ్వటం వల్ల ఎండార్ఫిన్ ఉత్తేజితం కావడంతో నొప్పులకు తాత్కాలిక ఉపశమనం కలుగుతుంది. ప్రతి రోజు 10 – 15 నిమిషాలు నవ్వటంతో దాదాపు 40 కాలరీలు ఖర్చు అవుతుంది. కోపం, ఉద్రేకం, ఆందోళన, ఒళ్లు నొప్పులు తగ్గుతూ జీవితకాలం పెరుగుతుంది. జ్ఞాపకశక్తి, సృజనశీలత, మానవ సంబంధాలు, ప్రాణవాయువు సరఫరాలను పటిష్ట పరిచే సహజ వ్యాయామంగా నవ్వులు ఉపయోగపడతాయి. కాన్సర్ థెరపీకి లాఫింగ్ సహకరిస్తుంది.

మానసిక ధృడత్వానికి చిరునామా:

మానసిక ధృఢత్వానికి నవ్వులతో స్నేహం చేయడం ఉత్తమం. మనం నవ్వితే మన చుట్టు ఉన్న సమాజం కూడా నవ్వుతుంది. నవ్వటంతో మన శారీరంలో వాంఛనీయ మార్పులు జరగడమే కాకుండా మన తోటి ప్రపంచంలో సానుకూల మార్పులు వస్తాయి. నవ్వుకు సమాధానం నవ్వే అని గుర్తుంచుకోవాలి. 'కరోనా పాండెమిక్'కు సరైన సమాధానం 'హాపీ-డెమిక్' అని నమ్మాం. నవ్వుల పుష్కల పంటలు లేని జీవితం కరువు కాటకాలతో సమానమని అర్థం చేసుకోవాలి. నవ్వుల సంపదలు లేని జీవితం నరక సమానం.

మనం నవ్వుతూ ఇతరుల ముఖాల్లో నవ్వుల పువ్వులు పూయించడానికి ప్రయత్నం చేయాలి. నవ్వటం నాలుగు విధాల చేటు కాదని, పలు విధాల మేలని గుర్తుంచుకుంటూ, సదా నవ్వుతూ, నవ్వులను పంచుదాం. నవ్వటం ఓ యోగం, నవ్వకపోవడం ఓ రోగం అని మరువరాదు. "బీ హాపీ మేక్ అదర్స్ హాపీ". వీలైనంత వరకు నవ్వుదాం, నవ్వులు పంచుదాం.

# ప్రసూతిలో మంత్ర సానుల పాత్ర అసమానం

ప్రసూతి సమయంలో గర్భిణీ స్త్రీలకు సహాయం చేయడం గురించి ఆచరణాత్మక జ్ఞానం ఉన్న మహిళలను మంత్రసానులు (%వీఱఅ-ఞఱఙవం%) అంటారు. ప్రాచీన కాలంలో ప్రపంచంలో ఆస్పత్రులు మరియు గర్భిణీ స్త్రీలకు తగిన ఆరోగ్య సదుపాయాలు లేనప్పుడు, తల్లులు ఇంట్లోనే శిశువులకు జన్మనివ్వడంలో మంత్రసానులు సహాయం చేసేవారు. మానవ మనుగడలో వారి సేవలకు తరతరాల చరిత్రే ఉంది.

తొలుత పోర్చుగీస్ దేశీయులు నర్సుల వ్యవస్థను ఇండియాకు తెచ్చారు. 'ఈస్ట్ ఇండియా కంపెనీ' ఆధ్వర్యంలో మొదటి నర్సింగ్ స్కూలును 1871లో చెన్నైలో స్థాపించారు. కాలక్రమంలో వైద్యవృత్తిలో నర్సులు అంతర్భాగమయ్యారు. నర్సింగ్ వృత్తి స్థాపకురాలుగా, నర్సింగ్ వ్యవస్థకే మూలపుటమ్మగా బ్రిటిష్ సంఘ సంస్కర్త ఫ్లోరెన్స్ నైటింగేల్‌ను పరిగణిస్తారు. మంత్రసానులను గుర్తించడానికి మరియు అభినందించడానికి ఒక రోజును గుర్తించాలనే ఆలోచన 1987 లో నెదర్లాండ్స్‌లో జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ మిడ్‌వైవ్స్ సమావేశం నుండి వచ్చింది. 1992 నుంచి ప్రతి సంవత్సరం మే 05 వ తేదీన అంతర్జాతీయ మంత్రసాని దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రస్తుతం ఈ వేడుకలో సుమారు 50 దేశాలు భాగంగా ఉన్నాయి. మంత్రసానుల పనిని గౌరవించటానికి రోజును ఆచరిస్తారు. శిశువులు సురక్షితంగా ప్రసవించడంలో సహాయపడే మంత్రసానుల సహకారంపై దృష్టి పెట్టడం, వారి స్థితిగతులపై అవగాహన పెంచడం మరియు మంత్రసానుల వృత్తిని గౌరవించడం అంతర్జాతీయ మంత్రసాని దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం. నైపుణ్యం కలిగిన మంత్రసానిలు శతాబ్దాలుగా మహిళలకు, శిశువులకు అందిస్తున్న సేవలు అమూల్యాలు. స్వాతంత్ర్యానికి పూర్వమే దేశంలో 'మంత్రసానుల' వ్యవస్థ ప్రాచుర్యంలో ఉండేది. ఆధునిక ఆరోగ్య సదుపాయాలు లేని ఆ రోజుల్లో తల్లీబిడ్డల యోగక్షేమాలను మంత్రసానులే చూసేవారు. నేటికీ ఆదివాసీ, గ్రామీణ సమూహాల్లో పురుడు పోయడం, బాలింతల ఆరోగ్య సంరక్షణలో మంత్రసానుల పాత్ర అమోఘం. మంత్రసాని గర్భిణీ తల్లులకు సరైన సంరక్షణ ఇస్తూ, ప్రసవ సమయంలో సహాయం చేస్తూ, ఒక్కోసారి తమ అనుభవాలతో పునర్జన్మ ప్రసాదిస్తున్న సంఘటనలు చర్విత చర్వణం అవుతున్నాయి. మంత్రసానిలు ఎంతో నైపుణ్యాలు కలిగిన వారు. గర్భం, శ్రమ, ప్రసవ సమయంలో,




అలాగే ప్రసవానంతర కాలంలో బాలింతలకు, నవజాత శిశువులకు ప్రధాన సంరక్షకులు. మంత్రసానులను గ్రామీణ ప్రాంతాలలో అపర దేవతా మూర్తులుగా భావించడం చూస్తున్నాం. ఆ వృత్తికి దక్కిన ఎనలేని గౌరవమది. ఇదంత సులువైన పని కాదు. వృత్తిపరమైన నైపుణ్యాలు అవసరం.

చెదరని చిరునవ్వుతో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొంటూ రకరకాల పరిస్థితులలో సేవలు అందజేయాలి. తోబుట్టువులు, రక్త సంబంధీకులు చేయలేని పనులను సైతం వీరు సహనంతో చేస్తూ వృత్తిధర్మాన్ని పాటిస్తున్నారు. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, "ప్రపంచవ్యాప్తంగా, అన్ని సెట్టింగులలో, సంరక్షణ నాణ్యతను అందించడానికి మంత్రసానులు చాలా అవసరం." ఒక మంత్రసాని శిక్షణ పొందిన ప్రొఫెషనల్, గర్భిణీ తల్లులకు సరైన సంరక్షణ ఇస్తుంది, ప్రసవ సమయంలో వారికి సహాయం చేస్తుంది. అంతర్జాతీయ మంత్రసాని దినోత్సవం సందర్భంగా, మంత్రసానిల పనిని గురించి ప్రముఖుల అభిప్రాయాల గురించి మననం చేసుకోవాలి. "అన్ని సంస్కృతులలో, మంత్రసాని స్థానం జీవితంలో ముఖ్యమైంది. తీవ్రమైన మానవ భావోద్వేగాలు, భయం, ఆశ, వాంఛ, విజయం మరియు నమ్మశక్యం కాని శారీరక శక్తి, కొత్త మానవుడు ఉద్భవించటానికి వీలు కల్పిస్తుంది. ఆమె వృత్తి ప్రత్యేకమైనది." – షీలా కిట్జింజర్. "మరొక వ్యక్తిలో ఆత్మ మేల్కొలుపుకు మంత్రసానిగా మారడం మానవ జీవితంలో గొప్ప హక్కు." – ప్లేటో "ఇది శిశువులను తయారు చేయడమే కాదు, మంత్రసానిలను పుట్టిన అద్భుతంగా చూసే తల్లుల తయారీ." – బార్బరా కాట్జ్ రోత్మన్. "మంత్రసాని ప్రసవ అద్భుతాన్ని సాధారణమైనదిగా భావిస్తుంది, ఇబ్బంది లేకపోతే దానిని ఒంటరిగా వదిలివేస్తుంది. – షీలా స్టబ్స్. "మంచి మిడ్‌వైఫరీ అనేది కళ, విజ్ఞానం మరియు స్వభావం కలయిక." – జెన్నిఫర్ వర్త్. ప్రాథమిక ఆరోగ్య సేవలను అందించడంలో నర్సులు, మంత్రసానిలు కీలక పాత్ర పోషిస్తున్నందున వారిని శక్తివంతం చేయాలి: చౌబే. మంత్రసానుల వ్యవస్థ ప్రాతిపదికగా, ఇటీవలి కాలంలో, ప్రభుత్వ పర శిక్షణలు ఇప్పించి, శిక్షణ పొందిన వారి సేవలను పూర్తి స్థాయిలో వినియోగిస్తున్నారు. శిక్షణ పొందిన ఏ ఎన్ ఎంలు వైద్య సేవలు అందుబాటులో లేని గ్రామాలలో ఎనలేని సేవలు అందిస్తున్నారు. వీరు తల్లులకు సురక్షితమైన, సానుకూల ప్రసవ అనుభవాన్ని, నాణ్యమైన సంరక్షణను అందిస్తున్నారు. ప్రసవాలకు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేలా అవగాహన కల్పిస్తూ, కుటుంబ నియంత్రణ, ముందస్తు ఆలోచన, శిశు మరణాల నివారణ, శిశు సంరక్షణ, గర్భిణుల సంక్షేమం, ఆరోగ్యం, పుట్టిన ప్రణాళికలను రూపొందించడంలో కూడా సహాయ పడుతున్నారు. ఇంతటి సేవలు అందించే ఏ ఎన్ ఎం, ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. అలాగే శిక్షణ పొంది, ప్రవేటు ఆసుపత్రులలో ఎనలేని సేవలు అందిస్తున్న వారి బాగోగులు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# అప్రమత్తతతోనే ఆపదల నివారణ

మానవుడు నాగరికత నేర్చుకునే క్రమంలో కనుగొన్న వాటిల్లో నిప్పు ఒకటి. మనిషి జీవిత ప్రయాణంలో అనేక విధాలుగా ఉపయోగపడుతున్న ఈ నిప్పు ఏమరుపాటుగా ఉంటే ప్రాణాలను సైతం తీస్తుంది. ఏటా లక్షలాది మంది ప్రాణాలను బలి తీసుకుంటోంది. ముఖ్యంగా పరిశ్రమల్లో జరుగుతున్న అగ్నిప్రమాదాలు అత్యంత ఆందోళనకర స్థాయికి చేరుకున్నాయి. పరిశ్రమలు మాత్రమే కాదు గృహ, వ్యాపార సముదాయాల్లో తరచూ జరుగుతున్న అగ్నిప్రమాదాలు మేలుకోవాల్సిన అవసరాన్ని చాటి చెబుతున్నాయి. ప్రజల కోసం అగ్నిమాపక సిబ్బంది చేసిన త్యాగాలను గుర్తించి, వారిని గౌరవించడం కోసం ప్రతి ఏడాది మే 4న 'అంతర్జాతీయ అగ్నిమాపక దినోత్సవం' జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన కలిగించే కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాధారణంగా వేసవిలోనే అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి. వాటిని నివారించడం మన చేతుల్లోనే ఉంది. విద్యుత్తు వినియోగంతో పాటు దీపాలు వెలిగించడంలోనూ జాగ్రత్తగా ఉండాలి. అలాగే వంట చేసే సమయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చూపకూడదు. ఒక్కోసారి ఒకరింట్లో జరిగిన ప్రమాదంతో చుట్టుపక్కల ఇళ్లు అగ్నికి ఆహుతవుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో అయితే గడ్డివాములు, పూరిళ్లు ఉన్నప్పుడు ఈ కాలంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. సిగరెట్టో, చుట్టో, బీడీనో తాగి, ఆ పీకలు నిర్లక్ష్యంగా విసిరేస్తుంటారు. ఇలాంటివి సైతం భారీ అగ్నిప్రమాదాలకు దారితీస్తాయి. ఇది ప్రపంచం, దేశం, రాష్ట్రం, జిల్లా, గ్రామం.. చివరకు మన నివాస ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు జరగడం చూస్తుంటాం. అందుకే అప్రమత్తంగా ఉంటేనే అగ్నిప్రమాదాల్ని అరికట్టవచ్చు. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాథమిక దశలోనే అగ్నిప్రమాదాలను నివారించవచ్చు. ఎండల ప్రభావం కారణంగా ఇళ్లు, గడ్డివాములు, అడవులు, దుకాణ సముదాయాలు, మిల్లుల్లో అగ్నిప్రమాదాలు జరుగుతుంటాయి. దీంతో ఆస్తినష్టమే కాక ప్రాణనష్టం జరిగే ప్రమాదముంది. ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి ప్రమాదాలు జరుగుతుండగా సర్వస్వం కోల్పోయిన కుటుంబాలు వీధిన పడతాయి. అయితే ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంచుకోవడమే కాక అగ్నిమాపక శాఖ కు సమాచారం ఇస్తే ప్రమాద తీవ్ర అవకాశముంటుంది. వారోత్సవాల్లో భాగంగా భారీ అగ్నిప్రమాదాల తీవ్రతను తగ్గించి ఆస్తులు, ప్రాణాలను కాపాడేందుకు మాక్ డ్రిల్‌లో అగ్నిమాపక శాఖ అప్రమత్తం చేస్తుంది. ఇదే సమయాన అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేస్తారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు అధైర్యపడకుండా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి. అందుకోసం పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు కృషి చేస్తున్నాయి. వీటి పరిధిలోని ఆయా విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖలకు చెందిన సిబ్బంది ఎనలేని కృషి చేస్తున్నారు. తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అసాధారణమైన ధైర్యసాహసాలను ప్రదర్శిస్తుంటారు. ఎంత ప్రమాదకరమైన స్థితిలో అయినా ఆపదలో ఉన్న వారిని రక్షించే ప్రయత్నం చేస్తారు. ప్రపంచ వ్యాప్తంగా అగ్నిమాపక సిబ్బంది చేస్తున్న సాహసాలకు, త్యాగాలకు నివాళులర్పించేందుకు 1944లో జాతీయ స్థాయిలోనూ, 1999లో ఆస్ట్రేలియాలోని విక్టోరియల్ లింటన్ వద్ద జరిగిన అగ్నిప్రమాదంలో ఐదుగురు సిబ్బంది మరణించారు. వారిని స్మరించుకుంటూ ప్రతి ఏటా మే 4వ తేదీన అంతర్జాతీయంగా అగ్నిమాపక దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. అగ్నిప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరిస్తూ ఏటా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిరంతరం మన చుట్టూ ఉండే పరిసరాలు, ప్రాంతాల్లో మానవ తప్పిదాలతోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతుంటాయి. అలాగే నీరు, వాయువు కాలుష్యంతోనూ, పరిశ్రమల్లో సరైన జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల, వివిధ కారణాలతో అగ్నిప్రమాదాలు సంభవిస్తుంటాయి. ఏ కారణాలతో జరిగినా అగ్నిప్రమాదాలు జరిగిన సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. ముఖ్యంగా అపార్ట్‌మెంట్లు, వ్యాపార కూడళ్ళు, ఫ్యాక్టరీల్లో అగ్నిప్రమాదాలు జరిగే సందర్భాల్లో ప్రాణనష్టం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయాల్లో అగ్నిమాపక శాఖకు వెంటనే తెలియజేయటం ద్వారా చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా కాపాడుకోవచ్చు. అయితే ప్రతి ఒక్కరూ ప్రమాదాలకు సంబంధించిన కనీస పరిజ్ఞానం అవసరం. ముఖ్యంగా వేసవి కాలంలో ప్రమాదా లకు అవకాశం ఎక్కువ ఉంటున్న కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి. ప్రజలు ఇళ్లల్లో ఉపయోగించే గ్యాస్ సిలిండర్‌ల నుంచి విద్యుత్ వినియోగం వరకు ప్రతీ విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలి. లేనిపక్షంలో అగ్నిప్రమాదం జరిగితే వడగాలులకు చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించి భారీ నష్టం జరిగే అవకాశముంది. ఊరేగింపులు, వివిధ కార్యక్రమాల సందర్భంగా కాల్చే టపాసులు గడ్డివాములు, ఇళ్లపై పడి అగ్నిప్రమాదాల వల్ల ప్రాణహాని జరుగుతుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారా అగ్ని ప్రమాదాలను సాధ్యమైనంత వరకు నివారించవచ్చును.

# స్వయంకృషితో ప్రధాన న్యాయమూర్తి అయిన లీలా సేథ్

అఖండ భారతావనిలో సహస్రాబ్దుల కాల గమనంలో మహిళల పాత్ర అనేక గొప్ప మార్పులకు గురవుతూ వచ్చింది. భర్తను ఎన్నుకొనే హక్కుని మహిళలు కలిగి ఉండేవారని ఋగ్వేద శ్లోకాలు తెలుపు తున్నాయి. పతంజలి, కాత్యాయనుడు వంటి వారి రచనల ప్రకారం, వేదకాలపు ఆరంభంలో మహిళలు చదువుకోనే వారని తెలుస్తోంది. క్రమానుగతంగా, మధ్యయుగ సమాజంలో మహిళల స్థాయి దిగజారింది. కొన్ని వర్గాలలో సతీ సహగమనం, బాల్య వివాహాలు, వితంతు పునర్వివాహాల నిషేధం వంటివి భారతదేశం. లోని కొన్ని వర్గాల సామాజిక జీవనంలో భాగమయ్యాయి. ఆధునిక భారతంలో రామ్ మోహన్ రాయ్, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్, జ్యోతిరావు పులే మొదలైన సంఘసంస్కర్తలు మహిళా అభ్యున్నతికి పోరాడారు. సతీసహగమనం, జౌహర్, దేవదాసివంటి ఆచారాలు సంఘ సంస్కర్తల కృషి వల్ల నిషేధించ బడ్డాయి. భికాజి కామా, డా. అనీ బిసెంట్, ప్రీతిలత వడ్డేదార్, విజయలక్ష్మి పండిట్, రాజకుమారి అమ్రిత్ కౌర్, అరుణ అసఫ్ ఆలీ, సుచేత కృపలానీ, కస్తుర్బా గాంధీ. ముత్తులక్ష్మీ రెడ్డి, దుర్గాబాయి దేశ్ముఖ్ మొదలైన మహిళలు భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యపాత్ర పోషించారు. స్వాతంత్ర్య పోరాటం నుండి అనేక సామాజిక సంస్కర్తలతో , సమాన హక్కులు మరియు మహిళా సాధికారతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది. ఇక ఆధునిక భారత దేశంలో, స్త్రీలు ముందడుగు వేసి ఉన్నత పదవులు నిర్వహించారు. స్వాతంత్ర్య సిద్ధి అనంతరం మహిళలు ముఖ్య పదవులను అలంకరించారు. దేశ ప్రథమ పౌరురాలుగా, ప్రధానిగా, గవర్నరుగా సీఎం లుగా, కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా, న్యాయ మూర్తులుగా, వివిధ పదవులలో మహిళలు రాణించే అవకాశం వచ్చింది. వస్తున్నది. అలాంటి ఉన్నత పదవులు అలంకరించిన వారిలో సమర్థతతో పైకి వచ్చిన మహిళ లీలా సేథ్.....

లీలా సేథ్ (20 అక్టోబరు 1930 %-% 5 మే 2017) ఢిల్లీ హైకోర్టు కు మొదటి మహిళా న్యాయమూర్తి. 1991 ఆగస్టు 5న రాష్ట్ర హైకోర్టుకు మొదటి ప్రధాన న్యాయమూర్తిగా భాద్యతలు చేపట్టారు. లీలా సేథ్ లక్నోలో 1930లో జన్మించారు. అస్సాం రైల్ లింక్ ప్రాజెక్టులో స్టెనోగ్రాఫర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. ఆమె వివాహం ప్రేమ్‌నాథ్ సేథ్తో జరిగిన క్రమంలో భర్తతో లండన్ వెళ్ళారు. 1958లో లండన్ బార్ పరీక్షల్లో టాప్‌గా నిలిచిన తొలి మహిళగా రికార్డు సృష్టించారు. ఆ పరీక్షకు కొన్ని రోజుల ముందే మగబిడ్డకు జన్మనిచ్చారు. దాంతో బిడ్డను ఎత్తుకుని ఉన్న లీలా సేథ్ ఫోటోను 'మదర్-ఇన్-లా' అనే క్యాప్షన్‌తో లండన్ పత్రిక ప్రచురించడం జరిగింది. అదే ఏడాది ఐఎఎస్ అధికారిగా ఎంపికయ్యారు. కాని ఆమెకు న్యాయవాది వృత్తిపట్ల అభిమానంతో ఆ వృత్తిని చేపట్టారు. 1959వ సంవత్సరంలో కొల్‌కతా హైకోర్టులో న్యాయవాదిగా, తర్వాత సుప్రీంకోర్టులో పేరు నమోదు చేసుకున్నారు. పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా తొలుత ప్రాక్టీస్ చేసి, పదేళ్లు ఉన్నారు. తర్వాత. కోల్ కతా లో కొంత కాలం ఉన్నాక ఢిల్లీ వెళ్లి అక్కడ ఐదేళ్లు ముఖ్యమైన పలు విభాగాల్లో పనిచేశారు. తరువాత ఢిల్లీ హైకోర్టుకు 1978లో తొలి మహిళా న్యాయమూర్తిగా నియమితులయ్యారు. హైకోర్టుల్లో తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా గుర్తింపు దక్కించు కున్నారు. ఆగస్టు 5, 1991న హిమాచల్ ప్రదేశ్ హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఏడాది తర్వాత పదవీ విరమణ చేశారు. తరువాత కూడా 'లా కమిషన్ ఆఫ్ ఇండియా'లో 2000 సంవత్సరం వరకూ పనిచేశారు. అప్పుడే హిందూ వారసత్వ చట్టంలో కొన్ని సవరణలు చేశారు. అందులో భాగంగా ఉమ్మడి కుటుంబ ఆస్తిలో కూతుళ్లకు కూడా సమానహక్కు ఉంటుందని తీసుకొచ్చిన సవరణలో ఆమె పాత్ర గణనీయ మైనది. డిసెంబర్ 2012లో జరిగిన నిర్భయ ఘటన తరువాత నాటి కేంద్ర యుపిఎ ప్రభుత్వం జస్టిస్ జె ఎస్ వర్మతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. అందులో లీలాసేథ్ కూడా సభ్యురాలు. కమిటీ ఏర్పడిన నెలరోజులకే అంటే జనవరి 23, 2013న ఈ కమిటీ తమ నివేదికను ప్రభుత్వానికి అందించింది.

అనారోగ్యంతో బాధపడుతూ లీలా సేథ్ 5, 2017 న తన 86వ యేట నోయిడాలోని తన నివాసంలో మరణించారు.

# సూపర్.. రఘురాం సార్

– కేంద్రం.. గాడిద గుడ్డు ఇచ్చిందంటూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ప్రదర్శన అదుర్స్



కొత్తగూడెం మే 04 (వుదయం ప్రతినిధి) కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అదివ్వలేదు.. ఇదివ్వలేదు అని ప్రచారం చేయడమే కాదు.. అసలు ఏమిచ్చిందో వ్యంగ్యంగా వివరించేందుకు కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి తనదైన శైలిలో ప్రదర్శన చేసి అందరినీ ఆకట్టుకున్నారు. శనివారం కొత్తగూడెంలోని ప్రకాశం మైదానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైన జనజాతర సభలో.. కేంద్ర సర్కారు రాష్ట్రానికి గాడిద గుడ్డు ఇచ్చింది అంటూ.. రాసి ఉన్న గాడిద చిత్రం, దాని గుడ్డు ఆకృతిని ప్రదర్శించారు. కొత్త పరిశ్రమలు, రైల్వే కోచ్ లు, విభజన హామీలు అటకెక్కాయి అని సీఎం చెబుతుండగా.. ఇదిగో ఈ ఖరం గుడ్డు మాత్రమే ప్రధాని మోదీ ఇచ్చారని.. మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ తో కలిసి గాడిద గుడ్డు రూపును సభకు హాజరైన వారికి చూపుతూ.. ఆలోచింపజేశారు. సూపర్..సార్ అంటూ కాంగ్రెస్ శ్రేణులు ఈలలు వేశారు.

# టీఎస్ సెట్ నోటిఫికేషన్ విడుదల

– మే 14 నుండి దరఖాస్తుల స్వీకరణ

– ఆగస్టు 28 నుండి 31 వరకు పరీక్షలు



ఓయూ/ హైదరాబాద్, మే 04 (వుదయం ప్రతినిధి) : తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ –2024 నోటిఫికేషన్ విడుదలైంది. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించే సెట్ పరీక్ష నోటిఫికేషన్ ను ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ఓయూ ఉపకులపతి ప్రొఫెసర్ దండెబోయిన రవిందర్ యాదవ్, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ గోపాల్ రెడ్డి, శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొపెసర్ మల్లేశ్, ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లేశం, ఓఎస్డీ ప్రొఫెసర్ రెడ్యానాయక్, సెట్ సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి విడుదల చేశారు. ఆగస్టు 28, 29, 30, 31వ తేదీల్లో సెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ నరేష్ రెడ్డి తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుంచి ఆన్లైన్ ద్వారా అప్లికేషన్లు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు జూలై 2వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవచ్చనీ, అపరాధ రుసుముతో జూలై 26వ తేదీ వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆగస్టు 20 తేదీ నుంచి వెబ్ సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకునే వెసులుబాటు ఉంటుందని అధికారులు తెలిపారు.

## కొనసాగుతున్న ఉచిత టైలరింగ్ శిక్షణా కార్యక్రమం... మహిళ విభాగం ఇన్చార్జి సువర్ణ



అచ్చంపేట 2024 మే04 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా... శ్రీ సత్యసాయి సేవా సమితి అచ్చంపేట వారి ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి 45 రోజులపాటు కొనసాగిస్తామని మహిళా విభాగం జిల్లా ఇన్చార్జి సువర్ణ తెలిపారు. మే 02వ తేదీ నుండి 60 మంది మహిళలు, యువతులకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత టైలరింగ్ శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. 45 రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడంతోపాటు సర్టిఫికెట్ ను అందిస్తామని తెలిపారు. నైపుణ్యత అభివృద్ధిలో కార్యక్రమంలో భాగంగా 18–35 మధ్యం వయసు ఉన్న మహిళ యువతులకు శ్రీ సత్య సాయి మందిరం మారుతి నగర్ లో శిక్షణ ఇస్తున్నామన్నారు

## అంత్యక్రియలలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ , రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్య

మంగపేట, ,మే 04(వుదయం ప్రతినిధి): శనివారంరోజు మంగపేట మండల బ్రాహ్మణపల్లి గ్రామం లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గ్రామ అధ్యక్షులు సున్నం ఆనంద్ తండ్రి నర్సయ్య ఇటీవల అనారోగ్యం తో బాధపడుతు నిన్న రాత్రి స్వర్గస్తులవ్వగా వారి అంత్యక్రియలలో పాల్గొని మృతిదేహానికి పూలమాల వేసి ఘన నివాళ్లు తెలిపి వారి కుటుంబన్ని పరామర్శించిన జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ , రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క [redacted]

# పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకున్న అదనపు కలెక్టర్

జగిత్యాల మే 04 (వుదయం ప్రతినిధి) ధర్మపురి కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును జగిత్యాల ఆధార సద్వినియోగం చేసుకున్నారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వయోవృద్ధులకు దివ్యాంగులకు ఎన్నికల సంఘం కల్పించిన హెూం ఓటింగ్ శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ దివాకర పరిశీలించారు ధర్మపురి మండలం అరేపల్లి గ్రామంలో కొనసాగుతున్న హెూమ్ ఓటింగ్ లో స్థానిక వృద్ధురాలు సద్వినియోగం చేసుకోగా అదన కలెక్టర్ సిబ్బందితో కలిసి పరిశీలించారు



# ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన.




ఖానాపురం ,మే 04(వుదయం ప్రతినిధి): ఓటు హక్కు పై ప్రజలకు కూలీలకు అవగాహన కల్పించినట్లు రాష్ట్ర కాట్కో కార్యదర్శి గిరగాని సుదర్శన్ గౌడ్, స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్ తెలిపారు. మండలంలోని రాగంపేట కొత్తూరు గ్రామాలలోని ప్రజలకు జాతీయ ఉపాధి పనులలో పూడిక తీసే చెరువుల వద్ద కూలీలకు వినియోగదారుల సంఘాలు స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలుపుతూ, సమాజంలోని చెడునైనా మంచి నైనా మార్చే శక్తి అహింస పద్ధతిలో బ్రహ్మాస్త్రం లాంటిది ప్రజల చేతిలో ఉన్న ఓటు అనే ఆయుధంతోనే సాధ్యమవుతుందని వారు తెలుపుతూ, ఏడున్నర దశాబ్దాల స్వాతంత్రం అనంతరం కూడా ఇంకా అభివృద్ధి చెందని దేశంగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రజల చేతిలో ఉన్న శక్తివంతమైన ఓటును విచక్షణతో ఆలోచించి నీతి నిజాయితీని నమ్ముకొని ఓటు వేసి దేశాభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. 100% ప్రజలు మంచి చేసే నాయకుడికి ఓటు వేసి దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగిని సారంగం, రాష్ట్ర క్యాట్కో మహిళ ఉపాధ్యక్షురాలు మైస వసంత, ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లు ఉపాధి హామీ కూలీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి రిహాన్షి దామిని ని ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య

యాదాద్రి భువనగిరి / మే వుదయం ప్రతినిధి : వీరవెల్లి స్టేజి వద్ద గల సన్ రైస్ ఏ టి ఆర్ కన్వెన్షన్ హాల్లో ముటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ బొల్లెపల్లి పుష్ప శ్రీనివాస్ మనవరాలు ( యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ – స్వాతి ల కూతురు ) రీహాన్షి దామిని పుట్టినరోజు వేడుకలలో పాల్గొని చిన్నారి రీహాన్షి దామిని ని ఆశీర్వదించిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య. ఈ కార్యక్రమంలో యాదగిరి గుట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కానుగు బాలరాజు, చందేపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగరాజు సాగర్, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ గౌడ్, సతిరెడ్డి, హరినాథ్ రెడ్డి, రమేష్, శ్రీధర్, మహేష్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మాదిగల, బీసీల ఆత్మగౌరవాన్ని పరీక్షిస్తున్న రేవంత్ సర్కార్

రాహుల్ చెబుతున్న సామాజిక న్యాయం రాష్ట్రంలో అమలవడం లేదు

రిజర్వేషన్ల రద్దుపై కాంగ్రెస్‌ది అసత్య ప్రచారం.. ఓ వర్గానికే పెద్దపీట..

బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేశ్



హైదరాబాద్, మే 4 : పార్లమెంట్ ఎన్నికల సీట్ల కేటాయింపులో మాదిగలతో పాటు బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేస్తూ సామాజిక న్యాయాన్ని విస్మరిస్తోందని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ మండిపడ్డారు. ఎస్సీలకు కేటాయించాల్సిన మూడు సీట్లలో మాదిగలకు ఎక్కడా అవకాశం ఇవ్వలేదని, అలాగే 55 శాతానికి పైగా ఉన్న బీసీలకు కేవలం మూడుసీట్లనే కాంగ్రెస్ కేటాయించడం బీసీల ఆత్మగౌరవాన్ని పరీక్షించడమేనన్నారు.. హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద ఎంఆర్పీఎస్ నిర్వహించిన ధర్నాలో దాసు సురేష్ పాల్గొని మందకృష్ణ మాదిగకు సంఘీభావం తెలిపారు. రిజర్వేషన్లను బీజేపీ ఎత్తేస్తుందని అసత్య ప్రచారాన్ని కాంగ్రెస్ చేస్తోందని, అసలు రిజర్వేషన్లును ఎత్తేసే ఉద్దేశ్యమే ఉంటే ప్రధాని నరేంద్ర మోదీ.... మహిళా రిజర్వేషన్లు, ఈబీసీ రిజర్వేషన్లు ఎందుకు తెస్తారని ప్రశ్నించారు. నిజానికి కాంగ్రెస్ అధిష్టానం చెబుతున్న సామాజిక న్యాయానికి, రాష్ట్రంలో అమలవుతున్న సామాజిక న్యాయానికి పొంతన లేకుండా ఉందని దాసు సురేష్ ఆవేదన వ్యక్తం చేసారు. 5 శాతం కూడా లేని రెడ్లకు 7 పార్లమెంటు సీట్లు కేటాయించడాన్ని తప్పుపట్టారు. అపుడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ, ఇపుడు పార్లమెంట్ ఎన్నికల్లోనూ బీసీలకు సామాజిక న్యాయం ఉల్లంఘన జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో బీసీలు లేరన్న చందంగా పక్క పార్టీ నుండి ఎంపీ అభ్యర్థులను అరువు తెచ్చుకుని సొంత పార్టీ నేతలకు కూడా అన్యాయం చేసిందని మండిపడ్డారు. ఆఖరుకు కార్పొరేషన్ ఛైర్మన్‌ల నియామకంలోనూ బీసీలకు అన్యాయమే జరిగిందన్నారు. కేసీఆర్ పై వ్యతిరేకతతో కాంగ్రెస్ ను గెలిపించిన మాదిగలు, బీసీలపై రేవంత్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. రేవంత్ ప్రభుత్వం తీరు ఇలాగే ఉంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు పరాభవం తప్పదని దాసు సురేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట్ల వెంకటేష్ నేత అనేక మంది సామాజిక కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వైద్యులని ఆకర్షిస్తున్న టీడీపీ సిద్ధాంతాలు.

– టీడీపీలో చేరిన గుండె వైద్య నిపుణులు జంగా శ్యామ్ ప్రసాద్ రెడ్డి.



తిరుపతి జిల్లా, చంద్రగిరి,మే 04(వుదయం ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ విధివిధానాలు, సిద్ధాంతాలు అన్ని వర్గాల వారిని ఆకర్షిస్తున్నాయి. కూటమి మేనిఫెస్టో మరింతగా ప్రజల ఉత్సాహాన్ని నింపుతుంది. ఈ క్రమంలో శనివారం చిన్నగొట్టిగల్లు పర్యటనలో ఉన్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని రామచంద్రాపురం మండలం, వేపకుప్పం పంచాయతీ చెందిన గుండె వైద్య నిపుణులు జంగా శ్యామ్ ప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి పులివర్తి నాని నమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో వైద్యుల పై జరిగిన దాడులు అరాచకాలు గత ఏ ప్రభుత్వంలో జరగలేదని, వైద్యులకు సకాలంలో జీతాలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, డాక్టర్ సుధాకర్ ని ఏ విధంగా చిత్రహింసలు పెట్టారో ప్రజలందరికీ తెలుసునని ఎలాంటి స్వార్థం, స్వలాభం లేకుండా అహర్నిశలు పార్టీ కోసం, ప్రజా శ్రేయస్సు కోసం పరితపిస్తున్న పులివర్తి నానిని గెలిపించి ఒక మంచి వ్యక్తికి చంద్రగిరి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి చంద్రగిరి అభివృద్ధికి బాటలు వేయాలని నియోజకవర్గ ఓటర్లను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రామచంద్రాపురం తెలుగుదేశం మాజీ మండల అధ్యక్షులు లీలా మోహన్, చట్టత్తూరు కాలేపల్లి సర్పంచ్ చిరంజీవి రెడ్డి, వేప కుప్పం టిడిపి నాయకులు బాలచంద్రారెడ్డి, అనుప్పల్లి పంచాయతీ టిడిపి నాయకులు ఎద్దుల చిట్టిబాబు రెడ్డి,పంతల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ముసుగులో కుట్ర.

– మన పల్లెకు మన పులివర్తి నాని కార్యక్రమం.

– విస్తృత ప్రచారంలో పులివర్తి నాని.



తిరుపతి జిల్లా,చంద్రగిరి, చిన్నగొట్టిగల్లు, మే 04(వుదయం ప్రతినిధి): మండల సమగ్రాభివృద్ధి నా లక్ష్యమని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. శనివారం పులివర్తి నాని ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. చిన్నగొట్టిగల్లు మండలం, దేవరకొండ, చిట్టేచర్ల, ధీన్ దార్ల పల్లి, ఎగువూరు, దిగువూరు, నెలిట్లవారిపల్లె, తిప్పిరెడ్డిగారి పల్లె, జంగావాండ్ల పల్లె, రంగన్నగారిగడ్డ, కోటబైలు, చిన్నగొట్టిగల్లు, చట్టేవారిపాళెం, భాకరాపేటలలో పర్యటించి సభలు, సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ అధినేత చంద్రబాబు అధికారంలోకి వస్తే తప్ప.. రాష్ట్రానికి ఐటీ పరిశ్రమలు వచ్చే పరిస్థితి లేదని అన్నారు. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేక యువత వలస వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. ఆగిపోయిన పోలవరం కట్టాలన్నా, అమరావతి రాజధాని కట్టాలన్నా, ఐటీ పరిశ్రమలు రావాలన్నా తెలుగుదేశం జనసేన బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం రావాలని చెప్పారు. అభివృద్ధిలో అత్యంత వెనుకబడిన చిన్నగొట్టిగల్లు మండల రూపురేఖలు మార్చడం నా ముందున్న లక్ష్యమని స్పష్టం చేశారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు సమస్యలు పరిష్కారిస్తానని హామి ఇచ్చారు. కోల్డ్ స్టోరేజ్, గార్మెంట్ ఫ్యాక్టరీ తీసుకువస్తానని భరోసా ఇచ్చారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ముసుగులో కుట్ర

..

ఆస్తి మాదే... రికార్డుల్లో మా పేరే ఉంది, మాకేం భయం... అనుకుంటే పొరపాటే. రాత్రికి రాత్రే రికార్డులు మారిపోవచ్చు. మీ పేరు స్థానంలో రాజకీయ నేత చెప్పిన పేరు వచ్చి చేరొచ్చు. వైకాపా ప్రభుత్వం కుట్ర పూరితంగా, దురుద్దేశంతో ఏపీ భూయాజమాన్య హక్కు చట్టాన్ని (టైటిలింగ్ యాక్ట్–2022) తీసుకొచ్చిందని పులివర్తి నాని ఆరోపించారు. దీనిద్వారా ప్రజల స్థిరాస్తులపై చట్టబద్ధ హక్కుల నిర్ణయం అధికారులకు ఉంటుందన్నారు. ఇక్కడ పైకి కనిపించేది అధికారులైనా.. వారి ముసుగులో పెత్తనం చెలాయించేది ప్రభుత్వ పెద్దలు, రాజకీయ నేతలే. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా లేకపోతే స్థిరాస్తులు మీవి కాకుండాపోవడం ఖాయం. బలహీనులు, అమాయకులు, సన్నచిన్నకారు రైతు వైకాపా వైసీపీ కుట్రకు బలయ్యే అవకాశం ఉంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ యాక్ట్ ను రద్దు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. మే 13 న జరుగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పాపన్నపేటలో భాజపా ప్రచారం

–గడపగడపకు భాజపా నినాదం





పాపన్నపేట ,మే 04(వుదయం ప్రతినిధి): మండల కేంద్రం పాపన్నపేటలో శనివారం భాజపా శ్రేణులు అట్టహాసంగా ఎంపీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.గడపగడపకు భాజపా అనే నినాదంతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బికొండ రాములు మాట్లాడారు.ఉచిత రేషన్ బియ్యం,సిసి రోడ్లు,వీధిలైట్లు,స్మశాన వాటికల నిర్మాణం తగు పథకాలకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు.దేశాన్ని ప్రగతిపథంలో ముందుకు నడిపిస్తున్న భారత ప్రధాని మోదీ ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు.మళ్లీ మోదీని భారత ప్రధానమంత్రిగా చేయాలని అన్నారు.కమలం గుర్తుకు ఓటు వేసి మెదక్ ఎంపీగా రఘునందన్ రావు ని గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు.ఇందులో భాగంగా మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ,నాయకులు,కార్యకర్తలు సుంకరి కిష్టయ్య,నారాయణ,బాగేష్,శ్రీరాం నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# అడ్మిషన్లు ప్రారంభం....




హైదరాబాద్,మే 04(వుదయం ప్రతినిధి): ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు కల్పించే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ( దోస్త్ డిగ్రీ ఆన్లైన్ సర్వీస్ తెలంగాణ) షెడ్యూల్ ను ఈనెల మూడవ తేదీన విడుదల చేసింది. ఇందులో భాగంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైనవి . డిగ్రీలో బీఏ , బీకాం, బీఎస్సీ ,బి బి ఏ, ఎంపీసీఎస్ తదితర కోర్సులు చేరాలనుకునే విద్యార్థిని విద్యార్థులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ద్వారా లేదా నేరుగా నల్లగొండ పట్టణంలోని నాణ్యతమైన విద్యా విధానానికి మారుపేరు తండ్రి లాంటి రక్షణ తల్లి లాంటి శిక్షణ కలిగిన ఏకైక కళాశాల సిద్ధార్థ డిగ్రీ పీజీ కళాశాల లో ప్రవేశం నేరుగా పొందవచ్చు అని కళాశాల ప్రిన్సిపల్ సనుగుల శ్రీనివాస్ , కళాశాలఅకాడమిక్ డైరెక్టర్ గుండెబోయిన జానయ్య యాదవ్ సంయుక్త ప్రకటనలో పేర్కొనడం జరిగింది.

# హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం



లింగాల ,మే 04(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కావస్తున్న ప్రజా సమస్యలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని టిఆర్ఎస్ పార్టీ నాయకులు డీజే మాదిగ శనివారం ప్రెస్ నోట్లో తెలిపారు. గతంలో ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతామని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం జరిగిందని అన్నారు. ఇప్పుడు మాత్రం అధికారంలోకి చీ పట్టిన తర్వాత బడుగు బలహీన వర్గాల సమస్యలను పట్టించుకోకుండా ,త్వరలో జరగబోయే లోక్సభ ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపించాలని కల్లబొల్లి మాటలను బహిరంగ సభల్లో చెప్పడం ఎంతవరకు సమంజసమని అన్నారు. పథకాలు అమలు చేయడం లేని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయకుండా తగిన గుణపాఠం చెప్పి టిఆర్ఎస్ అభ్యర్థులకు ప్రజలు ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు.

# రాజ్యాంగ రక్షణ కోసం కాంగ్రెస్ ను గెలిపించండి

## అధికార ప్రతినిధి బర్ల సహదేవ్



వర్ధన్నపేట మే 4 (వుదయం ప్రతినిధి): రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని ఓడించి భారత రాజ్యాంగంలో రిజర్వేషన్లను కాపాడుకుందాం అని వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి బర్ల సహదేవ్ అన్నారు. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలిపించాలని కోరుతూ మండలంలోని చెన్నారం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. ఎన్నికలలో వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలిపించి బిఆర్ఎస్ బిజెపిలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు బర్ల సతీష్ గ్రామ పార్టీ అధ్యక్షులు రాజు గ్రామ యూత్ అధ్యక్షుడు దొమ్మటీ రాజు, మాజీ సర్పంచ్ సింధం లక్ష్మీనారాయణ, పెండాల బిక్షపతి ,ఓదెలు, రాజాలు, సారంగపాణి, మల్లయ్య కలకోటి దేవేందర్, కట్ట బిక్షపతి, సుధాకర్ ,లింగాచారి ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

### పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలని చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను

రంగారెడ్డి జిల్లా ,మే 04(వుదయం ప్రతినిధి): పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా రాజేందర్ నగర్ ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను రిటర్నింగ్ అధికారి శశాంక శనివారం పరిశీలించారు. రెండవ రోజైన శనివారం చేవెళ్ళ పార్లమెంట్ నియోజక వర్గంలోని రాజేందర్ నగర్ అసెంబ్లీ సెగ్మెంట్ పోస్టల్ బ్యాలెట్ సేకరణ కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించి, పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఓటింగ్ సరళి వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ ప్రక్రియను రిటర్నింగ్ అధికారి పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతగా జరిగేలా చూడాలని, ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఓటరు హెల్ప్ లైన్ కౌంటర్ వద్దనే ఓటరు జాబితాలోని క్రమ సంఖ్య, పార్ట్ నెంబర్ ను చెక్ చేసుకోవాలని అన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని, అనవసర తప్పిదాలకు పాల్పడకూడదని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు మే 8వ తేదీ వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ పరిశీలనలో రిటర్నింగ్ అధికారి కలెక్టర్ వెంట రాజేందర్ నగర్ ఎఆర్ఓ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకర విధుల్లో అగ్నిమాపక దళం - లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి


జిల్లా అగ్నిమాపక సిబ్బందిని సన్మానిస్తున్న శాతవాహన లయన్స్ క్లబ్ సభ్యులు

హైదరాబాద్,మే 04(వుదయం ప్రతినిధి): అగ్ని ప్రమాదాల్లో ఆస్తి ప్రాణ నష్టాలను కాపాడడానికి మంటల్లో దూకి ప్రాణాంతక విధులను నిర్వహిస్తున్న అగ్ని మాపక దళం యోధులకు 04 మే 2024న అంతర్జాతీయ అగ్నిమాపక దళ దినం రోజున పౌర సమాజం కృతజ్ఞతలను తెలియజేయాలని విశ్రాంత ప్రిన్సిపల్ లయన్ డా కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు కరీంనగర్ ఉమ్మడి జిల్లా అగ్నిమాపక దళ కార్యాలయంలో శాతవాహన లయన్స్ క్లబ్, లీడ్ ఇండియా 2023 సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ అగ్నిమాపక దళాల దినోత్సవంలో మాట్లాడుతూ చిన్న చిన్న అగ్ని ప్రమాదాల నుంచి అతి పెద్ద కార్చిచ్చుల వరకు ఎగిసిపడుతున్న మంటలను ధైర్యంగా ఎదుర్కొంటూ మంటలను ఆర్పుటలో కొంత మంది ప్రాణాలు కూడా త్యాగం చేశారని, అలాంటి కుటుంబాలకు తమ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ జిల్లా ఫైర్ ఆఫీసర్ ప్రభాకర్ మాట్లాడుతూ విపత్తుల సమయంలో విధులు నిర్వహించే ఫైర్ సిబ్బంది తిరిగి కార్యాలయానికి వస్తారన్నా నమ్మకం కూడా ఉండదని తెలియజేశారు. ఫైర్ ఫైటర్స్ని సన్మానం చేసిన శాతావాహన లయన్స్ క్లబ్, లీడ్ ఇండియా క్లబ్బుల సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ ఇనుగుర్తి రమేష్, లయన్ వడకాపురం జగదీశ్వరాచారి, లయన్ మిట్టపల్లి మహేందర్, లయన్ కోట సత్యం, లయన్ డా అల్లాల లక్ష్మారెడ్డి, లయన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొని ఫైర్ విభాగపు సిబ్బంది అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ప్రభాకర్తో సహా వారి సిబ్బందిని ఘనంగా సన్మానించారు.

# కాంగ్రెస్ గెలిస్తే త్రిబుల్ ఆర్ టాక్స్

- బీజేపీ గెలిస్తే ఖమ్మం అభివృద్ధి: తాండ్ర వినోద్ రావు
- ఖమ్మం టూ టౌన్ లో రోడ్ షోకు విశేష స్పందన
- ఉత్సాహంగా పాల్గొన్న సీనియర్ నేత దేవకి వాసుదేవ రావు



ఖమ్మం మే 04( వుదయం ప్రతినిధి):కాంగ్రెస్ ఖమ్మం లో గెలిస్తే త్రిబుల్ ఆర్ టాక్స్ ఉంటుందని, బీజేపి గెలిస్తే ఖమ్మం నమగ్ర అభివృద్ధి జరుగుతుందని పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. ఆయన శుక్రవారం ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్ సెంటర్ లో సందడి సందడిగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ రోడ్ షో నిర్వహించారు. డబ్బు వాయిద్యాల, కోలాటాలు మధ్య వినోద్ రావుకు పార్టీ శ్రేణులు, పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ మండు టెండను లెక్క చేయకుండా రోడ్ షో కి వచ్చినందుకు పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఏసీ గదుల్లో కూర్చుంటే సమస్యలు ఎలా తెలుస్తాయని అన్నారు. జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో మోడీ నిధులతోనే సెంట్రల్ లైటింగ్, పార్కులు, రోడ్లు అభివృద్ధి జరిగిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అబద్ధాలు చెప్పి తప్పుడు వాగ్దానాలతో అధికారులకు అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మంత్రి పొంగులేటి తమ్ముడు టికెట్ కోసం ట్రై చేసి ఫలించక చివరకు వియ్యంకుడికి ఇప్పించుకున్నారని విమర్శించారు. ఆయన మహబూబాబాద్ కు చెందినవారని మన సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. తాను లోకల్ అనే, ఇదే పార్లమెంట్ పరిధిలో అశ్వరావుపేట నియోజకవర్గంలో ఓటు ఉందని తెలిపారు. గత పది ఏళ్ల ఎంపీ పనితీరులో విద్య, వైద్యం, ఉపాధి లేదని మండిపడ్డారు. తెలంగాణలోని పెద్ద నగరం అంటున్నారు ఖమ్మం అభివృద్ధి ఏది అన్నారు. ఖమ్మంలో సరైన ఉపాధి అవకాశాలు లేక హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు వెళ్లి బతకాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఖమ్మం అభివృద్ధి చెందితే ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏముందన్నారు. ఎన్ ఆర్ ఐ లను ఎందుకు ప్రోత్సహించడం లేదన్నారు. ఎన్నికల రోజు బ్యాలెట్ లో నాలుగో నెంబర్ కేటాయించారని ఓటర్లు ఈ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కేంద్రంలో 400 సీట్లతో మోడీ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. పార్టీ రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్లో అవినీతి జరిగిందని ఆరోపించిన నేతలు అక్కడ ఉండి మళ్ళీ కాంగ్రెస్ లో చేరి అధికార దర్పం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ప్రస్తుత ఎంపీ అభ్యర్థి నామాలు పెడతారని విమర్శించారని మళ్ళీ ఆయనకే టికెట్ ఇచ్చి ఎంపీ చేశారని ఆరోపించారు. ఈ ఐదేళ్లు ఎంపీగా తానేమీ సాధించారో చెప్పాలని నామా ను ప్రశ్నించారు. కాంగ్రెస్ లో భార్య, తమ్ముడు, కుమారుడు పోయి వియ్యంకుడు కు కు సీటు ఇప్పించుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ గెలిస్తే వారి వ్యాపారాలు, కుటుంబ సభ్యుల్ని ప్రోత్సహించుకుంటారని ఆరోపించార రు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, టౌన్ ప్రెసిడెంట్ టి భద్రం, జిల్లా సెక్రటరీ వేల్పుల సుధాకర్, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి మాచర్ల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీలు కాంగ్రెస్ పార్టీ కడియం కావ్యకు మద్దతు



పర్వతగిరి మే 4 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పర్వతగిరి మండలానికి సంబంధించిన ఎస్సీ ఎస్టీ వర్గాల నాయకులు విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడారు పర్వతగిరి మండలంలోని పలు గ్రామాలలో ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు 90 శాతం ప్రజలు కాంగ్రెస్ పార్టీకే మద్దతు ప్రకటిస్తున్నారని స్పష్టం చేశారు. పర్వతగిరి మండలానికి సంబంధించిన కడియం కావ్య కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున ప్రజలు కావ్యను ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు . తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే తెలంగాణ అంబేద్కర్ సంఘం పూర్తి మద్దతు ప్రకటించిందని స్పష్టం చేశారు. దళిత కాంగ్రెస్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్ మాట్లాడుతూ మతతత్వ పార్టీ అయినా బిజెపి పార్టీ రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రకటించిన ఆ పార్టీకి ప్రజలు ఓట్లు వేయొద్దని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో ఎస్టీ సెల్ మండల కన్వీనర్ భారత్ భాస్కర్ నాయకులు కందికట్ల స్కైలాబ్ బాబు బొట్ల కనకరాజు మాజీ సర్పంచ్ వెంకట్రాం మంద రవీందర్ మునిగ కుమార్ స్వామి కాసర్ల రాములు జిల్లా కుమార్ స్వామి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపే లక్ష్యంగా గడపగడపకు ప్రచారం.!



పరకాల, మే 04(వుదయం ప్రతినిధి) : వరంగల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపే లక్ష్యంగా ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారము రోజున పరకాల శాసనసభ సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలమేరకు స్థానిక పరకాల మున్సిపాలిటీ లోని 47వ బూత్ సభ్యులు పసుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పాంచ్ న్యాయ సూత్రాలు ఓటర్లకు అవగాహన చేస్తూ ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా 47బూతు ఇంచార్జి పావశెట్టి సునీల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజలలో జోష్ పెరిగిందని, టిఆర్ఎస్ ప్రభుత్వం యొక్క అవినీతిని ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని తెలిపారు. అదేవిధంగా ఉత్సాహంలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించు కొవాలని హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఐదు (పాంచ్)హామీల గురించి వివరించారు. రెండు లక్షల రైతు రుణమాఫీ, ప్రతి కుటుంబంలో మహిళకు నెలకు రూ. 8,333, ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం రూ. 400, ఐదు లక్షలతో పేదలకు గృహ నిర్మాణం, వద్దులకు పెన్షన్ రూ. 4వేలు, వికలాంగులకు రూ. 6వేలు రాష్ట్రానికి ప్రత్యేక హౌదా, రైతులకు గిట్టుబాటు ధర, ఉచిత విద్య తదితర పథకాలను వివరించారు. మే 13న నిర్వహించబోయే ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తున్న పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను గెలుపే ధ్యేయంగా పని చేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి మతతత్వ పార్టీతో దేశ ప్రజలను మభ్యపెట్టి మళ్లీ ఓట్లు అడగడానికి వస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని దేశంలో ఉన్న ప్రతి ఒక్క పౌరులు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందు రవీందర్, గోవింద సురేష్ఒంటేరు కుమార్, ఒంటేరు చరణ్ రాజ్, ఒంటేరు రమేష్, మచ్చ సందీప్, గోపి, సమంత్, గంగరాజు, ఒంటరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా తెలుగుదేశం మద్దతు కోరిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా



ఖమ్మం మే 04 (వుదయం ప్రతినిధి)ఖమ్మం నగరంలోని ఈరోజు ఖమ్మం బీ ఆర్ ఎస్ పార్టి పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సందర్శించి టిడిపి నాయకులను కలిశారు . బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా తనకు మద్దతు తెలిపాలని కోరారు. ఖమ్మం జిల్లా టిడిపి శ్రేణులు తనకు సంపూర్ణ మద్దతు ప్రకటించి ఓటు వేసి రైతు బిడ్డనైన తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని అందుకు టిడిపి మద్దతు కావాలని ఆ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, జిల్లా నాయకులు మండల నాయకులుబి. ఆర్. ఎస్ పార్టీ నగర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# రాజ్యాంగ రక్షణ దీక్షలో పాల్గొని ప్రారంభించిన దండు రమేష్



జయశంకర్ భూపాలపల్లి మే 4(వుదయం ప్రతినిధి): రాజ్యాంగ రక్షణ దీక్షలో జయశంకర్ భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని దీక్షను ప్రారంభించారు శనివారం హైదరాబాద్ గాంధీభవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ దళిత విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన రాజ్యాంగ రక్షణ దీక్ష లో పాల్గొని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం రాష్ట్ర చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ కు భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం జిల్లా చైర్మన్ దండు రమేష్ పూలమాలలు వేసి దీక్ష ప్రారంభించారు.

# గుజ్జులను పరామర్శించిన వెలిచాల



కరీంనగర్, మే 04 (వుదయం ప్రతినిధి): పెద్దపల్లి మాజీ శాసనసభ్యుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి సోదరుడు రాజనరేందర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కమ్మర్ ఖాన్ పేట్ లోని ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మరణానికి గల కారణాల గురించి రామకృష్ణారెడ్డి అడిగి తెలుసుకున్నారు రాజనరేందర్ రెడ్డి మృతికి ఆయన సంతాపం వ్యక్తం చేశారు. వెలిచాల రాజేందర్ రావు వెంట కాంగ్రెస్ పార్టీనాయకుడు ఆకారపు భాస్కర్ రెడ్డి కూడా ఉన్నారు.

# ఉపాధి హామీ కూలీల దగ్గర కాంగ్రెస్ నాయకుల ముమ్మర ప్రచారం.



మంగపేట ,మే 04(వుదయం ప్రతినిధి): మంగపేట మండలం బోరు నరసాపురం, జబ్బోనీగూడెం గ్రామములో కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్ ఆధ్వర్యంలో శనివారం ఉపాధి హామీ కూలీల దగ్గర ప్రచారం నిర్వహించారు. కోడెల నరేష్ మాట్లాడుతూ. మహబూబాబాద్ (మానుకోట) పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలిపించి రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రిని చేయాలని కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే ప్రతీ మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఉపాధి హామీ కూలీలకు నాలుగు వందల రూపాయలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బండపల్లి యాకయ్య, నరసయ్య, మూగల ముసలయ్య, పెద్దబాబు, నూతనగంటి రాజు, మర్రి భాస్కర్, కొప్పాక శేషు, రమేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినం సందర్భంగా చలివేంద్రాన్ని ఏర్పాటు

## మాజీ సర్పంచ్ మోక్తాల శేఖర్



వెల్దండ మే 4 (వుద యం ప్రతినిధి) మండుటెండల్లో ప్రజల దాహార్తి తీర్చేందుకు మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలో శనివారం కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మొక్తాల శేఖర్ జన్మదిన సందర్భం గా గ్రామస్తులు,శేఖర్ అభిమానులు ఏర్పా టుచేసిన చలివేంద్రాన్ని మాజీ సర్పంచ్ శేఖర్ ప్రారంభించారు.

మండుటెండల్లో ప్రజలకు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసి త్రాగునీరు అందించడం అందించడం అభినందనీయమని శేఖర్ అన్నారు.

అంతకుముందు మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు శేఖర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు శేఖర్ కు సాల్వాల్ కప్పి కేక్ కట్ చేయించి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కు గ్రామ స్తులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో జంగిలి నిరంజన్, నరసింహ ముదిరాజ్, జంగి లి యాదగిరి, తిరుమల్ రావు, ప్రభాకర్, రాజు నాయక్, దేవేందర్, శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్ నరసింహ అల్లాజీ లక్ష్మయ్య గోరటి రాములు వెంకటయ్య గౌడ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభను విజయవంతం చేయండి



ముథోల్:04మే(వుదయం ప్రతినిధి)నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ముథోల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రావుల గంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల నేప థ్యంలో చేపట్టే భారీ బహిరంగ సభకు రాహుల్ గాంధీ హాజరుకానున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 10: 30 గంటలకు ఎల్లపెల్లి రోడ్ లో ఈ సభను నిర్వహించనున్నట్లు పేర్కన్నారు .ఈ బహిరంగ సభకు మండల కేంద్రమైన ముథోల్ తో పాటు మండ లంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ పదాధికారులు,నాయకులు, కార్యక ర్తలు అధిక సంఖ్యలో హాజరై బహి రంగ సభను విజయవంతం చేయా లని ఆయన కోరారు

# పార్టీకి ద్రోహం చేసిన కౌన్సిలర్లకు సంబంధం లేదు...

జగిత్యాల మే 04 (వుదయం ప్రతినిధి) పార్టీకి ద్రోహం చేసిన కౌన్సిలర్లకు తమ పార్టీతో సంబంధం లేదని జగిత్యాల భారత రాష్ట్ర సమితి పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు కార్యవర్గ సభ్యులు శనివారం సాయంత్రం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీ జారీ చేసిన విప్పును ధిక్కరించి తప్పుడు ఓటు వేసినందున పలువురు కౌన్సిలర్ల పై అనార్హత వేటు వేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి చేయడం జరిగిందని వారు తెలిపారు పార్టీకి ద్రోహం చేసిన కౌన్సిలర్లకు బిఆర్ఎస్ పార్టీతో ఎటువంటి సంబంధం లేదని జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు కార్యవర్గ సభ్యులు శనివారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు

# పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను అప్రమత్తంగా నిర్వహించాలి::

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి. సంక్షేమ భవన్ లో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పరిశీలన.



ములుగు,మే 4,టవు దయం. ప్రతినిధి ఊపోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉ ద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునే ప్రక్రియను అప్రమత్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి సూచించారు.

శనివారం ములుగు జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవన్ లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐ టి డి ఏ పి.ఓ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి. శ్రీజ లతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునే తీరును పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనల మేరకు బ్యాలెట్ పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని ఆన్నారు. పీఓలు, ఏపీవోలు, ఓపివోలు, మైక్రో అబ్జర్వర్లు, అత్యవసర విధులు నిర్వర్తించే ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది జిల్లాలో ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న మొత్తం 2364 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకు నేందుకు ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునేలా అప్రమత్తం చేసేందుకు ఎలక్షన్ కమిషన్ నుండి రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు ఎస్ఎంఎస్ రావడం జరుగుతుందని తెలియజేశారు. 7 టేబుల్స్ ద్వారా 16 పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన సిబ్బంది విధి గా ఓటు హక్కును వినియోగించు కోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్లో అన్ని వసతులు కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి డి ఓ రామకృష్ణ, కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ రాజ్ ప్రకాష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు హెూం ఓటింగ్ ద్వారా 30 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగం :: జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

ములుగు,మే 4, టవు దయం ప్రతినిధిఊమొదటిరోజు ఫెసిలిటేషన్ కేంద్రం నేడు 199 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగం.శనివారం ములుగు జిల్లాలో రెండవ రోజు హెూమ్ ఓటింగ్ ద్వారా 30 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారని , మొదటి రోజు సంక్షేమ భవన్ లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా 199 మంది ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నారని ములుగు జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి తెలిపారు.ఈ రెండు రోజులపాటు జరిగిన హెూమ్ ఓటింగ్ ప్రక్రియలో ఓటు హక్కు వినియోగించుకొని ఓటర్లు ఈ నెల 6వ తేదీన హెూమ్ ఓటింగ్ ను ఉ పయోగించుకోవాలని తెలిపారు.అనంతరం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన



అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయం కు వచ్చిన పోస్టల్ బ్యాలెట్ లను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి చిన్న పొరపాట్లు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సిబ్బందికి తగు సూచనలు చేశారు.

# స్వీప్ ఆధ్వర్యంలో ఓటరుల చైతన్యంపై అవగాహన ర్యాలీ

## పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలి – జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



హనుమకొండ, మే 04(వుదయం ప్రతినిధి) : ఉత్తమఓటర్లు మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.

స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్యంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా హనుమకొండ కలెక్టరేట్ నుండి అదాలత్ కూడలి వరకు ర్యాలీని నిర్వహించారు.

ఈ ఓటరు అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పోలింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలో విభిన్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య పండగ అయిన ఎన్నికలలో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ నాగ పద్మజ, మెప్మా పీడీ భద్రు నాయక్, హరిప్రసాద్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# " ప్రకృతిని కాపాడుకోవడం ఎలా " ట్రస్మా పోటీ పోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్ మే 4 ()బీ జూన్ 5 ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల స్థాయి విద్యార్థులకు “భూమిని– ప్రకృతిని కాపాడుకోవడం ఎలా? '' అన్న అంశంపై పెయింటింగ్, ఎస్సేరైటింగ్ విభాగాల్లో గ్లోబల్ ఆన్లైన్ కాంటెస్ట్ జరుగుతోంది. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ సంస్థ తెలంగాణ

గుర్తింపు స్కూల్స్ సంఘం (ట్రస్మా ) సహకారంతో జరుగుతున్న ఈ పోటీ పోస్టర్ ట్రస్మా అధ్యక్షులు సాదుల మధుసూదన్, ట్రస్మా అడ్వైజర్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎన్విరాన్మెంట్. ..కౌన్సిల్ అధ్యక్షులు రంగయ్య తదితరులు బాగ్ లింగంపల్లి లోని కౌన్సిల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాదుల మధుసూదన్ మాట్లాడుతూ....ప్రకృతి వనరులు నిరంతరం దోపిడీకి గురవడం, మానవ ఉదాసీనత కారణంగా




కాలుష్యాలు పోగుపడుతూ పర్యావరణం మనుగడ కోల్పోతోందన్నారు. దీంతో భావితరాల పరిస్థితి ఇబ్బందిగా మారనుందన్నారు. ఈనేపథ్యంలో కౌన్సిల్ నిర్వహిస్తున్న పోటీ వల్ల సమాజంలో ప్రకృతి పట్ల అవగాహన పెరుగుతుందన్నారు. రంగయ్య మాట్లాడుతూ విద్యార్థులు 25వ తేదీ లోపు తమ పూర్తి చేసిన పోటీ ప్రతులు పంపాలి. విజేతలను రెండు విభాగాలుగా విభజించి క్యాష్ ప్రైజ్ తోపాటు గ్రీన్ అవార్డు –2 ప్రదానం జరుగుతుంది . పోటీలో పాల్గొనే ప్రతి విద్యార్థికి పార్టీసిపేషన్ సర్టిఫికెట్ పంపడం జరుగుతుంది.

పోటీకి విద్యార్థుల కుటుంబ సభ్యుల సహకారం తీసుకోవచ్చు. పోటీలో పాల్గొనేవారు 100/- 81790 19623 కు ఫోన్ %జుఖుఎ% చేసి, ఆ రిసిప్ట్, పోటీ ప్రతినిధి 8333949623 వాట్సాప్ కానీ %ఎవవతీంశీఱఅవఎఅఅఎస్రఖ్ఱఅశ్రీ.ఙశీఎ% మెయిల్ కు పంపాలి.

# ఉప్పల్ లో 'భారత సుదర్శన్' ఎన్నికల ప్రచారం

మేడ్చల్ మల్కాజ్గిరి మే 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )బీమల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో స్వతంత్ర ఎం.పి. అభ్యర్థిగా పోటీ చేస్తున్న భారత సుదర్శన్ ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రశాంత్ నగర్, కళ్యాణ్

నగర్ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత సుదర్శన్ మాట్లాడుతూ.. మన ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా వ ా ం ు త ు ం డ ట ం ఆందోళనకరమన్నారు. ఓట్లేసి గెలిపించిన తర్వాత నాయకులు వత్తా లేకుండా పోయారని, మరికొందరు కేవలం ఎన్నికల సమయాల్లోనే డబ్బు సంచులతో దిగుతున్నారన్నారు. ధనవంతులు గెలిచిన తర్వాత సామాన్యుల



గురించి పట్టించుకోవడంలేదని, చట్టసభలకు తనలాంటి సామాన్యులకు ప్రజలు ఓట్లేసి గెలిపించాలన్నారు. ఉప్పల్ సమగ్రాభివృద్ధికి, ప్రజల సర్వతోముఖాభివృద్ధికి శ

క్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. అన్ని రంగాల్లో ఉప్పల్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాననితనకు కేటాయించిన 'గాజులు' గుర్తుకే ఓటేసి గెలిపించాలని భారత సుదర్శన్ ప్రజలకు కోరారు. ఈ ప్రచారంలో పుల్లూరి శ్రీనివాస్, శివకోటి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం ఇంటింటి ప్రచారం.!



పరకాల మే 04(వుదయం ప్రతినిధి) : వరంగల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపే లక్ష్యంగా ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారంలో భాగంగా కావ్యకు ఓటు వేయాలని కోరారు. శనివారము రోజున పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలమేరకు పరకాల 41వ బూత్ కమిటీ ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పాంచ్ న్యాయ సూత్రాలు ఓటర్లకు

అవగాహన చేస్తూ ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా 41వ బూతు ఇంచార్జి గోనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజలలో అభిమానం పెరిగిందని అన్నారు. అదే ఉత్సాహంలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఐదు (పాంచ్)హామీల గురించి వివరించారు. రెండు లక్షల రైతు రుణమాఫీ, ప్రతి కుటుంబంలో మహిళకు నెలకు రూ.8,333, ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం రూ.400, ఐదు లక్షలతో పేదలకు గహ నిర్మాణం, వద్ధులకు పెన్షన్ రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, రైతులకు గిట్టుబాటు ధర, ఉచిత విద్య తదితర పథకాలను వివరించారు. మే 13న నిర్వహించబోయే ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తున్న పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను గెలుపించాలని ఆయన్ కోరారు. కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని దేశంలో ఉన్న ప్రతి ఒక్క పౌరులు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 41వ బూత్ కమిటీ కన్వీనర్ గొట్టే రమేష్, సీనియర్ నాయకులు ఎండి సాబీర్, గుర్రం కిషన్, పాలకుర్తి శ్రీనివాస్, కబాల క్రిష్ణ, గొట్టే పద్మ, బొచ్చు కొమురమ్మ, బండి అంజలి తదితరులు పాల్గొన్నారు.

# చాయి తాగుతూ ప్రచారం




బెల్లంపల్లి, మే4 (వుదయం ప్రతినిధి)తాండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ చాయి తాగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వ్యాపారులను ప్రజలను అభ్యర్థించారు. ప్రచారం యువకులు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# సంతాప సభలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన. దైద రవీందర్లి



నకిరేకల్ టౌన్ మే 4 (వుదయం విలేకరి) కడపర్తి రోడ్డు లక్ష్మీ సుజాత ఫంక్షన్ హాల్ లో ప్రైవేటు స్కూల్ టీచర్ బోడ అశ్రుత సంతాప సభలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినదైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో. నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బి.జే.పి ప్రభుత్వం వస్తే బలహీన వర్గాలకు రక్షణ ఉండదు



రాయపర్తి మే 4 (వుదయం ప్రతినిధి): కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం వస్తే బడుగు బలహీనవర్గాలకు రక్షణ లేకుండా పోతోందని రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగర గారి ప్రీతం అన్నారు హైద్రాబాద్ లోని గాంధీ భవన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం బిజేపీ కి 400 నాలుగు వందల ఎంపి సీట్లు వస్తే భారత రాజ్యాంగాన్నె మారుస్తాం అని చెబుతుందని రాజ్యాంగాన్ని మారిస్తే బడుగు బలహీనవర్గాలకు రక్షణ కరువౌతుందని పేర్కొన్నారు ఇప్పటికైనా నరేంద్ర మోడీ భారత రాజ్యాంగం అన్షిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర మొత్తం ఎస్సీ ఎస్టీ బీసీలు అందరూ కలిసి బిజెపిని ఓడించాలని పిలుపునిస్తూ ఈరోజు హైదరాబాదు దీక్షలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు పాల్గొని మద్దతుగా నిలిచారు.

# తెరాస జోరుగా ప్రచారం. ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు మద్దతుగా మాజి ఎమ్మెల్యే హన్మంత్ శిందే.

(వుదయం(ప్రతినిది)కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం కేంద్రంలోని ఎకలారా పేద గ్రామంలో ని తెరాస జోరుగా ప్రచారం చేశారు. మాజి ఎమ్మెల్యే హన్మంత్ శిందే మాట్లాడుతూ తెరాస ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ గారికి కారు గుర్తుకు ఓటేసి అత్యంత మేజార్టీ తో గెలిపించాలని పేర్కొన్నారు తెరాస హయాంలో చేసిన





సంక్షేమ అభివృద్ధి ప్రతి గడపకి చేరినట్లు అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు బస్సీ పటేల్ మాజి సోసైటీ ఛైర్మెన్ పకాలి విజయ్ మరియు ఎకలారా తెరాస కార్యకర్తలు మాష్టాజి సోంనాతప్ప ప్రభాకర్ వెంకట్ పటేల్ శివరాజ్ సరస్వతి తదితరులు తెరాస పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# విజయ సంకల్ప సభను విజయవంతం చేయాలి



పెద్ద వంగర మే 4 (వు ద య ం ప్రతినిధి): ఈనెల 8న ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించే విజయ సంకల్ప స బ న ం విజయ ం వంతం చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బొమ్మల బోయిన సుధాకర్, జిల్లా నాయకులు రంగు రాములు గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల ఇన్చార్జి కోల్పుల శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించే ప్రజా సంకల్ప

సభను మండలంలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఉడుత శ్యామ్, సాయిని జాన్సీ ,

బూత్ కమిటీ అధ్యక్షులు సాయిని రవి, ముద్రబోయిన రాము , షోషల్ మీడియా కో కన్వీనర్ కట్టాజ్ భాస్కర్, దుంపల రాజు, బొమ్మెరా అశోక్, కోట కుమార్, పనికరి యాకయ్య, రాజు, జలగం ఆనంద్, శ్రీకాంత్ ,రాజు , సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా కుంద మల్లికార్జున్ నియామకం..



అచ్చంపేట 2024 మే04 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా....అమ్రాబాద్ మండలం మాధవాని పల్లి గ్రామానికి చెందిన కుంద మల్లికార్జున్ ని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా నియమించి శనివారం రోజు జడ్చర్ల లో జరిగిన సమావేశం లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి నియామిక పత్రం అందజేశారు...అచ్చంపేట లో యూత్ కాంగ్రెస్ పార్లమెంటు సెక్రటరీ గా వుంటూ కాంగ్రెస్ పార్టీ నిర్వహించే అనేక ఆందోళన కార్యక్రమాల లో ముందు వరసలో పాల్గొని పార్టీ భలోపేతం కోసం కృషి చేయడం జరిగింది.కుంద మల్లికార్జున్ సేవలను గుర్తుంచిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పదవి ఇప్పించడం జరిగింది.కుంద మల్లికార్జున్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా ఎన్నికైన సంధర్భంగా మిత్రులు అభినందించారు.అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ను కుంద మల్లికార్జున్ మర్యాదా పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొణిదెల రాము, మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ లక్ష్మణ్, జిల్ల యూత్ కాంగ్రెస్ నేతలు పవణ్, కృష్ణ, శేఖర్ వెంకట్ యాదవ్, శివా అభీ, శివ శంకర్, యూత్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల హక్కుల మహాసభను జయప్రదం చేయండి



బెల్లంపల్లి, మే4 (వుదయం ప్రతినిధి) ఆటో కార్మిక జెఏసి ఈ నెల 7న మంగళవారం గోదావరిఖని ఎన్టిపిసి ఆర్ ఆర్ గార్డెన్ కాజిపల్లి జరగబోయే ఆటో డ్రైవర్ల హక్కుల సాధన మహాసభలో తాండూర్ మండల్ ఆటో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనితాండూర్ మండల్ ఆటో యూనియన్ అధ్యక్షులు మహమ్మద్ హబీబ్ పాషా పిలుపునిచ్చారు. బుధవారం మార్కెట్లో మహాసభ పోస్టర్లు విడుదల చేశారు. ఆటో కార్మికులు అధిక సంఖ్యలో హాజరై పాలకపక్షాలకు ప్రతిపక్షాలకు ఆటో కార్మికుల గలాన్ని గట్టిగా వినిపించాలని కోరారు కార్యక్రమంలో రేచిని అడ్డ అధ్యక్షుడు రామకృష్ణ అచ్చులాపూర్ అడ్డా ఉపాధ్యక్షులు జాపతి సతీష్, తాండూర్ మండల్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# దయాకర్ రావు పర్యటనను విజయవంతం చేయాలి



పెద్ద వంగర మే 4 (వుదయం ప్రతినిధి): మండలంలోని 9 ఎంపీటీసీ గ్రామాల పరిధిలోని ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఐలయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు జరిగే దయాకర్ రావు పర్యటనను మండలంలోని ముఖ్య కార్యకర్తలు, నాయకులు, యూత్, సోషల్ మీడియా నాయకులు, మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్ సి ఎస్ చైర్మన్ పాలకుర్తి యాదగిరి రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కనుకుంట్ల వెంకన్న,మండల నాయకులు శ్రీరాం సుధీర్, పాకనాటి సునీల్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు బొల్లు ఉషాల్, మాజీ సర్పంచులు చింతల భాస్కర్, గుగులోత్ పటేల్ నాయక్, పులుగుల్ల పూర్ణచందర్, గ్రామాల ఇంచార్జీలు దుంపల సమ్మయ్య, రాసాల సమ్మయ్య, బొమ్మిడి కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మొర్రిగాడిదల శ్రీను, గ్రామపార్టీ అధ్యక్షులు కేశవబోయిన కుమార్, సీతా నాయక్,భానోత్ సోమన్న, భూక్యా శ్రీను యూత్ నాయకులు కేశవబోయిన సుభాష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మైలపాక అనిల్, భూక్యా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ రోడ్ షోకు భారీగా తరలిన బిఆర్ఎస్ నాయకులు...



కుత్బుల్లాపూర్, మే 4,(వుదయం ప్రతినిధి ),మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా నిర్వహిస్తున్న కేటీఆర్ రోడ్ షోకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ కాసాని శిరీష ముదిరాజ్ ఆదేశానుసారం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎండీ జహంగీర్ ఆధ్వర్యంలో 21వ డివిజన్ నుండి బిఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, కె టీ ఆర్ అభిమానులు, భారీగా తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, మున్సిపల్, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, యువజన విభాగం నాయకులు, సభ్యులు, మహిళా నాయకురాళ్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, సభ్యులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసారు.

# కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకి ఓటు వేసి కడియం కావ్య ను గెలిపించాలి.



పరకాల మే 4 (వుదయం ప్రతినిధి): పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ శాసనసభ్యులు మొలుగూరి బిక్షపతి సూచన మేరకు పరకాల పట్టణం లో శనివారం రోజున 45 వ బూతు ఇంచార్జీ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెందుపట్ల రాజిరెడ్డి దార్నా వేణుగోపాల్ తగ్గేలా నవీన్ రెడ్డి వెల్దండి సురేష్ సిలివేరు చిరంజీవి దొగ్గేలా శ్రవణ్ అంబటి అఖిల్ కుచన శేషికాంత పావని సునీత రెడ్డి ఉమా మరియు బూత్ కమిటీ సభ్యుల తో కలిసి వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీమతి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.

# ఎన్నికల వ్యూహాలపై సమీక్షించిన మేయర్, కార్పొరేటర్లు...



కుత్బుల్లాపూర్, మే 4,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి నివాసంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమారుడు పట్నం రినేష్ రెడ్డి, వారి అల్లుడు హిమాదిత్ రెడ్డి ముఖ్య అతిథిలుగా అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ వారికి మద్దతుగా ఇంటింటికీ కాంగ్రెస్ పార్టీ పథకాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన, అనుసరించాల్సిన వ్యూహాలు, విధి విధానాలు వంటి కీలక అంశాలపై చర్చ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, ఇంద్రజిత్ రెడ్డి, సురేష్ రెడ్డి, కోలన్ వీరేందర్ రెడ్డి, గంగెయ్యేల శ్రీనివాస్ యాదవ్, ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, వాణి స్టీఫెన్ పాల్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, యువ నాయకులు కోలన్ అభిషేక్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ,ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్,నాగరాజ్ యాదవ్, తలారి సాయి ముదిరాజ్, అశోక్, శ్రీనివాసరావు, సురేంద్ర కుమార్ యాదవ్, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, ఎన్ఎంసీ మహిళా ప్రెసిడెంట్ కడియాల ఇందిరా, వైస్ ప్రెసిడెంట్ గిరిజకుమారి, జనరల్ సెక్రెటరీ యశోద, నాయకులు పాల్గొన్నారు.

# ఊరుకొండ పేట లో వివాహిత మహిళ అదృశ్యం

ఊరుకొండ : నాగర్కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామం చెందిన మహిళ పేరు కప్పెర అనూష భర్త ఆంజనేయులు వయసు 23 సంవత్సరాలు కులం ఎస్సీ బుడగ జంగం వృత్తి గృహిణి గ్రామం ఊరుకొండ పేట మండలం ఊరుకొండ కు చెందినటువంటి మహిళ . నిన్నటి దినం తేదీ 03.05.2024 నాడు రాత్రి 11:30 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి వెల్లి పోయినది. తన భర్త ఆయన ఆంజనేయులు చుట్టుపక్కల బంధువుల దగ్గర వెల్లి వెతికినా ఆమె ఆచూకీ తెలియ రాలేదు. ఆంజనేయులు తన భార్య ఇంటి నుంచి పోయిన ఆచూకీ కనబడడం లేదని . స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు స్థానికఎస్సై వీరబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు తెలిపారు

# కాంగ్రెస్ పార్టీలో బిజెపి నాయకుల చేరికలు



ముధోల్, మే4 (వుదయం ప్రతినిధి)ముధోల్ మండలంలోని గన్నోర గ్రామానికి చెందిన సీనియర్ బిజెపి నాయకుడు సామల నర్సారెడ్డి తో పాటు వంద మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి పార్టీలో చేరినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పని చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ.. రాబోయే ఎన్నికల్లో పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, గంగారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

జహీరాబాద్, ,మే 04(వుదయం ప్రతినిధి): : సంగారెడ్డి జిల్లాలో శాసనసభ నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలో శనివారం ఉదయం జహీరాబాద్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ తరఫున మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి సురేశ్ షేట్కార్, పురపాలక సంఘం మాజీ చైర్మన్ మంకాల్ సుభాష్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకులు పలువురు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణకు భత్రతా ప్రమాణాలు...

### మెట్ పల్లి డీఈ తిరుపతి



కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి) ఉన్నతమైన భద్రతా ప్రమాణాలు పాటిస్తే విద్యుత్ ప్రమాదాలను నివారించి విలువైన ప్రజల ప్రాణాలు పరిరక్షించవచ్చని మెట్పల్లి డీఈ తిరుపతి అన్నారు విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం కోరుట్ల స్టార్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్మికుల అవగాహన సదస్సులో డీఈ పలు సూచనలు చేశారు క్షేత్ర స్థాయిలో పని చేసే

కార్మికులు హెల్మెట్ సేఫ్టీ బెల్ట్ ధరించి ఎర్త్ డిశ్చార్జ్ రాడ్ వేసుకొని పనికి ఉపక్రమించాలని కోరారు తను పని చేయవలసిన ఫీడర్ పై సరియైన లైన్ క్లియర్ తీసుకోవాలని రెండు ఫీడర్ల క్రాసింగ్ లు దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు తోటి ఉద్యోగులతో సమన్వయంతో పని చేయాలని కోరారు వినియోగదారులను జాగృతం చేసే బాధ్యత విద్యుత్ ఉద్యోగులు తీసుకోవాలని అన్నారు రైతులు వ్యవసాయ పంపు సెట్లకు ఫైబర్ బాక్స్ లు అమర్చుకోవాలని ఇంటి ఆవరణలో బట్టలు ఆరవేయడానికి దండెం కొరకు జీఐ వైరు వాడవద్దని తడిబట్టలకు ఇన్సులేషన్ పాడైపోయిన వైరింగ్ తగిలితే షాక్ వల్ల మరణం సంభవిస్తుందని ఇందుకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ఎవరైనా షాక్ గురైతే రక్షించాలన్న ఆత్రుతతో తాకరాదని ఏదైనా కర్ర సహాయంతో విడదీయాలని సూచించారు రైతులు తమ పంటలను అడవి పందుల బారి నుండి రక్షణ కొరకు అక్రమంగా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే నేరమని చేపల వేటకు కరెంటు వాడవద్దని అలాంటి సంఘటనలు దృష్టికి వస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మనుషులు మూగ జీవాల ప్రాణాలు చాలా విలువైనవని ఉద్బోధించారుఈ సదస్సు లో ఏడీఈలు అంజనేయరావు రఘుపతి ఏఈ లు సబ్ ఇంజినీర్ లు కార్మిక నాయకులు విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు

# లిఊరుకొండ పేట లో వివాహిత మహిళ అదృశ్యంలి

ఊరుకొండ న్యూస్ మే 4 వుదయం ప్రతినిధి నాగర్కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామం చెందిన మహిళ పేరు కప్పెర అనూష భర్త ఆంజనేయులు వయసు 23 సంవత్సరాలు కులం ఎస్సీ బుడగ జంగం వృత్తి గృహిణి గ్రామం ఊరుకొండ పేట మండలం ఊరుకొండ కు చెందినటువంటి మహిళ . నిన్నటి దినం తేదీ 03.05.2024 నాడు రాత్రి 11:30 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి వెల్లి పోయినది. తన భర్త ఆయన ఆంజనేయులు



చుట్టుపక్కల బంధువుల దగ్గర వెల్లి వెతికినా ఆమె ఆచూకీ తెలియ రాలేదు. ఆంజనేయులు తన భార్య ఇంటి నుంచి పోయిన ఆచూకీ కనబడడం లేదని . స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు స్థానికఎస్సై వీరబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు తెలిపారు. ఈ మహిళ ఆచూకీ తెలిసినవారు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ వీరబాబు 8712654457 ఈ నెంబర్ కి సమాచారం తెలియజేయగలరని తెలిపారు

# సుధీర్ కుమార్ గెలుపు కోసం డోర్ పోస్టర్లు వేస్తూ ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు.

పరకాల మే 4 (వుదయం ప్రతినిధి): లోక్ సభ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మారేపెల్లి సుధీర్ కుమార్ గెలుపు కొరకు శనివారం రోజున 2 వ వార్డు లో ఇంటింటి ప్రచారంలో భాగంగా డోర్ పోస్టర్లు వేస్తూ కారు గుర్తుకు ఓటు వేయగలరని అభ్యర్థిస్తు ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రెండో వార్డు అధ్యక్షులు బొచ్చు బిక్షపతి ఆధ్వర్యంలో బొచ్చు బాబురావు ఒంటెరు సదానందం ఒంటెరు అనిల్ మడికొండ కుమార్ బొచ్చు చిరంజీవి బొచ్చు లడ్డు బొచ్చు శేఖర్ బొచ్చు కృష్ణ బొచ్చు రమేష్ తేజ గిరిబాబు పాల్గొన్నారు.



# బిజెపి ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం.

### బిజెపి సీనియర్ నాయకుడు యాకసాయన్న.



ఖానాపురం మే 4 వుదయం ప్రతినిధి.భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి ప్రొఫెసర్ మాజీ ఎంపీ అజ్మీర సీతారాంనాయక్ గెలుపే లక్ష్యంగా మండలంలోని ధర్మరావుపేట గ్రామంలోని ఉపాధి పనుల వద్ద విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు బిజెపి సీనియర్ నాయకుడు లింగ బత్తుల యాకసాయన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను గ్రామాలలోని రైతు వేదికలు, వైకుంఠధామలు, రేషన్ బియ్యం, వీధిలైట్లు, జాతీయ ఉపాధి హామీ పనులు, కిసాన్ సమ్మాన్ నిధి తదితర పథకాలను ప్రజలకు వివరిస్తూ బిజెపి అభ్యర్థికే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వల్లే పురుషోత్తం, అల్వాల రవివర్మ, అటికే కుమారస్వామి, కోడిమాల యాకస్వామి, కన్నెబోయిన ఐలయ్య, తక్కలపల్లి యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేసి బిజెపి బందిఖాన నుండి దేశాన్ని విముక్తి చేద్దాం





జయశంకర్ భూపాలపల్లి మే 4 (వుదయం ప్రతినిధి) : మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు ఆయుధంతో రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేసి బిజెపి బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, సిపిఐ,సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శులు కొరిమి రాజ్ కుమార్, బందు సాయిలు ప్రజలకు పిలుపునిస్తున్నామని అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజ బాపు అధ్యక్షతన పాత్రికేయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి బందిఖాన నుండి దేశాన్ని విముక్తి చేద్దాం, ఓటుతో బిజెపిని ఓడిద్దాం, మత రాజ్యం వద్దు ప్రజాస్వామ్యమే హద్దు అదేవిధంగా ఇండియా కూటమి తరపున పెద్దపల్లి పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు ఆస్తులన్నీ ఆదాని అంబానీలకు అమ్ముతూ దేశ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాల కాలంగా సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని నోట్ల మార్పిడి నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో సామాన్యుని జీవితం అగమ్య గోచరంగా తయారైందని అన్నారు. పెద్ద నోట్ల ను రద్దు చేసి జీరో ఖాతాలను తెరవాలని ఒక్కొక్కరి ఖాతాలో పదిహేను లక్షలు జామా చేస్తామని చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయని అన్నారు. ఉపాధి హామీ,అటవీ హక్కులు ,సమాచార హక్కు,కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే ప్రయత్నం మోదీ ప్రభుత్వ చేస్తుందని అన్నారు. తొమ్మిదిన్నర ఏండ్లలో బీజేపీ మతం, దేవుళ్లు, అక్షింతల పేరిట మళ్లీ అధికారంలోకి రావాలని ప్రయత్నం చేస్తోందన్నారు. టాటా బిర్లా దాని అంబానీ లాంటి పెద్దోళ్లకు రాయితీలుస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో పెట్రోల్,గ్యాస్ ధరలను పెంచి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చిందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక ఒకే పాలన అనే విధంగా మోడీ ప్రయత్నం చేస్తున్నాడని మోడీ అనుసరించే కార్పొరేట్ మతతత్వ విధానాలను మంట గట్టాలని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చి దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసే విధంగా మోడీ విధానాలు ఉన్నాయని అన్నారు. బిజెపి మాజీ ముఖ్యమంత్రి ఉమా భారతి,తమిళనాడు రాజ్యసభ సభ్యుడు సుబ్రమణ్య స్వామి,జమ్మూ కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపల్,మాలిక్ మళ్ళీ మోడీ గెలిస్తే ఎన్నికలు ఉండవు రాచరిక వ్యవస్థ ఉంటుందని వారు మోడీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారంటే భారతదేశంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు, అంతేకాక ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి మరో అడుగు ముందుకేసి ఎస్సీ ఎస్టీ బీసీలు ఎస్సీ ఎస్టీ బీసీలు చదువుకుంటే కూలి పని ఎవరు చేస్తారని అనడం చూస్తుంటే బిజెపి ప్రభుత్వం మల్లోసారి అధికారంలోకి వస్తే దేశ పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు ప్రపంచ దేశాల్లో అన్ని కులాలు అన్ని మతాలు కలిసి జీవనం సాగించే ఒకే ఒక్క ప్రజాస్వామ్య దేశం భారతదేశం అన్నారు. బిజెపి తో దేశానికి ప్రమాదం ఉందని రాబోయే రోజుల్లో మోదీ ప్రభుత్వాన్ని అంతం చేయాలనే ఉద్దేశంతోనే దేశంలోని 26 పార్టీల కూటమికి మద్దతిచ్చి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని ఇందులో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించి పేదలకు అన్యాయం చేసే బీజేపీ కి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో, బ్లాక్ కాంగ్రెస్ మహాదేవపూర్ అధ్యక్షుడు కోట రాజబాపు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రవెల్లి విలాస్ రావు, యూత్ కాంగ్రెస్ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు అశోక్, జెడ్పిటిసి అరుణ, ఎంపీపీ రాణి భాయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వామన్ రావు, అయితే తిరుపతిరెడ్డి, వెన్నపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోట సమ్మయ్య, తో పాటు కాంగ్రెస్ పార్టీ సిపిఐ సిపిఎం పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ నేతృత్వంలో ఈవీఎంల రెండవ విడత ర్యాండమైజేషన్

### అబ్జర్వర్ సమక్షంలో కొనసాగిన ప్రక్రియ

### హాజరైన అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు



రంగారెడ్డి జిల్లా ,మే 04(వుదయం ప్రతినిధి): పార్లమెంటు సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక నేతృత్వంలో ఈవీఎంల రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను శనివారం పూర్తి చేశారు. రాజేందర్ నగర్ ఆర్ఓ కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేందర్ కుమార్ కటరియా సమక్షంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఎదుట ఈవీఎంల సెకండ్ ర్యాండమైజేషన్ జరిపారు. చేవెళ్ళ పార్లమెంటు సెగ్మెంట్ లోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 2877 పోలింగ్ కేంద్రాలకు కేటాయించే బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్ యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేశారు. ఈ ప్రక్రియ గురించి కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు వివరిస్తూ, ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా స్క్రీన్ పై పారదర్శకంగా చూపించారు. ర్యాండమైజేషన్ ద్వారా ఖరారైన జాబితాను అభ్యర్థులు, ఆయా పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ ర్యాండమైజేషన్ జాబితా ఆధారంగానే పార్లమెంటు పరిధిలోని 50-మహేశ్వరం, 51-రాజేందర్ నగర్, 52-శేరిలింగంపల్లి, 53-చేవెళ్ళ, 54-పరిగి, 55-వికారాబాద్, 56-తాండూర్, శాసనసభ నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్లు కేటాయించడం జరుగుతుందని, ఇప్పటికే ఆయా సెగ్మెంట్లలో స్ట్రాంగ్ రూమ్ లలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ వాటిని భద్రపర్చడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మొత్తం 2877 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా 25 శాతం అదనంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను రిజర్వ్ లో ఉంచడం కోసం కేటాయిస్తున్నామని, 40 శాతం వి.వి.ప్యాట్ లను రిజర్వ్ లో ఉంచేలా అదనంగా కేటాయిస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో 43 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున ఒక్కో పోలింగ్ కేంద్రంలో మూడు చొప్పున బ్యాలెట్ యూనిట్లను వినియోగించాల్సి ఉందన్నారు. ఈ మేరకు రిజర్వు యూనిట్లను కలుపుకుని మొత్తంగా 10791 బ్యాలెట్ యూనిట్లు, 3594 కంట్రోల్ యూనిట్లు, 4025 వివి.ప్యాట్ యంత్రాలను కేటాయించడం జరుగుతోందని కలెక్టర్ వివరించారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా చూస్తే, 305 పోలింగ్ కేంద్రాలు కలిగి ఉన్న పరిగి అసెంబ్లీ సెగ్మెంట్ కు 1145 బ్యాలెట్ యూనిట్లు, 381 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంగా లెక్కిస్తూ 427 వి.వి.ప్యాట్లు కేటాయించడం జరుగుతోందన్నారు. 284 పోలింగ్ కేంద్రాలు కలిగిన వికారాబాద్ సెగ్మెంట్ కు 1065 బీ.యూలు, 355 సీ.యూలు, 397 వివి.ప్యాట్లు, 277 పోలింగ్ కేంద్రాలు కలిగి ఉన్న తాండూర్ సెగ్మెంట్ కు 1038 బీ.యూలు, 346 సీ.యూలు, 387 వివి.ప్యాట్లు, 537 పోలింగ్ కేంద్రాలు గల మహేశ్వరం నియోజకవర్గానికి 2014 బీ.యూలు, 346 సీ.యూలు, 387 వివి.ప్యాట్లు, 543 పోలింగ్ కేంద్రాలు కలిగిన రాజేందర్ నగర్ శాసనసభ నియోజకవర్గానికి 2037 బీ.యూలు, 678 సీ.యూలు, 760 వివి.ప్యాట్లు, 633 పోలింగ్ కేంద్రాలు కలిగిన శేరిలింగంపల్లి శాసనసభ నియోజకవర్గానికి 2374 బీ.యూలు, 791 సీ.యూలు, 886 వివి.ప్యాట్లు, 298 పోలింగ్ కేంద్రాలు కలిగిన చేవెళ్ళ నియోజకవర్గానికి 1118 బీ.యూలు, 372 కంట్రోల్ యూనిట్లు, 417 వివి.ప్యాట్ల చొప్పున ర్యాండమైజేషన్ జాబితా ప్రకారంగా కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండ పాటిస్తూ, పూర్తి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియను చేపడుతున్నామని అన్నారు. చేవెళ్ళ పార్లమెంట్ సెగ్మెంట్ల పరిధిలో సోమవారం నుండి కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని కలెక్టర్ వివరించారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో జోరు పెంచిన కె ఎస్ అర్...



కుత్బుల్లాపూర్, మే 4,(వుదయం ప్రతినిధి ),మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 06:30 గంటలకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 30వ డివిజన్ లోని జర్నలిస్ట్ కాలనీలో మల్కాజ్గిరి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎం.పి.అభ్యర్థిగా పోటీ చేస్తున్న పట్నం సునీతా మహేందర్ రెడ్డికి మద్దతుగా వారి తరపున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ చెరువు సమీపంలో గల పార్క్ లో వాకింగ్ కు వచ్చిన ప్రజలతో మమేకమై ప్రచారం నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కె ఎస్ అర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరిక



జన్నారం,మే 4(వుదయం ప్రతినిధి) బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఏఎంసి డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీలో చేశారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకురాలు అన్నే కాంతామనికి శనివారం రోజున రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్,ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ,మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్ పాల్గొన్నారు.

# గల్ఫ్ భరోసా ఆత్మీయ సమ్మేళనం...

### ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ఈరవత్తిని అనిల్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

### బీజేపీ అరవింద్ పై గల్ఫ్ ఖల్లివెల్లి చార్జిషీట్...

### నాలుగు ప్రశ్నలు సంధించిన 'గల్ఫ్ కాంగ్రెస్' ...

### 'గల్ఫ్ కార్మిక ద్రోహి... గప్పాల అరవింద్' పేరిట సంచలన చార్జిషీట్...

కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ గజం హోటల్లో శనివారం కాంగ్రెస్ నాయకులు సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాస రావు అధ్యక్షత నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ గల్ఫ్ భరోసా ఆత్మీయ సమావేశం నిర్వహించారు 2019 లో మాయ మాటలతో గల్ఫ్ కార్మికుల ఓట్లు కొల్లగొట్టి నిజామాబాద్ ఎంపీగా గెలిచిన అరవింద్ గల్ఫ్ కార్మికును మోసం చేశాడని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు "గల్ఫ్ కార్మిక ద్రోహి... గప్పాల అరవింద్" పేరిట టీపీసీసీ ఎన్నారై సెల్ గల్ఫ్ కాంగ్రెస్ విభాగం శనివారం కోరుట్లలో ఒక చార్జిషీట్ ను విడుదల చేశారు ఇట్టి చార్జిషీట్ ను కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మాజీ ఎమ్మెల్యే ఈరవత్తిని అనిల్ ఇతర నాయకులతో కలిసి అరవింద్ పై గల్ఫ్ ఖల్లివెల్లి చార్జిషీట్ పోస్టర్ ను ఆవిష్కరించారు అనంతరం ఈరబత్తిని అనిల్ మాట్లాడుతూ గల్ఫ్ బాధితుల కష్టాలు వారణాసితమని 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని గల్ఫ్ బాధితుల కష్టాలను కెసిఆర్ ఏనాడూ పట్టించుకోలేదన్నారు ప్రభుత్వాలు లేని వారి కోసమే ఉన్నాయని లేనివారికి సహాయం చేయాలని కోరారు ఎంపీగా ఉన్న అరవింద్ పార్లమెంటు నియోజకవర్గం లోని గల్ఫ్ బాధితుల సమస్యలను ఏనాడు పట్టించుకోలేదన్నారు ప్రజా సమస్యలను కూడా పట్టించుకోలేదని అలాంటి అరవిందును ప్రజలు ఆదరించారు గల్ఫ్ బాధితుల కోసం ఒక్క సహాయం చేయడం అరవింద్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గల్ఫ్ వెళ్లిన సమయంలో ఒక్క గల్ఫ్ కార్మికున్ని కూడా కలవని ప్రధాన నరేంద్ర మోడీ అన్నారు సౌదీలో మృతి చెందిన వ్యక్తి మృతదేహం ఇంటికి రావాలంటే సుమారు 30 రోజులు పట్టింది కరోనా సమయంలో స్వదేశానికి తిరిగి వచ్చిన వాళ్ళను నుండి క్వారంటైన్ పేరుతో అధిక డబ్బులు దండుకున్నారన్నారు పేదల కోసమే ప్రభుత్వాలు పనిచేయాలి కానీ ఉన్నవారి కోసం కాదని అన్నారు సోషల్ మీడియా ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించడం సరికాదన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముస్లింల రాజ్యం వస్తుందనటం ఏంటనీ ప్రశ్నించారు పెండింగ్లో ఉన్న 30 లక్షల ఉద్యోగాలను ఇప్పటివరకు బిజెపి ప్రభుత్వం భర్తీ చేయలేదన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్నారన్నారు రిజర్వేషన్లను తొలగించాలని బిజెపి చూస్తుందని పులగరణ చేయాలని కాంగ్రెస్ చూస్తుంటే బిజెపి అడ్డు తగులుతుందన్నారు ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి అందాలనేదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు బీసీలకు వ్యతిరేకి ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు బిజెపి హయాంలో పేదోడికి న్యాయం లేదన్నారు జైల్లో పడ్డ గల్ఫ్ కార్మికులకు న్యాయ సలహాలు అందించడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందన్నారు పేదలకు న్యాయం చేసే వ్యక్తి జీవన్ రెడ్డి అనే అలాంటి వ్యక్తిని మనం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా గెలిపించుకుందామన్నారు మత వ్యామోహంలో పడితే దేశం సర్వనాశనం అవుతుంది మత వ్యామోహం లేకుండా ఉండాలని కోరారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గల్ఫ్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుకు సిద్ధంగా ఉ









ందన్నారు 44 శాసనసభలకు ప్రాతినిధ్యం వహిస్తున్న జీవన్ రెడ్డిని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా గెలిపించుకోవాలని కోరారు సోషల్ మీడియా ద్వారా అరవింద్ దుష్ప్రచారాలు చేస్తున్నాడని అరవింద్ ప్రజల ఎంపీ కాదు సోషల్ మీడియా ఎంపీ అన్నారు కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్న ప్రాంతాల్లో మతం పేరు చెప్పి ఓట్లను చేయించాలని బిజెపి చూస్తుందన్నారు షుగర్ ఫ్యాక్టరీ పున ప్రారంభం పై క్లారిటీ లేని అరవింద్ గత పార్లమెంటు ఎన్నికలకు ముందు తాను ఎంపీగా గెలిపిస్తే ప్రభుత్వం తెరిపించకపోతే తన సొంత నిధుల ద్వారా షుగర్ ఫ్యాక్టరీ ఉన్న ప్రారంభిస్తారని చెప్పి ఐదు సంవత్సరాలు గడిచిన షుగర్ ఫ్యాక్టరీ పై ఎలాంటి పునరాలోచన చేయలేదన్నారు ప్రస్తుతం కోరుట్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఖాళీ అయిందని స్వార్థం కోసం మాత్రమే పార్టీలో ఉన్నానన్నారు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి జీవన్ రెడ్డి అని అలాంటి వ్యక్తిని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఎన్నికలు ముగిసిన తర్వాత గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు అందిస్తామన్నారు గల్ఫో ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడమే కాకుండా వేములవాడ నియోజకవర్గం లో ఇప్పటికే ఇద్దరు వ్యక్తులకు అందజేయడం జరిగిందన్నారు రాష్ట్రంలోనే అత్యధికంగా కలుపు కార్మికుల వలస 200 వేలకు పైగా కోరుట్ల నియోజకవర్గంలో నుండి ఉన్నారని వారి అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కృషి చేస్తుందన్నారు గల్ఫ్ కార్మికుల సమక్షంలో ఎంపీ ధర్మపురి అరవింద్ పై ఆరోపణలు చేస్తూ చార్జిషీర్ పేరుతో పోస్టర్ను ఆవిష్కరించారు గత సంవత్సరాల్లో గల్ఫ్ కార్మికులపై ప్రధాని మోడీ ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ పసుపు బోర్డు కంటే మించినది స్పైస్ బోర్డు అని గతంలో రైతులను మోసగించి ఇప్పుడు పసుపు బోర్డు వచ్చిందని మళ్లీ లేనిపోని అపోహలు సృష్టించి రైతులను మోసం చేయాలని చూస్తున్నారన్నారు పసుపు పసుపు దిగుబడి తగ్గడం వల్లనే పసుపు ధర పెరిగిందని కానీ అది బిజెపి ప్రభుత్వం వల్లనే పెరిగిందని అరవింద్ ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 20వేల గల్ఫ్ కార్మికులు ఉన్నారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన అనునిత్యం పనిచేస్తుందన్నారు కోరుట్ల నియోజకవర్గానికి ఇప్పటికే 3500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడం జరిగిందని ఎన్నికల ముగిశాక అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు సోషల్ మీడియా ను అడ్డం పెట్టుకొని అరవింద్ లేనిపోని దుష్ప్రచారాలు చేస్తున్నారని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఆయనకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు అనంతరం సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల కుటుంబాలను ఈనాడు బిజెపి ప్రభుత్వం పట్టించుకోలేదని గల్ఫ్ కార్మికుల సమస్యల కాంగ్రెస్ పార్టీ ద్వారానే పరిష్కారం అవుతాయని అందుకు నిదర్శనం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు వేములవాడ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఇద్దరు గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్గ్రేషియా అందజేయడం జరిగిందన్నారు గల్ఫ్ బోర్డులో సహజ మరణం చేర్చకపోవడం బాధాకరమన్నారు చార్జిషీట్ లోని నాలుగు ప్రశ్నలకు జవాబు ఇవ్వకపోతే ఈ పార్లమెంటు ఎన్నికల్లో అరవిందుకు గల్ఫ్ కార్మికుల ఓట్లు అడిగే నైతిక అర్హత ఉండదని కాంగ్రెస్ నాయకులు చెన్నమనేని శ్రీనివాస రావు అన్నారు 2020 సెప్టెంబరు కేంద్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల పొట్టగొడుతూ కనీస వేతనాలు 30 నుండి 50 శాతం వరకు తగ్గిస్తూ సర్కులర్లు జారీ చేసినప్పుడు కేంద్ర ప్రభుత్వానికి కనీసం ఒక వినతిపత్రం కూడా ఇవ్వడం చేతకాని అసమర్థుడు అరవింద్ అన్నారు ప్రవాసి భారతీయ బీమా యోజన' లో సహజ మరణాన్ని చేర్చకుండా గల్ఫ్ కార్మికుల బతుకులతో బీజేపీ ప్రభుత్వం అడుకుంటే అరవింద్ కేంద్ర ప్రభుత్వంతో చర్చించకుండా తప్పించుకుంటూ తిరిగిన 'గల్ఫ్ ద్రోహి అని అన్నారు హైదరాబాద్ లో సౌదీ అరేబియా కువైట్ దేశాల కాన్సులేట్ ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వానికి లెటర్ కూడా రాయటం చేతకాని అజ్ఞాని అరవింద్ అన్నారు కరోనా కష్టకాలంలో గల్ఫ్ దేశాల నుంచి ఇండియాకు వచ్చిన పేద కార్మికుల రక్తం పిండి రెండింతలు మూడింతలు విమాన చార్జీలు వసూలు చేసింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అని ఫ్రీగా రప్పించాల్సిన కేంద్రం అధిక చార్జీలు వసూలు చేయడాన్ని ప్రశ్నించలేని అరవింద్ ఎంపీ పదవికి అనర్హుడనీ కొనియారు గల్ఫ్ కార్మికులను గోదాములో కూలీలుగా పని చేయొచ్చు స్వదేశానికి తిరిగి రండి అంటూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అవమానించారని టెక్నీషియన్స్ గా కార్మికులను పంపిస్తే ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చేన్నమనేని శ్రీనివాస్ రావు గల్ఫ్ జెఏసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ జంగిడి మధు గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు నంగి దేవేందర్ రెడ్డి మంద భీంరెడ్డి జువ్వాడి కృష్ణారావు ఆకుల లింగారెడ్డి కొంతం రాజం గడ్డం వెంకటేష్ గౌడ్ పెరుమాండ్ల సత్యనారాయణ ఏలేటి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు

## నరేంద్ర మోడీని తిరిగి ప్రధానిగా చేయడమే లక్ష్యం

జనగామ, మే 4(ఎ.ఎం.ఎస్): వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం పాలకుర్తి నియోజకవర్గ పరిధి తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. శనివారం బూత్ అధ్యక్షులు వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రచార కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయవలసిందిగా కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీని తిరిగి ప్రధానిగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

## ముంబాయి ఛత్రపతి శివాజీ విమానాశ్రయంలో12.74 కిలోల బంగారం పట్టివేత



ముంబై మే 4 : దేశ ఆర్థిక రాజధాని ముంబయి ఛత్రపతి శివాజీ విమానాశ్రయంలో శనివారం బంగారం పట్టుబడింది. అధికారులు నిర్వహించిన తనిఖీల్లో రూ. 8.37 కోట్ల విలువైన 12.74 కిలోల బంగారం గుర్తించారు. బంగారం తరలిస్తున్న ఐదుగురి నిందితులను కస్టమ్స్ అధికారులు అరెస్టు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న కస్టమ్స్ అధికారులు బంగారాన్ని వివిధ రూపాల్లోకి మార్చి తరలిస్తున్నారు.

## హనుమకొండలో దారుణం.. ఆడ శిశువును పూడ్చిపెట్టారు

హనుమకొండ మే 4 : హనుమకొండ జిల్లా దామెర మండలం ఉరుగొండ వద్ద దారుణం చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తులు ఆడ శిశువును పూడ్చిపెట్టారు. శిశువుని చూసిన స్థానికులు మట్టిని తొలగించి బయటకు తీశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని శిశువును ఆస్పత్రికి తరలించారు. శిశువు ఎవరు.. ఎందుకు పూడ్చిపెట్టారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజాసంక్షేమం అభివృద్ధి గురించి ఆలోచన చేసి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకుందాం

## జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్





జయశంకర్ భూపాలపల్లి మే 4(వుదయం ప్రతినిధి) గరీబోడికి బలమైన ఆయుధం ఓటు అని, ఓటు విలువ ఎంత గొప్పదో ఆలోచన చేయాలని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్టమధూకర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా మంథని మండలం మల్లారం, ఆరెంద గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాల్లో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు విలువ తెలుసుకోకపోతే మన బాగుపడుమని గుర్తించాలన్నారు. మన ఓటుతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన మంథని ఎమ్మెల్యే నిన్నటి వరకు అనేక సమావేశాల్లో భయబ్రాంతులకు గురి చేశారని, ఇప్పటి వరకు 35ఎంఎం ట్రైలర్ చూపించామని, ఇక నుంచి 70ఎంఎం సినిమా చూపిస్తామని మాట్లాడారని ఆయన గుర్తు చేశారు. అలాంటి ఎమ్మెల్యే ఈనాడు మన ఓటు కోసం ఉపాధి హామీ పని ప్రదేశాలకు వచ్చి గరీబోళ్ల నడుమ కింద కూర్చున్నాడని, ఓటుకు ఉన్న విలువ అలాంటిదని ఆయన వివరించారు. ఆనాడు ఓటు హక్కు కేవలం ధనవంతులు, విద్యావంతులు, భూస్వాములు, ఇన్‌కం టాక్స్ కట్టేవాళ్లకు మాత్రమే ఉండాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, బ్రాహ్మణీయ పాలకులు అంటే డాక్టర్‌బీఆర్ అంబేద్కర్ అందరికి ఓటుహక్కు ఉండాలని కొట్లాడి ఓటుహక్కు కల్పించారని ఆయన గుర్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్సోళ్ల మాటలు నమ్మి నాలుగు నెలలుగా గోసపడుతున్నామని,మళ్లీ నమ్మితే ఐదేండ్లు ఆగమై పోతామని అన్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ పథకాలు చెప్పి వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తి స్థాయిలో అమలు చేయకపోగా కేసీఆర్ ఇచ్చే రూ.2016పించన్ సొమ్మును రూ.2వేలు మాత్రమే ఇస్తున్నారని ఆయన అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు ప్రజలకు ఇబ్బందులు రానియ్యలేదని, ప్రజల అవసరాలను గుర్తించే పథకాలకు రూపకల్పన చేశారని అన్నారు. తాను ఎమ్మెల్యేగా నాలుగున్నర ఏండ్లు ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందించానని, అభివృద్ధి పనులు చేస్తే బాగా డబ్బులు సంపాదించుకుంటున్నాడని కాంగ్రెస్సోళ్లు బదనాం చేసి ప్రజల నుంచి దూరం చేశారని అన్నారు. గత ఎన్నికల్లో వంద కోట్లు ఖర్చు చేసి అధికారం చేజిక్కించుకున్నది ఎవరో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. తనలాంటి గరీబోళ్లు పైకి రావద్దని, రాజకీయంగా ఎదుగవద్దని కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని, 50ఏండ్లు వాళ్లు అధికారం ఇస్తే ఏం చేశారని ఆలోచన చేయాలన్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు రాగానే ప్రజల్లోకి వచ్చిమాయమాటలు చెప్తున్నారని, అబద్దాలతో అధికారంలోకి రావడం కాంగ్రెస్ నాయకులకు అలవాటేనని, అలాంటి అబద్దాలను నమ్మి మళ్లీ మోసపోవద్దని ఆయన సూచించారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక సేవలు, అభివృద్ధి పనులు చేసిన కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని, పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను గెలిపిస్తే మనకు అండగా ఉంటారని, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకవుతారని ఆయన తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# జిల్లా కేంద్రంలో కళాభవనం నిర్మించాలి



నారాయణపేట జిల్లా మే04(వుదయం ప్రతినిధి) అవతరించి పోతున్న భారతీయ సాంప్రదాయ కళలకు జీవం పోసేవిదంగా కళాకారులను అన్నివిధాల ప్రోత్సహించే విదంగా కళలకు పెట్టింది పేరుగా ప్రఖ్యాతలు సాధించింది. జిల్లాకేంద్రంలో ప్రభుత్వం కళ భవనం నిర్మించి కళాకారులను కళలను ప్రోత్సహించాలని ఉమ్మడి జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్, ఎస్పి బాల సుబ్రహ్మణ్యం అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి అన్నారు.

శనివారం పట్టణం లో టివి రేడియో గాయకుడు సంగ నర్సింహులు స్వగృహంలో నిర్వహించిన కళాకారుల సమావేశంలో ఉమ్మడి జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు మెట్టు కాడి శ్రీనివాస్ చేనేత కార్మికులవిభాగం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ సుధాకర్ రావును బాలు అభిమాన సంఘం ఆధ్వర్యంలో శాలువలతో సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు జిల్లాలో 500మంది కళాకారులకు పైగా ఉన్నారని భారతీయ సంస్కృతి సాంప్రదాయ నృత్య సంగీత కార్యక్రమాలు నిర్వహించు కునేందుకు కళ భవనం జిల్లా కేంద్రంలో లేకపోవడం భాద కరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర ప్రభుత్వ సలహా న్యాయవాది రఘు వీర్ యాదవ్, గాయకులు సంగ నర్సింహులు, జిల్లా చేనేత యూత్ అధ్యక్షులు పూడూర్ శ్రీనివాస్, హన్మంతు ఏడికె తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లపై నివేదికలు అందజేయాలి

## :జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్.





మహబూబాబాద్ జిల్లా ,మే 04(వుదయం ప్రతినిధి): పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లపై జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్, జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్స్ అసిస్టెంట్ ఎన్నికల అధికారులు ఎన్నికల నివేదికలను తయారు చేసి పంపించాలని సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

అనంతరం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాలు పాటిస్తూ రేపు జరగబోయే హెూం ఓటింగ్ సజావుగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని 7 పార్లమెంట్ నియోజక వర్గాలలో 85ం ఓటర్లు 679, %ూౌణం% ఓటర్లు 718 ఉన్నారని అన్నారు. మొత్తం హెూమ్ ఓటింగ్ కు 1397 ఓటర్లకు రేపటి నుండి హెూమ్ ఓటింగ్ నిర్వహించుటకు కార్యాచరణ పూర్తయిందని అన్నారు.మొత్తం 106 రూట్స్ తో 105 టీమ్ లతో హెూమ్ ఓటింగ్ నిర్వహనున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్ ఆర్డీఓ ఎల్.అలివేలు, ఎస్.సి సంక్షేమ శాఖ అధికారి బాలరాజు, ఎలక్షన్ విభాగం పర్యవేక్షకులు పవన్ కుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లోకి జాజాపూర్ గౌడ సంఘం నాయకులు



నారాయణపేట జిల్లా మే04(వుదయం ప్రతినిధి) మండలంలోని జాజాపూర్ గ్రామం గౌడ సంఘం నాయకులు కోట్ల రవీందర్ రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నారాయణపేట నియోజకవర్గం ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాలకు ఆకర్షితులై అభివృద్ధి కార్యక్రమాలను చూసి పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా వంశీచందర్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. పార్టీలో చేరిన వారిలో బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన నవీన్ గౌడ్,బలకిష్టయ్య గౌడ్,శ్రీనివాస్ గౌడ్ ,అనిల్ గౌడ్,సాయిలు గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చా.

- చంద్రబాబు పిలుపుతో రైతు బిడ్డనైనా రాజకీయ నేతగా ఎదిగా..



ఖమ్మం మే 04)వుదయం ప్రతినిధి):ఎన్టీఆర్ స్ఫూర్తితో, చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాజకీయాల్లోకి వచ్చానని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ఖమ్మం టీడీపీ కార్యాలయానికి వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. పార్లమెంట్ లో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు నా నేతృత్వంలో జరగడం అదృష్టంగా బావిస్తునని తెలిపారు. మాజీ సీఎం ఎన్టీఆర్ కి భారతరత్న ఇవ్వాలని పోస్ట్ కార్డు రాసి మద్దతు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ తండాలలో కావ్య కు మద్దతుగా ప్రచారం

## మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి



రాయపర్తి మే 4 (వుదయం ప్రతినిధి ):మండల%శీ%, జింకురామ్ తండాలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ వరంగల్ లోక్ సభ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి జాతీయ ఉపాధి హామీ కూలీలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు . మండలం కేంద్రంతో పాటు గ్రామాలలో విస్తృతంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారంలో పాల్గొని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యార%శీ%టీలు వివరిస్తూ, రాహుల్ గాంధీ ప్రకటించిన ఐదు న్యాయాలను వరంగల్ జనా జాతర సభలో జిల్లా సమగ్ర అభివృద్ధికై సీఎం ప్రకటించిన ఆరు వాగ్దానాలను వివరిస్తూ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తు, సమనత్వ న్యాయం లోని ఎస్సీ, ఎస్టీ జనాభా ప్రతిపాదన స్పెషల్ బడ్జెట్, సబ్ ప్లాన్ అమలు ప్రజలలో అవగాహన కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యం అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయనకోరారు. ఈకార్యక్రమంలోమండల ఎస్టీ సెల్ అధ్యక్షులుగుగులోత్ శ్రీనివాస్ నాయక్,మండల నాయకులు రెంటాలగోవర్ధన్ రేడ్డి,మాచర్ల ప్రభాకర్,ఏ సి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గ్రామపార్టీ అధ్యక్షులుసర్వర్,తండా బూత్ కన్వీనర్ భూక్యా వెంకన్ననాయకులు గుగులోత్ నిమ్మ, భూక్యా సేవ్య, లకావత్ దేవు, మాలోత్ రవి , దేవేధర్, భానోత్ ఖీమా, మాలోత్ శ్యామ్, గుగులోత్ మహేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించండి



నారాయణపేట జిల్లా మే03 (వుదయం ప్రతినిధి)బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి, గోపాల్, బలరాములు కోరారు. మహబూబ్ నగర్ లో జరిగే సిపిఎం పార్టీ మహబూబ్నగర్ పార్లమెంటు విస్తృత స్థాయి సమావేశం లో పాల్గొనడానికి నారాయణపేట జిల్లా నుండి శనివారం సిపిఎం పార్టీ శ్రేణులు బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్బంగా పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ బాల్ రాం మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించాలని పిలుపునిచ్చారు. పదేండ్ల మోడీ పాలన ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని తెలిపారు ఎమర్జెన్సీని మించిన నియంతృత్వ పోకడలు పోతున్నదీ, రాజ్యాంగం మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం లౌకిక విలువల మీద దాడి చేస్తున్నదని మతం పేరుతో రాముడి పేరుతో ప్రజల దృష్టిని మళ్లిస్తున్నదని మత ప్రతిపాదిక మీద ప్రజల మధ్య విభజన సృష్టిస్తున్నది అని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంజిలయ్య గౌడ్ పుంజనూర్ ఆంజనేయులు , జిల్లా కమిటీ సభ్యులు జోషి, దస్తప్ప కాశప్ప,బాలప్ప,బొమ్మన్‌పాడ్ బాల్ రామ్. నరహరి,మహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నార

# ఆదివాసి ఐక్య సంఘాల అభ్యర్థి చందాలింగయ్య కి ఎం సిపిఐ యూ పార్టీ పూర్తి మద్దతు.




నర్సంపేట ,మే 04(వుదయం ప్రతినిధి): నర్సంపేట ఎం సి పి ఐ యు పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ నియోజకవర్గం నుండి ఆదివాసి ఐక్య సంఘాల అభ్యర్థి అయినా చందా లింగయ్య మాజీ శాసనసభ్యులకు ఎం సిపిఐ యూ రాష్ట్ర కమిటీ మరియు బిఎల్ఎఫ్ బలపరుస్తున్నామని పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి ఈరోజు జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రకటించారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి అధ్యక్షతన కుసుంబ బాబురావు నిర్వహించారు. అనంతరం ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆదిలాబాద్ నుండి శ్రీకాకుళం వరకు ఏజెన్సీ గిరిజనులకు స్వయం ప్రతిపత్తి కావాలని భద్రాచలాన్ని రాజధాని కావాలని రాష్ట్ర ప్రభుత్వానికి లోబడి గిరిజనులకు స్వయం ప్రతిపత్తి జరిగిన రాష్ట్రం ఏర్పడాలని ఓంకార్ ఆశయమేరకు ఎం సిపిఐయు పార్టీ ఆదివాసులకు మద్దతు తెలియజేస్తుంది అని అన్నారు. బహుజనులకు రాజ్యాధికారం సామాజిక న్యాయం చేకూర్చాలని అన్నారు. ఆదివాసి బిడ్డ చందా లింగయ్య కత్తెర గుర్తుకు ఎం సి పి ఐ యు నర్సంపేట లో ఉన్న ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేస్తూ తన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వట్టం ఉపేందర్ రాష్ట్ర అధ్యక్షులు తుడుం దెబ్బ, ఎం సి పి ఐ యు జిల్లా కమిటీ సభ్యులు దామ సాంబయ్య, జన్ను రమేష్, పొడుగు శ్రీనాథ్, సలహాదారు తుడుం దెబ్బ రమణాల లక్ష్మయ్య, జాతీయ కన్వీనర్ తుడుం దెబ్బ. ముక్తి రాజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహారావు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు, వయోవృద్ధులు ఇబ్బందులు పడొద్దు

## : ఎన్నికల్లో ప్రత్యేక ఏర్పాట్లపై సమీక్ష కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్, మే 04 (వుదయం ప్రతినిధి):పోలింగ్ రోజున దివ్యాంగులు, వయోవృద్ధులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మోడల్ పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, దివ్యాంగులు, వయోవృద్ధులకు చేపట్టాల్సిన ప్రత్యేక ఏర్పాట్లపై శనివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్లో వీల్ చైర్ ను అందుబాటులో ఉంచాలని సూచించారు. వాలంటీర్లను నియమించుకొని వారి సహాయంతో దివ్యాంగులు, వయోవృద్ధులు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వారి కోసం వాహనాలను కూడా సమకూర్చుకోవాలని తెలిపారు. ఈ మేరకు పోలింగ్ స్టేషన్లల్లో ప్రత్యేక వసతులు కల్పించాలని, తాగునీరు, నీడ వసతి, టాయిలెట్స్, మందులు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. పార్లమెంట్ పరిధిలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఐదు మోడల్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. వీటిని అందంగా తీర్చిదిద్దాలని, ఓటర్లు ఆకట్టుకునేలా తయారు చేయాలని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్లల్లో ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలని ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ ఆయాలకు టీ షర్టులను జిల్లా కలెక్టర్ అందజేశారు. 100శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలి. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ట్రాన్స్ జెండర్లతో సమావేశం

పార్లమెంట్ పరిధిలో ట్రాన్స్ జెండర్లు అందరూ 100 శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కరీంనగర్ లోని స్వశక్తి కళాశాలలో ట్రాన్స్ జెండర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న వారితో ప్రత్యేకంగా సమావేశమై ఓటు హక్కు వినియోగించుకునేలా ట్రాన్స్ జెండర్లు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ మేరకు ప్రత్యేకంగా బాధ్యత తీసుకొని మీ వంతు పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఓటింగ్ లో ఉద్యమంలా పాల్గొనాలి..పోలింగ్ శాతం పెంచేలా కృషి చేయండి..జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి"జిల్లా సమాఖ్య ప్రతినిధులతో సమావేశం గ్రామాల్లో స్వశక్తి మహిళలకు చాలా విలువ ఉంటుంది.. మీ మాట అందరూ తప్పకుండా వింటారు.. ప్రజలందరికీ అవగాహన కల్పించాలి.. పోలింగ్ రోజున ఉద్యమంలా ఓటు హక్కును వినియోగించుకునేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్ లోని స్వశక్తి కళాశాలలో శ్రీ సీతారామచంద్ర పరస్పర సహాయ సహకార జిల్లా సమాఖ్య ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో ఓటింగ్ 80 శాతం జరిగేలా స్వశక్తి మహిళలు, మెప్మా సిబ్బంది అందరూ కష్టపడి పని చేయాలని పేర్కొన్నారు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఎండల దృష్ట్యా ఎన్నికల కమిషన్ అదనంగా ఒక గంట సమయం పెంచిందని చెప్పారు. ఇంటింటికీ తిరిగి అందరూ ఓటు హక్కు వినియోగించు కునేలా అవగాహన కల్పించాలని సూచించారు.ఆయా కార్యక్రమాల్లో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్డిఓ శ్రీధర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీపిఓ రవీందర్, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, అదనపు డీఆర్డిఓ సంధ్యారాణి, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన కలెక్టర్



కరీంనగర్, మే 04 (వుదయం ప్రతినిధి): బాలసదనం, చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్ చదువుతూ, మిషన్ వాత్సల్య ద్వారా ఉపకార వేతనం పొంది పదవ తరగతి, ఇంటర్‌లో మంచి ఫలితాలు సాధించిన 13 మంది విద్యార్థులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం అభినందించారు తల్లిదండ్రులు లేని విద్యార్థులు బాలసదనంలో ఉంటూ మంచి ఫలితాలు సాధించారని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వాటర్‌బాటిల్, డిక్షనరీ ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ సంధ్యారాణి డిసిపిఓ శాంత, సిబ్బంది తిరుపతి, రమేష్, స్వప్న, కవిత పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



మానకొండూర్ 04(వుదయం ప్రతినిధి): మానకొండూర్ నియోజకవర్గం గన్నేరువరం మండల కేంద్రంలో టీపీసీసీ మానకొండూర్ నియోజకవర్గ సమన్వయకర్త మల్యాల సుజిత్ కుమార్ అధ్యక్షతన గన్నేరువరం,బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల్లోనీ కాంగ్రెస్ పార్టీ బూత్ అధ్యక్షుల సమావేశానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రతి బూత్ అధ్యక్షులు చాలా కష్టపడి పనిచేశారు మీ అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మీరు చాలా కష్టపడి పని చేయండి ప్రతి బూత్ అధ్యక్షులు ప్రతి ఇంటికీ వెళ్ళండి మొన్నటి ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే ఎక్కువ మెజారిటీ రావాలి ప్రతి బూత్ లో మెజారిటీ రావడమే లక్ష్యంగా పనిచేయాలి అని వారం రోజులు ప్రతి బూత్ అధ్యక్షులు కష్టపడి పనిచేసి మన అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను గెలిపించాలని కోరడం జరిగింది.

# రఘు రాం రెడ్డి కే మా మద్దతు..

- ప్రకటించిన గ్రామీణ వైద్యులు, దైవ సేవకులు
- కృతజ్ఞతలు తెలిపిన అభ్యర్థి రఘురాం రెడ్డి, జిల్లా నాయకులు ప్రసాద్ రెడ్డి



ఖమ్మం మే 04 (వుదయం ప్రతినిధి):విద్వేషాలు, విషపూరిత కుట్రలను నిలువరించేందుకు మద్దతు ప్రకటిస్తున్నట్లు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం బాధ్యులు తెలిపారు. మతతత్వ కల్లోలాలను నిలువరించేందుకు లౌకికవాద కాంగ్రెస్ కు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. గ్రామాల్లో, తమ ప్రాంతాల్లో పర్యటించి రఘురాం రెడ్డికి భారీ మెజారిటీ తీసుకొస్తామని అన్నారు. ఈ సందర్భంగా మద్దతు ప్రకటించిన వారందరికీ.. రఘురా%శ%రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, చావా శివ రామకృష్ణ, ఎండీ. ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ గా బయ్యారం మాజీ ఎంపీపీ కిషన్ నాయక్ నియామకం.



బయ్యారం(వుదయం ప్రతినిధి)మే 4.ఏఐసీసీ చేత మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కోఆర్డినేటర్,లీగల్ హ్యూమన్ రైట్స్ ఆర్ టీ ఐ డిపార్ట్మెంట్ ఎన్నిక కాబడిన బయ్యారం మాజీ ఎంపీపీ , మాజీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుగులోత్ కిషన్ నాయక్ బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి, స్వీట్స్ పంచి ప్రత్యేకధన్యవాదములు, శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో బయ్యారం మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, బయ్యారం పాక్స్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ములకూరు వీరారెడ్డి, ఎస్ టీ సెల్ జిల్లా ఉపాధ్యాక్షులు బానోత్ రాము నాయక్, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల శ్రీనివాస్, బయ్యారం పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,జెగ్గుతండా మాజీ సర్పంచ్ బోడ రమేష్,జెగ్గుతండా గ్రామశాఖ అధ్యక్షులు నాగరాజు,జిల్లా యూత్ కార్యదర్శి వెంకటపతి,ఏనుగుల రాకేష్,భూక్యా రవి నాయక్,మూడు వీరన్న గోపాల్ నాయక్,సైదులు, రసుల్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి భారీ ప్రచారం





ఊరుకొండ ,మే 04(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంప్రధానమంత్రి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.పార్టీ గెలుపే లక్ష్యంగాప్రతిఒక్కరుపనిచేయాలిఇంటింటిప్రచాలో ఓ బి సి జిల్లా అధ్యక్షులు వాగుల్దాస్ నిరంజన్ గౌడ్.ు ఊరుకొండ:కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని.. నరేంద్ర మోడీకి ప్రజలు మళ్లీ పట్టం కట్టాలని ఇంటింటి ప్రచారంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ అన్నారు. శనివారం ఊరుకొండ మండల పరిధిలోని రేవల్లి గ్రామంలో బిజెపి గ్రామ నాయకులు శావుకుల సుధాకర్, బొబ్బిలి వీరభద్రయ్య, జానకి రాములు, కావలి సాయిలు, మల్లేష్ యాదవ్, అర్జున్ రెడ్డి, పోలే పరుశరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. మళ్లీ నరేంద్ర మోడీ ప్రభుత్వం రావడం కోసం డీకే అరుణమ్మ ఎంపీగా అత్యధిక మెజార్టీ తో గెలవడం కోసం మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి ఓబీసీ జిల్లా అధ్యక్షులు వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం పది యేండ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన పథకాలు.. ఆయుష్మాన్ భారత్ పథకం కింద 70 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఆదాయ పరిమితి లేకుండా ఐదు లక్షల వరకు ఆరోగ్య భీమా వర్తిస్తుందని.. ఈ సదవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ఉజ్వల యోజన స్కీం కింద ప్రతి గ్రామానికి పెద్ద ఎత్తున ఉచిత సిలిండర్లు గతంలో ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రైతులకు ఫసల్ బీమా యోజన స్కీం ద్వారా ఊరుకొండ మండలానికి కోట్ల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వడం జరిగిందని, గ్రామపంచాయతీ నిధులు మండలంలోని అన్ని గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా సిసి రోడ్లకు లక్షలాది రూపాయలు నిధులు ఇవ్వడం జరిగిందని, 15వ ఫైనల్స్ ద్వారా గ్రామ పంచాయితీల అభివృద్ధి కొరకు ప్రతి నెల లక్షల రూపాయలుగ్రామపంచాయతీకిఢిల్లీనుండినేరుగానరేంద్రమోడీప్రభుత్వంజిపి అకౌంట్లో ప్రతినెల జమ చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మంచి అనేక పథకాల ద్వారా ప్రజలకు ఫలాలు అందజేసిన ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం అని ప్రజలకు నిరంజన్ గౌడ్ వివరించారు. ప్రజలు కచ్చితంగా కమలం పువ్వుకు ఓటేసి ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానిని చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఓబిసి జిల్లా అధ్యక్షుడు వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఆనంద్ గౌడ్, సీనియర్ నాయకులు శావుకుల సుధాకర్, బొబ్బిలి వీరభద్రయ్య, జానకి రాములు, కావలి సాయిలు, మల్లేష్ యాదవ్, అర్జున్ రెడ్డి, పోలే పరుశరాములు, బొల్గం నరేందర్ గౌడ్, దళిత మోర్చా మండల అధ్యక్షులు మహేందర్, రాజ్ నారం రెడ్డి, దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి రాజు, వేణుగోపాల్ రెడ్డి, యాదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ తాత బాగున్నారా. హెూమ్ ఓటింగ్ ప్రక్రియలో కరీంనగర్ కలెక్టర్ ఆత్మీయ పలకరింపు.

కరీంనగర్, మే 04 (వుదయం ప్రతినిధి):నమస్కారం.. అమ్మ తాత బాగున్నారా అమ్మకు సరిగా కండ్లు కనిపించడం లేదు.. కదా ఎలా పనులు చేసుకుంటున్నారు.. పిల్లలు ఎందరూ.. అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఓ వృద్ధ దంపతులను ఆత్మీయంగా పలకరించారు..




జిల్లా కలెక్టరే స్వయంగా ఇంటికి వచ్చి ఆత్మీయంగా పలకరించడంతో వారు చాలా ఆనంద పడ్డారు.. ఈ ఘటన హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో శనివారం జరిగింది. జూపాక గ్రామంలో అందురాలైన సట్ల కనక లక్ష్మి ఇంటి వద్దే ఓటు హక్కును వినియోగించుకుంది. ఈ మేరకు సిబ్బంది ఏర్పాట్లు చేపట్టారు. ఓటు వేసి పోస్టల్ బ్యాలెట్ ను నిబంధనల ప్రకారం బాక్స్ లో వేశారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. కనకలక్ష్మి, వారి భర్తతోనూ మాట్లాడారు. ఎంత మంది పిల్లలు.. కుటుంబ బాగోగులు అడిగి తెలుసుకున్నారు. దేవుడి దయతో మంచిగానే బతుకుతున్నామని వృద్ధ దంపతులు కలెక్టర్ వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు హెూమ్ ఓటింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన వృద్ధులు 183 మంది ఉన్నారని, శుక్రవారం 91 మంది హెూమ్ ఓటింగ్ ను వినియోగించుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో రమేష్ బాబు, తహసిల్దార్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కూలీలకు 100 రోజుల ఉపాధి ప్రవేశ పెటింది కాంగ్రెస్ పార్టీనే...



కామారెడ్డి జిల్లా మద్నూర్ ,మే 04(వుదయం ప్రతినిధి): మండలం లో శాఖపూర్ లచ్చన్ గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జోరుగా ప్రచారం చేస్తున్నారు శాఖపూర్ గ్రామంలో ఉపాధి కూలీల తో మాట్లాడుతూ వందరోజుల పని కల్పించింది కాంగ్రెస్ పార్టీ నే కాంగ్రెస్ పార్టీ బీదల పార్టీ వచ్చే ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శేట్కర్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు మా పార్టీ మండల అధ్యక్షుడు సాయిలు మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి బీ బీ పటేల్ 2 సార్లు గెలిచి ఏమి ఓరుగ పెట్టింది లేదు తన సొంత ఉమ్మడి మండలమైన మద్నూర్ మండలానికి వారు ఎటువంటి అభివృద్ధి చేయలేరు మద్నూర్ మండలం కేంద్రానికి కేంద్ర విద్యాలయం ఏర్పాటు చేస్తానని పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు బి బి పాటిల్ విద్య వైద్యం కోసం ప్రజలకు ఎటువంటి న్యాయం చేయలేకపోయారు ఇప్పుడు ఇంకా కేంద్రాల విద్యాలయం గురించి మాట్లాడుతున్నారు కానీ ఇప్పుడు ప్రజలు నమ్మే స్థితిలో లేరు బి ఆర్ ఎస్ పార్టీ పేదలకు ఇండ్లు ఇస్తానని ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు దళితులకు దళిత బంధు 10 లక్షలు ఇస్తామని మన మండలంలో ఒక్కరికి కూడా ఇవ్వలేదు బిఆర్ఎస్ అభ్యర్థి ఎక్కడి వ్యక్తి ప్రజలకు అర్థం కావడం లేదు అని అన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం బస్సులో ఉచిత ప్రయాణం ఉచిత కరెంట్ 500 కే గ్యాస్ సిలిండర్ త్వరలో రుణమాఫీ ఇటువంటి ఎన్నో పథకాలు అమలు చేస్తుంది కాబట్టి మీరు చేతి గుర్తుకు ఓటేసి సురేష్ షెట్కర్ ను గెలిపించి ఢిల్లీ పార్లమెంటుకు పంపించి మన మండలము అభివృద్ధి చేసుకోవాలని వారు ఓటర్లకు కోరారు గ్రామ గ్రామాన ప్రచారం కొనసాగిస్తున్నారు వారి వెంట మాజీ జెడ్పిటిసి సాహెబ్ రావు మాజీ ఏఎంసి చైర్మన్ సంగమేశ్వర్ ఎంపీటీసీలు రామ్ పటేల్ రచ్చ కుశాల్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కొండ గంగాధర్ మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వట్నాల్ రమేష్ నాయకులు జావిద్ పటేల్ బండి గోపి ఖైదల్ రాజు కొండారాజు వీరన్న తదితరులు ఉన్నారు.

# హెూమ్ ఓటింగ్ సద్వినియోగం చేసుకోవాలి...

## సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్



జగిత్యాల మే 04 (వుదయం ప్రతినిధి) ఇంటి నుంచి బయటకు రాలేని వృద్ధులు దివ్యంగుల కోసం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికల అధికారులు ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినందున ఓటర్లు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుల హరి ఆశోక్ కుమార్ కోరారు శనివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ జిల్లా కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రంలో ఆయన మాట్లాడారు తమ అసోసియేషన్ ప్రతినిధులం హెూమ్ ఓటింగ్ ఓటు హక్కు వినియోగం పై అవగాహన సమావేశాలు నిర్వహించి ఓటర్లలో చైతన్యం కల్గించిన విషయం గుర్తు చేశారు జిల్లాలో 85 ఏళ్ల పైబడిన వృద్ధులు 40 శాతం పైబడిన అంగవైకల్యం గల వారు హెూమ్ ఓటింగ్ కోసం అర్హులైన 849 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు జిల్లాలో ఇంటి నుంచే ఓటు హక్కు సౌకర్యం ఈ మే నెల 3 నుంచి ఎన్నికల అధికారులు ప్రారంభించగా 6వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు జిల్లా వ్యాప్తంగా హెూం ఓటింగ్ కోసం 36 బృందాలను జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారని తొలి రోజు 320 మంది వినియోగించుకున్నారని చెప్పారు జగిత్యాల నియోజకవర్గంలో 374 మంది కొరుట్ల నియోజకవర్గంలో 216 మంది ధర్మపురి నియోజకవర్గంలో 259 మంది అర్హులుగా గుర్తించారని ఈ నెల 6 వరకు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో పోలింగ్ సిబ్బంది మొదటిసారి ఇళ్లకు వెళ్ళినప్పుడు దరఖాస్తు చేసుకున్న వారు లేక పోతే ఈ నెల 8న మరో అవకాశం ఇస్తారని సద్వినియోగం చేసుకోవాలని హెూం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ తెలిపారు ఈకార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి ఆశోక్ రావు సత్యనారాయణ కోశాధికారి వెలుముల ప్రకాష్ రావు పట్టణ అధ్యక్షులు పి సతీశ్ రాజ్ ఉప్పుగళ్ల మురళీదర్ బోబ్బాటి కరుణ జిల్లా డివిజన్ ప్రతినిధులు పాల్గొన్నారు

# అప్రమత్తతో విద్యుత్ ప్రమాదాల నివారణ

నడి కూడ మే 4 (ఉదయం ప్రతినిధి) విద్యుత్ ఉద్యోగులందరికీ అప్రమత్తతోనే విద్యుత్ ప్రమాదాల నివారణ అరికట్టవచ్చని హనుమకొండ డి ఈ జి సౌమ్య నాయక్ గారు అన్నారు , మండల కేంద్రంలో ఉద్యోగులకు అందరికీ అవగాహన కల్పించారు ఈ సందర్భంగా డిఇ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి విద్యుత్ ప్రమాదాల నివారణకై అప్రమత్తంగా ఉండాలని సూచించారు అదేవిధంగా విద్యుత్ మరమ్మత్తులను సిబ్బందితోనే చేపించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పరకాల ఏడిఈ దేవేందర్ , ఏఈలు జి.సత్యనారాయణ ,విశ్వప్రసాద్ ,రవికుమార్ ,రమేష్ ,రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

# మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించండి

మండుటెండలో ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



వెల్దండ మే 4 (వుద యం ప్రతినిధి) నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరుతూ మండుటెండలో కాంగ్రెస్ నాయకులు ముమ్మరంగా గడపగడపకు వెళ్లి ప్రచార నిర్వహిస్తున్నారు శనివారం బైరాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, పర్వత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, పుల్లయ్య, తిరుపతి రెడ్డి, జంగయ్య, యాదమ్మ, తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని గడపగడపకు తిరిగి మల్లు రవిని గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు

# డాక్టర్ కేశవ్ ను విధుల నుండి టర్మినేట్ చేసిన కలెక్టర్

నారాయణపేట జిల్లా మే04(వుదయం ప్రతినిధి) విధులలో నిర్లక్ష్యం వహించిన డాక్టర్ కేశవ్ ను విధుల నుండి టర్మినేట్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లా నర్వ మండలంలో మెడికల్ ఆఫీసర్గా కాంట్రాక్ట్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కేశవ్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోక విధులకు సక్రమంగా హాజరుకాని కారణంగా జిల్లా కలెక్టర్ పరిశీలించి టెర్మినేట్ చేసినట్లు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు నేరుగా అకౌంట్ లో డబ్బులు వేసిన ఘనత మోడి దే...

ఉపాధి హామీ కూలీని పెంచి వారి కష్టానికి తగ్గట్టు వేతనాలు ...

భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు కొడిపల్లి గోపాల్ రెడ్డి





కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు మద్దతుగా కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించిన భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొడిపల్లి గోపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు నేరుగా అకౌంట్ లోకి డబ్బులు వేసిన ఘనత నరేంద్ర మోడీ దేనని అదేవిధంగా ఉపాధి హామీ కూలీని కూడా పెంచి వారి కష్టానికి తగ్గట్టుగా వేతనాన్ని ఇస్తున్నారు ఇంకా చిన్న స్వర్ణఖరు రైతుల కొరకు కిసాన్ సన్మాన్ నిది తో చిన్న రైతులకు సంవత్సరానికి 6000 రూపాయలు పెట్టుబడి సహాయం కింద అందజేస్తున్నారన్నారు అలాగే కరీంనగర్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పొడుగు బలహీన వర్గాల అభ్యర్థి సబ్బండ వర్గాల కొరకు అనిత ఉద్యమాలు చేశారు ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఓటర్లు అత్యధిక సంఖ్యలో పాల్గొనే కమలం వృత్తిపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆల్గోట్ ప్రమోద్ తేద్దు మహేష్ కోడిపల్లి అనిల్ రెడ్డి శనిగరపు చిన్న రాజం లింగేశ్వర సాయి తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం మొబైల్ కోర్టు జడ్జిగా నాగలక్ష్మి



ఖమ్మం మే 04 (వుదయం ప్రతినిధి)::ఖమ్మం సంచార న్యాయస్థానం న్యాయమూర్తిగా నియమితులైన బక్కెర నాగలక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. హన్మకొండకు చెందిన ఆమె కాకతీయ, ఉస్మానియా యూనివర్సిటీల్లో ఎల్ఎల్బీ, ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. 2014లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించగా, 2023 లో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడంతో మొదటి పోస్టింగ్ ఖమ్మంలో వచ్చింది. ఆమె ఇద్దరు సోదరులు న్యాయవాదులు కాగా, మరో సోదరుడు ఏపీపీగా విధులు నిర్వర్తిస్తున్నారు.



# సినిమా



# అందమే అసూయ పడేలా!



మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ వెరీ హాటెస్ట్ బ్యూటీ ప్రగ్యా జైస్వాల్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. 12 జనవరి 1988న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్ లో జన్మించింది ప్రగ్య జైస్వాల్.ప్రంజూల్ జైస్వాల్ అనే సోదరి కూడా ఈమెకు ఉంది. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసింది.సింబయాసిస్ యూనివర్శిటీలో చదువుతున్న సమయంలో ఆమె వివిధ అందాల పోటీల్లో పాల్గొని విజయవంతమైన మోడల్‌గా మారింది. 2014లో కళ మరియు సాంస్కృతిక రంగంలో ఆమె సాధించిన విజయానికి సహజీవన సాంస్కృతిక పురస్కారాన్ని అందుకుంది. 2008లో ఆమె ఫెమినా మిస్ ఇండియా అందాల పోటీలో పాల్గొంది. అందాల పోటీ ఫెమినా మిస్ ఇండియా 2008 ద్వారా మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ డ్యాన్సింగ్ క్వీన్ మరియు మిస్ ఫ్రెండ్ ఎర్త్ టైటిల్‌లను గెలుచుకుంది. 2015లో మిర్చి లాంటి కుర్రాడు చిత్రంతో తెలుగు డెబ్యూ ఇచ్చిన ఈ బ్యూటీ... అదే ఏడాది వచ్చిన కంచె తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత తెలుగు ఓం నమో వెంకటేశాయ, గుంటూరోడు, నక్షత్రం, జయ జానకి నాయక, ఆచారి అమెరికా, అఖండ, సన్ అఫ్ ఇండియా చిత్రాల్లో నటించింది.ఈ ముద్దుగుమ్మ కెరియర్ ప్రారంభంలో కొన్ని సినిమాల్లో నటించినప్పటికీ మంచి గుర్తింపు మాత్రం వరుణ్ తేజ్ హీరోగా క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందిన కంచే సినిమాతో దక్కించుకుంది.ఈ మూవీ తర్వాత ఈమెకు తెలుగు లో అవకాశాలు వరుసగా దక్కాయి.

# సుప్రీత క్రష్ ఎవరో తెలుసా?



ఒక్క సినిమా కూడా చేయకుండానే సోషల్ మీడియా సెన్సేషన్ గా అవతరించింది సుప్రీత. తాజాగా ఓ స్టార్ హీరో భర్తగా కావాలని మనసులో కోరిక బయటపెట్టింది. సుప్రీత పోస్ట్ వైరల్ అవుతుంది.నటి సురేఖావాణి రెండు దశాబ్దాలుగా చిత్ర పరిశ్రమలో ఉంది. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా, లేడీ కమెడియన్ గా ఆమె పాప్యులర్ అయ్యారు. రెడీ, దుబాయ్ శ్రీను, బాద్ షా, నమో వెంకటేశా చిత్రాల్లో సురేఖావాణి కామెడీ నవ్వులు పూయిస్తుంది. ఈ మధ్య సురేఖావాణి జోరు తగ్గింది.గతంలో మాదిరి ఆఫర్స్ రావడం లేదు. భర్త మరణంతో ఆమె గ్యాప్ తీసుకున్నారు. తర్వాత లాక్ డౌన్ వచ్చింది. అలా ఓ రెండేళ్లు సురేఖావాణి సిల్వర్ స్క్రీన్ కి దూరం కావడంతో దర్శక నిర్మాతలతో పాటు ప్రేక్షకులు కూడా మర్చిపోయారు. లాభం లేదని సోషల్ మీడియాలో సందడి స్టార్ట్ చేసింది. హాట్ వీడియోలు, ఫొటో షూట్స్ చేస్తూ నెటిజెన్స్ ని ఆకర్షించింది. తనతో పాటు కూతురిని కూడా ఫేమస్ చేసింది. టీనేజ్ నుండే సుప్రీతను ఎంకరేజ్ చేసింది. ఆమెను సోషల్ మీడియా స్టార్ చేసింది. సుప్రీత తనకంటూ ఓ ఇమేజ్ తెచ్చుకుంది.సుప్రీత హీరోయిన్ గా కూడా ఛాన్స్ పట్టేసింది. బిగ్ బాస్ ఫేమ్ అమర్ దీప్ కి జంటగా ఓ రొమాంటిక్ లవ్ ఎంటర్టైనర్ చేస్తుంది. ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటుంది.త్వరలో హీరోయిన్ గా సిల్వర్ స్క్రీన్ పై సందడి చేయనుంది.కాగా సుప్రీత తరచుగా ఫ్యాన్స్ కి టచ్ లో ఉంటుంది. వారితో ఆన్లైన్ చాట్ చేస్తుంది. అభిమానులు అడిగే ప్రశ్నలకు సహనంగా సమాధానం చెబుతుంది. తాజాగా మరోసారి ఆమె ఇంస్టాగ్రామ్ లో ముచ్చటించారు. ఆమెకు ఓ క్రేజీ ప్రశ్న ఎదురైంది. టాలీవుడ్ పెళ్లి కానీ హీరోల్లో ఎవరిని భర్తగా కోరుకుంటున్నావని అడిగారు. ఈ ప్రశ్నకు తడబడకుండా విజయ్ దేవరకొండ పేరు చెప్పింది సుప్రీత. రౌడీ హీరో పెళ్లి చేసుకోవడానికి సిద్ధం అని చెప్పింది. దాంతో విజయ్ దేవరకొండ మీద సుప్రీతకు అంత ప్రేమ ఉందా? ఆమె క్రష్ విజయ్ దేవరకొండ అని నెటిజెన్స్ ఆశ్చర్యం వ్ వ్యక్తం చేస్తున్నారు




## త్రిష కు బర్త్ డే విషెస్ తెలిపిన 'విశ్వంభర' టీమ్

పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి  కథానాయకుడిగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష దాదాపు 18 ఏండ్ల తర్వాత చిరంజీవితో కలిసి ఇందులో నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈరోజు త్రిష పుట్టినరోజు. త్రిష 41వ పడిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా చిత్రయూనిట్ బర్త్ డే విషెస్ తెలిపింది. దీనితో పాటు కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఇక ఈ మూవీ సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ తెరకెక్కుతుండగా యువీ క్రియేషన్స్ సంస్థ సుమారు రూ. 200 కోట్లతో బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా ఈ చిత్రాన్ని 2025 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.




# నందమూరి ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్

**ఎన్టీఆర్ బర్త్‌డేకి ప్రశాంత్ నీల్ సినిమా అప్‌డేట్.!**

ఆర్ఆర్ఆర్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు యంగ్ టైగర్ ఎన్టీఆర్. ఈ సినిమా వచ్చి 2 ఏండ్లు గడుస్తున్న ఎన్టీఆర్ సినిమా ఒక్కటి కూడా ప్రేక్షకుల ముందుకు రాలేదు. తారక్ ప్రస్తుతం దేవర సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో సినిమా చేయబోతున్నాడు. మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మించనుంది. ఎన్టీఆర్ 31గా రానున్న ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే మేకర్స్ పోస్టర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ క్రేజీ కాంబో షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా..ఎప్పుడెప్పుడు సినిమా నుంచి అప్?డేట్‌లు వస్తాయా అని తారక్ ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాకు సంబంధించి కొత్త అప్‌డేట్ మే 20 రానున్నట్లు తెలుస్తుంది. ఆరోజు ఎన్టీఆర్ పుట్టినరోజు. కాగా తారక్ పుట్టినరోజు నాడు అప్‌డేట్ ఇస్తే.. ఫ్యాన్స్ ఆనందానికి అవధులు ఉండవని చిత్రయూనిట్ ఆలోచిస్తునట్లు సమాచారం. మరోవైపు కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న దేవర సినిమా నుంచి కూడా మే 20తేదీన అప్‌డేట్ వస్తున్నట్లు తెలుస్తుంది.



# కొత్త సినిమా ప్రకటించిన విజయ్ దేవరకొండ

రాజావారు రాణిగారు సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చాడు దర్శకుడు రవికిరణ్ కోలా కిరణ్ అబ్బవరం  హీరోగా, రహస్య గోరక్ హీరోయిన్‌గా 2019లో వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని నమోదు చేసింది. ఇక తన మొదటి సినిమాతోనే సక్సెస్ అందుకున్న కిరణ్, ఇప్పుడు వరుస అవకాశాలతో దూసుకుపోతున్నాడు. ఇదిలా ఉంటే ఈ సినిమా దర్శకుడు రవికిరణ్ కోలా తన కొత్త ప్రాజెక్ట్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్స్ సంస్థ అయిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్  తన కొత్త ప్రాజెక్ట్‌ను రవికిరణ్ కోలాతో చేయబోతున్నట్లు గతేడాది సోషల్ మీడియాలో ప్రకటించింది. అయితే ఈ ప్రకటన వచ్చిన అనంతరం కొత్తగా ఎటువంటి అప్‌డేట్‌ను ఇవ్వలేదు. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకుంది. రవికిరణ్ కోలా  దర్శకత్వంలో వచ్చే ఈ ప్రాజెక్ట్‌లో రౌడీ హీరో విజయ్ దేవరకొండ హీరోగా నటించబోతున్నాడు. రూరల్ యాక్షన్ డ్రామాగా రాబోతున్న ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను మే 09న ప్రకటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్ సంబంధించి మరిన్ని అప్‌డేట్‌ల కోసం చూస్తూనే ఉండండి అంటూ శ్రీ వెంకటేశ్వర బ్యానర్ సోషల్ మీడియాలో రాసుకోచ్చింది.

# కలిసి రాని కాలంతో తిప్పలు



**హైదరాబాద్ :** పాలకులు ఎంత సమర్థులు అయినా.. కాలం కలిసి వస్తేనే ప్రజలు, పాలకులు సంతోషంగా ఉంటారు. వనరులు పెరుగుతాయి. ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. కాలం కలిసిరానప్పుడు ఎంత చేసినా పాలకుల శ్రమ వృథా అవుతోంది. అప్పులు పెరుగుతాయి. ప్రభుత్వ ఆదాయం పడిపోతుంది. చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దాదాపు పదేళ్లు రాష్ట్రం కరువుతో కొట్టుమిట్టాడింది. తాగు, సాగునీటి కొరతతో ప్రజలు అల్లాడారు. కరెంటు కోతలతో పరిశ్రమలు నష్టాల్లో కూరుకుపోయాయి. అందుకే చంద్రబాబు పాలన అంటేనే కరువు అని అంతా భావిస్తారు. బాబు వస్తే కరువు వస్తుందంటారు. బాబు, కరువు కవల పిల్లలు అని వైఎస్ఆర్, జగన్ లాంటి వాళ్లు విమర్శిస్తూనే ఉండేవారు. చంద్రబాబు తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చారు. ఆయన ప్రమాణస్వీకారం రోజే భారీ వర్షాలు కురిశాయి. దీంతో వరుణుడు కాంగ్రెస్‌లో చేరారన్న ప్రచారం చేశారు ఆ పార్టీ నాయకులు.. కాంగ్రెస్ అధికారంలో ఉన్న పదేళ్లు మంచి వర్షాలే కురిశాయి. కరువు అంటేనే తెలంగు ప్రజలకు గుర్తొచ్చేది చంద్రబాబు పాలన. విభజిత ఏపీకి తొలి ముఖ్యమంత్రిగా కూడా చంద్రబాబు నాయుడే అయ్యారు. ఐదేళ్లు అధికారంలో ఉన్నారు. ఆ సమయంలో కూడా వర్షాలు సాధారణంకన్నా తక్కువగా కురిశాయి. ఇప్పుడు దీంతో బాబు వస్తే కరువొస్తది అన్న నానుడి స్థిరపడింది. అయితే ఇప్పుడు చంద్రబాబు నాయుడు శిష్యుడి పాలన కూడా అలాగే ఉందనిపిస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాబు శిష్యుడు రేవంత్‌రెడ్డి అయ్యారు. ఆయన బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో కరువు ఛాయలు అలుముకుంటున్నాయి. పదేళ్లు బీఆర్ఎస్ పాలనతో ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు జలకళ సంతరించుకున్నాయి. ఆ పాలన మారగానే కరువు అలుముకుంటోంది. ఇప్పటికే యాసంగి పంటలు సాగునీరు అందక ఎండిపోయాయి. కొంతమంది రైతులు పంటలను పశువులకు వదిలేయగా, మరికొందరు నిప్పు పెట్టారు. పదేళ్లు తెలంగాణలో తాగునీటి ఆందోళనలు కనిపించలేదు. నీళ్ల కోసం రోడ్లు ఎక్కిన సందర్భాలు చాలా తక్కువ. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ తాగునీటి సమస్య కూడా మొదలైంది. ఇప్పటికే రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి కోసం ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. మిషన్ భగీరథ పథకం ఉన్నా.. నీళ్లు ఇవ్వలేని పరిస్థితి. మంచినీళ్లు మహాప్రభో అని ప్రజలు మొత్తుకుంటున్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నా ఫలితం ఇవ్వడం లేదు. ఇక చంద్రబాబు పాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విపరీతమైన కరెంటు కోతలు ఉండేవి. ప్రపంచ బ్యాంకు ఆదేశాలకు అనుగుణంగా బాబు పాలన సాగించేవారన్న ఆరోపణలు ఉన్నాయి. తాజాగా చంద్రబాబు శిష్యుడు రేవంత్ పాలనతోనూ కరెంటు కోతలు మొదలయ్యాయి. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్ ఏం చేశారో తెలియదు కానీ కరెంటు సమస్య మాత్రం లేకుండా చేశారు. ఇప్పుడు మళ్లీ కరెంటు కోతలు మొదలయ్యాయి. ఎక్కడా కరెంటు కోతలు లేవని పాలకులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి వేరేలా ఉంది. ఇక పదేళ్లలో ఎన్నడూ లేనంతగా తెలంగాణలో రికార్డు ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచే భానుడు భగ్గుమంటున్నాడు. ప్రస్తుతం మే నెల రావడంతో ఈ నెలంతా ఇంకా ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. చాలా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్ జారీ చేస్తున్నారు. దీంతో కరువు పాలనకు కేరాఫ్ చంద్రబాబే కాదు.. ఆయన శిష్యుడు కూడా అని కామెంట్ చేస్తున్నాయి విపక్ష బీఆర్ఎస్ నేతలు.

# రాష్ట్రం పరువు తీసేలా సీఎం రేవంత్ భాష

-మొదటి పేజి తరువాయి

కాలిపోతున్నాయని చెప్పారు.

'ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు తగ్గిపోయాయి. ప్రతిపక్షాలతో జైళ్లను నింపడంలో మార్పు మొదలైంది. కొత్త పథకాలు రాలేదు, ఉన్న పథకాల్లో కోతలు వచ్చాయి. ఆరు గ్యారంటీల్లో ఒక్కటైనా అమలయ్యిందా?. ఐదు గ్యారంటీలు అమలు చేశామని అబద్ధాలు చెప్తున్నారు. మొదటి గ్యారంటీ మహాలక్ష్మి అమలు చేశారా? రెండో గ్యారంటీ రైతులకు రుణమాఫీ, బోనస్ ఇచ్చారా?, మూడో గ్యారంటీ ఇంటి స్థలం ఎవరికైనా ఇచ్చారా? నాలుగో గ్యారంటీ నిరుద్యోగ భృతి ఇవ్వలేదు? ఐదో గ్యారంటీ చేయూత ఫెయిల్. గృహజ్యోతి కూడా పాక్షికంగానే అమలుచేశారు. 90 లక్షల మంది ఉంటే 30 లక్షల మందికి గృహజ్యోతి ఇచ్చారు. రైతులకు మోసం, మహిళలకు మోసం, పేదలకు మోసం. కాంగ్రెస్ మోసం చేయని మనిషి లేదు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా కాంగ్రెస్ నిలబెట్టుకోలేదు. అన్నవస్త్రాల కోసం పోతే ఉన్న వస్త్రాలు పోయినట్టయ్యింది. బాండ్ పేపర్ బౌన్స్ చేసిన కాంగ్రెస్‌కు శిక్ష వేయాలని ప్రజలు నిర్ణయించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రామిసరీ నోట్లు.. ఇప్పుడు ప్రతి ఊరి దేవుడిపై ఓట్లు. బాండ్ పేపర్ రాసిచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారు. రైతుబంధు రాలేదంటే చెప్పుతో కొడతామని ఓ మంత్రి అన్నడు. మంత్రి తుమ్మలకే రైతుబంధు రాలేదన్నారు.

**రాష్ట్రం పరువు తీసేలా సీఎం రేవంత్ భాష**

రాష్ట్రం పరువు తీసేలా సీఎం రేవంత్ భాష, వ్యవహార శైలి. రేవంత్ భాషను తెలంగాణ ప్రజలు అంగీకరించడం లేదు. తెలంగాణ సాధించిన కేసీఆర్ పట్ల రేవంత్ భాషను ప్రజలు ఆమోదించడం లేదు. యువతకు, భవిష్యత్ తరానికి రేవంత్ ఏం సందేశం ఇస్తున్నారు?. కేసీఆర్ చేసినవాటికి వ్యతిరేకంగా చేయడమే రేవంత్ ఉద్దేశం. కొత్త జిల్లాలను తీసేస్తామని రేంత్ అంటున్నరు. కొత్త జిల్లాల వల్ల పరిపాలన ప్రజలకు



అందుబాటులోకి వచ్చింది. రోజూ ప్రజలను కలుస్తానని చెప్పిన సీఎం.. మొదటి రోజు తప్ప మళ్లి కనిపించలేదు. 3.50 లక్షల దరఖాస్తులు వస్తే ఎన్ని పరిష్కరించారో చెప్పలేదు. ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలపై కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతున్నది. పార్టీలు మారినవారిని రాళ్లతో కొట్టాలన్న రేవంత్ ఇప్పుడు చేస్తున్నదేంటి?. పార్టీ మారితే వెంటనే అనర్హత వేటు వేయాలని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పారు. కానీ, బీఆర్ఎస్ నుంచి చేర్చుకున్న ఎమ్మెల్యేలున్న వేదికపైనే మేనిఫెస్టో ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయి. తెలంగాణలోని ఏడు మండలాలను, సీలేరు ప్రాజెక్టుని కేంద్రం ఏపీలో కలిపింది. బీజేపీ ప్రభుత్వం బిల్లు పెడితే కాంగ్రెస్ మద్దతిచ్చింది. దానిని బీఆర్ఎస్ వ్యతిరేకించింది. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని కుట్ర చేస్తున్నారు. పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలుంటేనే ఉమ్మడి రాజధాని కుట్రను అడ్డుకుంటారు.

**వడ్లు కొనడం చేతగాని బీజేపీ..**

వడ్లు కొనడం చేతగాని బీజేపీ తెలంగాణలో ఓట్లు ఎలా అడుగుతుంది?. నూకలు బుక్కమన్న ఆ పార్టీకి తెలంగాణ రైతులు ఎందుకు ఓటు వేయాలి. బీజేపీ తెలంగాణకు ఏమిచ్చిందని ఓట్లు అడుగుతున్నది. బీజేపీ పాలనలో అదానీ ప్రపంచ కుబేరుడయ్యాడు. కేసీఆర్ కంటే ధార్మికుడు, భక్తుడు బీజేపీలో ఎవరూ లేరు. గతంలో దేవాలయాల నిధులు ఇతర అవసరాలకు వాడేవారు. కానీ, దేవాలయాలకు ప్రభుత్వ నిధులు ఇచ్చింది కేసీఆర్ మాత్రమే. బీజేపీ, కాంగ్రెస్ ఇచ్చే అబద్ధపు హామీలతో ప్రజల గుండెలు మండుతున్నాయ్. కేసీఆర్ బస్సు యాత్రతో బీఆర్ఎస్‌కు అపూర్వ ప్రజాధరణ వస్తున్నది. మహిళలు, రైతులు, యువత కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్నారు. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం వస్తుంది. కాంగ్రెస్ బీజేపీ కంటే బీఆర్ఎస్‌కు ఎక్కవ సీట్లు వస్తాయి.

**బీజేపీ గెలుపునకు రేవంత్ సహకారం..**

రాష్ట్రం దివాళా తీసిందని ముఖ్యమంత్రి చెప్పవచ్చా. ఇప్పటికే రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది. నిర్మాణరంగంపై ఆధారపడిన లక్షల మంది రోడ్డునపడ్డారు. రేవంత్ బీజేపీలో చేరుతారని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. పార్టీ మార్పు విషయమై బీజేపీ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఎందుకు ఖండించడం లేదు. మోదీ ఆశీర్వాదం కావాలని రేవంత్ రెడ్డి కోరుతున్నారు. 8 సీట్లలో బీజేపీ గెలుపునకు రేవంత్ సహకరిస్తున్నారు. ముస్లింలు, క్రైస్తవులు కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలి. బీజేపీతో కలిస్తే జోడీ.. లేకుంటే ఈడీ. అక్రమ కేసులో ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారు.

**అత్యధిక సీట్లు గెలుస్తున్నాం..**

ముస్లిం మైనార్టీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ. మైనార్టీలకు అండగా ఉంటుంది. కేంద్రంలో ఈసారి వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే. ఎక్కువమంది బీఆర్ఎస్ ఎంపీలుంటేనే తెలంగాణ కోసం కొట్లాడతారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరినవాళ్లను ప్రజలు అసహ్యించుకుంటున్నారు. తాము అత్యధిక సీట్లు గెలుస్తున్నాం.. మాకు ఆ విశ్వాసం ఉంది. మాదిగలకు ఎంపీ టికెట్ ఇవ్వకుండా కాంగ్రెస్ అన్యాయం చేసింది. ఎస్సీ వర్గీకరణపై బీజేపీ మేనిఫెస్టోలో మాట కూడా లేదు' అని హరీశ్ రావు అన్నారు.

# కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ నయం

రేవంత్ రెడ్డికి (కాంగ్రెస్ పార్టీకి) ఓటు వేస్తే తనను చంపినట్లేనని... ముఖ్యమంత్రికి మన బలమేంటో చూపిద్దామని కాంగ్రెస్ పార్టీ నేత మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఒక్క మాదిగ సామాజిక వర్గానికి సీటు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత మోత్కుపల్లి పాల్గొని సొంత ప్రభుత్వంపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి తీరుపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మాదిగలకు అన్యాయం చేస్తున్నారని.. ఆయన మాదిగల వ్యతిరేకి అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని.. దీంతో క్రమంగా మాదిగలకు ఆ పార్టీ దూరం అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్.. రెడ్డిల రాజ్యం తెస్తున్నారని మోత్కుపల్లి నర్సింహులు మండిపడ్డారు. పార్లమెంటు ఎన్నికల్లో మాదిగలకు కాంగ్రెస్ ఒక్క సీటు కూడా ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు. 80 లక్షల మంది మాదిగలు ఓటు వేయకుండానే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ నయం అని అభిప్రాయపడ్డారు. మాదిగలకు టికెట్ ఇవ్వకపోవడంపై ధర్నా చౌక్ వద్ద దీక్ష చేస్తానని ప్రకటించారు. మందకృష్ణ మాదిగతో కలిసి దీక్ష చేస్తానని తెలిపారు.

'నా అక్కాచెల్లెల్లందరికీ చెబుతున్నా... రేవంత్ రెడ్డికి ఓటేస్తే నన్ను మీరు చంపినట్లే. రేవంత్ రెడ్డికి ఓటేస్తే మీరు మోత్కుపల్లి నర్సింహులు చంపినట్లే. మీ కోసం నా జీవితం ఇస్తా. మీ కోసం నా ప్రాణం ఇస్తా. ఈ జాతి గౌరవం నిలబడాలి. మన బలమేంటో తెలియాలి. మాదిగ బలమేంటో మీకు చూపిస్తాం రేవంత్ రెడ్డీ' అన్నారు.



తెలంగాణలో మూడు ఎస్సీ రిజర్వ్ స్థానాల్లో ఒక్క సీటు ఇవ్వని కాంగ్రెస్ పార్టీకి మాదిగల బలాన్ని చూపించాలని హెచ్చరించారు. మాదిగల బలం కాంగ్రెస్ పార్టీకి తెలిసేలా చేస్తామన్నారు. తమకు గౌరవం ఇవ్వకపోతే కాంగ్రెస్‌ను పాతిపెడతామన్నారు. పుట్నాలు పంచితే ప్రజలు ఓటేశారనుకున్నావా? పుట్నాలకు ఆశపడే వాళ్లం కాదు... ఆత్మగౌరవం.. మా జాతి గౌరవం మాకు ముఖ్యమన్నారు. మాకు గౌరవిస్తే సహకరిస్తామని... గౌరవించకుంటే ఊరుకునేది లేదన్నారు.

మాదిగలు, బీసీలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించాలని మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఏనాడు లేనివిధంగా కాంగ్రెస్ మాదిగలను అవమానించిందన్నారు. తమ ఇందిరా పార్క్ దీక్షను పక్కదారి పట్టించేందుకు రేవంత్ రెడ్డి గాంధీ భవన్‌లో దళితుల ఆధ్వర్యంలో ధర్నా ఏర్పాటు చేశారని ఆరోపించారు. దేశంలో రాజ్యాంగానికి ఎలాంటి ప్రమాదం లేదన్నారు. మాదిగల ఓట్లతో కాంగ్రెస్ పార్టీకి మాత్రం ప్రమాదం ఉందన్నారు. మోదీతో ఎస్సీ వర్గీకరణ సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మోదీ మూడోసారి ప్రధాని అయితే రాజ్యాంగానికి ఎలాంటి ప్రమాదం లేదని... కాంగ్రెస్‌కు మాత్రం ప్రమాదం ఉందన్నారు.

## వచ్చేవారం పంట నష్టపరిహారం పంపిణీ




-మొదటి పేజి తరువాయి

గత ప్రభుత్వం రైతులకు నష్ట పరిహారం కింద ఎకరాకు రూ.10 వేలు ఇచ్చినప్పుడు విమర్శించిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు అదే 10 వేలు ఇవ్వడానికి ముందుకొచ్చింది. రాష్ట్రంలో అకాల వర్షాలు, వడగండ్ల వానల కారణంగా మార్చిలో 10 జిల్లాల్లో 15,812 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్టు వ్యవసాయశాఖ నిర్ధారించింది. నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ.10 వేల చొప్పున పరిహారం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

**ఎన్నికల కోడ్ అడ్డం**

నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 10 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు మంత్రులు తెలిపారు. ప్రస్తుతం కోడ్ అమల్లో ఉన్న కారణంగా పంపిణీ చేయలేకపోతున్నామని, ఎన్నికల సంఘం నుంచి అనుమతి రాగానే పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ మే రకు అనుమతి కోరుతూ ఈసీకి ప్రభుత్వం లే ఖ కూడా రాసింది. స్పందించిన ఈసీ పరిహా రం పంపిణీకి అనుమతినిచ్చింది. ఇప్పటికే ప ది రోజులు గడిచినా ప్రభుత్వం మాత్రం పం పిణీకి ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

**రూ.15 కోట్లు కూడా లేవా?**

అకాల వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 15,812 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఎకరాకు రూ. 10 వేల చొప్పున పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వానికి రూ. 15.81 కోట్లు అవసరమవుతాయి. ఈసీ అనుమతినిచ్చినా ఇంకా పంపిణీ చేయకపోవడంతో ప్రభుత్వం మొత్తం ఈ కొద్దిపాటి మొత్తం కూడా లేదా? అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. లేదంటే కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నదా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే పరిహారం పంపిణీ చేసి తమను ఆదుకోవాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్‌దే అధికారం

-మొదటి పేజి తరువాయి

రేవంత్ ఇలాంటి ప్రకటన చేయడం కోడ్ ఉల్లంఘనకు కిందకు వస్తుందని ప్రతిపక్ష పార్టీల నేతలు కామెంట్స్ చేస్తున్నారు. అలాగే, ఎన్నికల్లో ఓట్లు పొందడం కోసమే రేవంత్ ఇలాంటి కామెంట్స్ చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అందుకే ఖమ్మం జిల్లా రాజకీయాల్లో ఎక్కువ తలదూర్చను**

ఖమ్మం జిల్లా వారికి పట్టుదల, చైతన్యం ఎక్కువని, అనుకున్నదాని కోసం ఎంతదూరమైనా వెళతారని, అందుకే తాను ఖమ్మం జిల్లా రాజకీయాల్లో ఎక్కువగా తలదూర్చనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శనివారం ఖమ్మంలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా ప్రజలపై, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కపై ప్రశంసలు కురిపించారు.

'ఉమ్మడి ఖమ్మం జిల్లా పోరాటం, చైతన్యం, పట్టుదల మిగతా తెలంగాణ ప్రాంతానికి ఆదర్శం. మా మిత్రుడు భట్టివిక్రమార్క గారితో అప్పుడప్పుడు నవ్వుతూ అంటుంటా... అయ్యా నాయనా ఎవరితోనైనా పెట్టుకోవచ్చు గానీ మీ ఖమ్మం జిల్లా వాళ్లతో పెట్టుకోవద్దు అంటుంటాను. ఎందుకంటే, మీరు అనుకున్నదాని కోసం ఎంత దూరమైనా వెళ్లి కొట్లాడుతారు. అందుకే నేను ఎప్పుడు కూడా ఖమ్మం జిల్లా రాజకీయాల్లో ఎక్కువ తలదూర్చకుండా దగ్గరగా ఉన్నట్లుగా ఉండి దూరం నుంచే నమస్కారం పెడుతుంటా' అని ముఖ్యమంత్రి అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు కూడా ఢిల్లీ పెద్దలు ఓ మాట చెప్పారని, ఉమ్మడి ఏపీలోని 23 జిల్లాల్లో 22 జిల్లాలకు మాత్రమే ముఖ్యమంత్రివని, ఖమ్మం జిల్లాలో మాత్రం ప్రతి కార్యకర్త ఒక ముఖ్యమంత్రిగా ఉంటాడని, వారి సమస్యలపై వారే కొట్లాడుకుంటారని, వారికి వారే నాయకత్వం వహించుకుంటారని, వారికి వారే పార్టీని గెలిపించుకుంటారని నాడు చెప్పారన్నారు. మనం వారికి సహకరించాలి తప్ప ఎక్కువగా కలుగజేసుకోవద్దని నాడు వైఎస్‌కు ఢిల్లీ పెద్దలు చెప్పిన విషయాన్ని తాను కాంగ్రెస్‌లో చేరిన తర్వాత ఢిల్లీ పెద్దలు అహ్మద్ పటేల్ చెప్పారన్నారు. 'ఖమ్మం జిల్లాకు గొప్ప చరిత్ర ఉంది. గొప్ప పోరాటపటిమ ఉంది. ఏ చైతన్యమైనా... ఏ రైతుకూలీ సమస్యపై పోరాటమైనా... రైతుల హక్కుల మీద, కార్మికుల హక్కుల మీద... ప్రపంచానికే ముందు నిలబడి ఈ ఖమ్మం జిల్లా కొట్లాడుతుంది. ఆనాడు 1969లో తెలంగాణ ఉద్యమం పాల్వంచ నుంచి ప్రారంభమైంది. ఆనాడు మీ బిడ్డ రవీంద్రనాథ్ మొట్టమొదట తెలంగాణ ఉద్యమం కోసం పునాది వేసి... జైతెలంగాణ నినాదాన్ని ప్రపంచానికి వినిపించిన ప్రాంతం పాల్వంచ... ఖమ్మం జిల్లాది. మీరు ఇచ్చిన స్ఫూర్తి, మీరు చేసిన పోరాటం వల్ల తెలంగాణ ఏర్పడింద'ని ఖమ్మం ప్రజలపై ప్రశంసలు కురిపించారు.

**భట్టివిక్రమార్కపై ప్రశంసలు**

ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కపై రేవంత్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని మనకు అప్పగిస్తే భట్టివిక్రమార్క గట్టోడు కాబట్టి నిధులు సర్దుతున్నారన్నారు. అన్ని వర్గాల ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నట్లు చెప్పారు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రిజర్వేషన్ల రక్షణకు సీఎం రేవంత్ రెడ్డి పోరాటం చేస్తున్నారు. తప్పుడు కేసులతో ఢిల్లీకి పిలిస్తే భయపడతామా?. రాజ్యాంగాన్ని కాపాడతామని రాహుల్ గాంధీ చెప్పిన మాటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. కాలం చెల్లిన థర్మల్ పవర్ స్టేషన్లను తిరిగి వాడకంలోకి తెస్తాం. కార్మికులకు రావాల్సిన లాభాలు ఇవ్వకుండా, సింగరేణికి బొగ్గు బావులు తవ్వకుండా గత ప్రభుత్వం 10 సంవత్సరాలు మొద్దు నిద్రపోయింది. సింగరేణి పరిసరాల్లోని బొగ్గు బావులన్నీ ప్రైవేటు వ్యక్తులకు కాకుండా సింగరేణికే చెందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది. కొత్తగూడెంలో స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ తెరిపించి స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తాం. రాబోయే ఐదేళ్లలో డ్వాక్రా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెప్పపాటుసేపు కూడా కరెంటు పోవడం లేదు. ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు పోతున్నాం. ఎన్ని అవరోధాలు ఎదురైనా ఆగిపోయే ప్రసక్తే లేదు. మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తాం. రాహుల్‌ను ప్రధానిని చేయడానికి, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి రఘురామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి' అని కామెంట్స్ చేశారు.

## మే మండిపోతుందా...

**హైదరాబాద్ :** ఈ ప్రాంతం, ఆ ప్రాంతం అని తేడా లేదు. ఎండలు బీభత్సంగా కొడుతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. ఇవాల్టితో పోల్చితే నిన్నే నయం అని అనుకోవాల్సిన పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఏప్రిల్ నెలలో జమ్మూ కాశ్మీర్ నుంచి మొదలు పెడితే మేఘాలయ వరకు రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో బయటికి రావాలంటేనే ప్రజలు వణికి పోతున్నారు. ఏప్రిల్ నెల అలా ఉందంటే.. మే లో సూర్యుడు జనాలకు చుక్కలు చూపిస్తున్నాడు. ఉదయం 9 దాటితే చాలు రోడ్లమీద అనధికార కర్ఫ్యూ వాతావరణం నెలకొంటోంది. ఇక దేశవ్యాప్తంగా వడ దెబ్బకు జనం పిట్టల్లా రాలిపోతున్నారు. మే నెల ప్రారంభమై శుక్రవారం నాటికి మూడు రోజులు. ఈ మూడు రోజుల్లోనూ ఎండలు రికార్డు స్థాయిలో దంచి కొట్టాయి. అయితే వచ్చే రోజుల్లోనూ ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పెరుగుతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో విపరీతంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అయితే ఇలా నమోదు కావడం ఇది రెండవ సారట. 1901 సంవత్సరం లో ఏప్రిల్ నెలలో తొలిసారిగా ఇదే స్థాయిలో దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయట. వాస్తవానికి ఏప్రిల్ నెలలో వడగాలులు వీచడం అనేది ఉండదు. మే ప్రథమార్థం లేదా ద్వితీయార్థంలో వడగాలులు వీచడం పరిపాటి. కానీ ఈ ఏడాది ఏప్రిల్ నెలలోనే వడగాలులు విపరీతంగా వీచాయి.. ఇక ప్రస్తుత మే నెలలో కూడా విపరీతంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయట.. వడగాలులు వీస్తాయట.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.